28-01Pg1exHMNWJQE.qxd:28-01Pg1exHMNWJQE.qxd 01/01/01 9:09 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు, fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-1-2025 మంగళవారం సంపుటి: 30 సంచిక: 360 పేజీలు: 12 వెల: 6.50

సెంచరీ రాకెట్ ప్రయోగానికి అంతా సిద్ధం
15 గ్యారెంటీలతో ఆప్ తుది మేనిఫెస్టో
9లో

## అమరావతిలో భారీ క్రికెట్ స్టేడియం!
### దేశంలోనే అతి పెద్దదిగా నిర్మాణం

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో దేశంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ - ఎసిఎ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ప్రకటించారు. ఇప్పటికే.. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అనేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపిన ఆయన.. కూటమి ప్రభుత్వం అధికారం ముగిసి ఎన్నికలకు వెళ్లే లోపుగానే జాతీయ స్థాయిలో అతిపెద్ద క్రికెట్ స్టేడియం రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇప్పుడు ఈవార్త తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని యువతకు ఆనందాన్ని కలిగిస్తోంది. ఏపీ రాజధాని అమరావతిని అంచనాలకు మించి రూపొందించాలని, అక్కడ అభివృద్ధి పనుల్ని పరుగులు పెట్టించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. >>2

# ప్రజలే ముందు.. అదే ప్రభుత్వ ధ్యేయం

### పింఛన్ల పంపిణీ, 'దీపం' అమలు, అన్న క్యాంటీన్లు, ఇసుక సరఫరా, దేవాలయాల సేవలపై నేరుగా సమాచార సేకరణ
### పలు పథకాల్లో సిబ్బంది, ఉద్యోగుల నిర్లక్ష్యంపై సర్వేల్లో ఫిర్యాదులు
### ఆస్పత్రులు, వైద్యుల సేవపై 35 శాతం అసంతృప్తి: సమీక్షలో సిఎం చంద్రబాబు


సోమవారం సచివాలయంలో ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలపై సమీక్ష చేస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** 'ప్రజలే ముందు' (పీపుల్‌ఫస్ట్)అనే విధానంలో ప్రజల జన అభిప్రాయాలు, అంచనాలమేరకు ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి, ప్రతి విభాగం పనిచేయాలని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్ధిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. ప్రభుత్వ సేవలపై నేరుగా లబ్ధిదారులు ఏమంటున్నారు అనే అంశంపై ఐవిఆర్‌ఎస్‌తో పాటు వివిధ రూపాల్లో సర్వేలు నిర్వహించారు. ఈ సర్వే రిపోర్టుల ఆధారంగా సిఎం శాఖల వారీగా అధికారులతో చర్చించారు. నివేదికల పరిధిలో తీసుకున్న చర్యలపైన సిఎం చంద్రబాబు నివేదికల్లో సమగ్ర సమాచారం ఉండాలని వ్యాఖ్యానించారు.ఎవరు ఏం చెప్పినా లబ్ధిదారుల మాటే ఫైనల్ అని, ప్రజలు క్షేత్ర స్థాయి నుంచి ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌నే ప్రామాణికంగా తీసుకుంటామని అధికారులకు సిఎం స్పష్టం చేశారు. కొన్ని శాఖల్లో కింది స్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి వరకు విధానాల అమల్లో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవ్వడంపై సిఎం సంతోషం వ్యక్తం చేశారు. ఆ శాఖల్లో బెస్ట్ ప్రాక్టీసెస్ వల్ల ఈ ఫలితాలు వచ్చాయని అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు. ఇదే సమయంలో కొన్ని శాఖల్లో 7 నెలల కాలంలో అనుకున్న స్థాయిలో మార్పు రాకపోవడంపై సిఎం లోతుగా సమీక్షించారు. కారణాలు తెలుసుకుని దానికి అనుగుణంగా మార్పులు తేవాలని అధికారులకు సూచించారు. మొత్తం 10 అంశాల్లో నిర్వహించిన సర్వేల ఆధారంగా సమీక్ష నిర్వహించిన సిఎం.. ప్రభుత్వ సేవల్లో వేగం, నాణ్యత పెరగాలని, పథకాల పంపిణీలో 1 శాతం కూడా అవినీతి ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజల సంతృప్తి అంశంలో క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితుల ఆధారంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలు విషయంలో ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. పథకాల లబ్ధిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల పనితీరుపై అధికారులతో సిఎం చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ సిబ్బంది, ఉద్యోగులు, అధికారులపై వచ్చిన ఫీడ్ బ్యాక్‌పై అధికారులు చంద్రబాబుకు నివేదిక అందించారు. పింఛన్ల పంపిణీ, దీపం పథకం అమలు, అన్న క్యాంటీన్ నిర్వహణ, ఇసుక సరఫరా వంటి పథకాలు, పాలసీలపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపైనా చంద్రబాబు ఆరా తీశారు. ప్రభుత్వానికి సంబంధించిన ఏడు శాఖల్లో >>2

## గిరిజన ప్రాంతాల్లో కొత్త సచివాలయాలు!

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో గిరిజన ప్రాంతాల్లో కొత్త సచివాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గ్రామవార్డు సచివాలయాల హేతుబద్ధీకరణలో భాగంగా గిరిజన ప్రాంతాల్లో అవసరమైన చోట మిగులు సిబ్బందితో కొత్త సచివాలయాలు ఏర్పాటు చేయనున్నారు. 10 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలోని ఆవాస ప్రాంతాలను తొలగించి సమీప సచివాలయాల్లో చేర్చనున్నారు.జనాభా ఆధారంగా సచివాలయాలను ప్రభుత్వం మూడు విభాగాలుగా విభజించాలని నిర్ణయించింది. వీటిల్లో ఉద్యోగులు కనిష్ఠంగా ఆరుగురు, గరిష్ఠంగా ఎనిమిది మంది ఉండేలా హేతుబద్ధీకరించేందుకు సచివాలయాల శాఖ పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. ఇందుకు సంబంధించిన జీవో విడుదలైంది. హేతుబద్ధీకరణతో మిగులు ఉద్యోగులను ఇతర ప్రభుత్వ శాఖల అవసరాలను బట్టి వినియోగించుకుంటారు.జిల్లా స్థాయి కమిటీదే ఈ విషయంలో తుదినిర్ణయం. సచివాలయాల్లో సంక్షేమ పథకాల అమలును ఇప్పటివరకు పర్యవేక్షించిన డివిజనల్ స్థాయి అభివృద్ధి అధికారులకు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారన్న అంశంపై మార్గదర్శకాలు విడుదల కానున్నాయి, నాలెడ్జి హబ్‌లుగా సచివాలయాలనుతీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. నైపుణ్య అభివృద్ధి, డిజి >>2



## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రేసులో లేను..
### -స్పష్టం చేసిన మంత్రి లోకేష్

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:** పార్టీ నియమావళిని అనుసరించి త్వరలోనే జాతీయ కార్యవర్గ ఏర్పాటు జరగనున్న నేపథ్యంలో ఆ పార్టీకి ప్రస్తుతం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేష్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తనకు ఏ బాధ్యతలు ఇచ్చినా, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని చెప్పుకొచ్చారు. తాను పార్టీకి ఏ రోజు చెడ్డ పేరు తీసుకురాలేదని, పాదయాత్రలో కూడా పార్టీకి చెడ్డపేరు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నానని లోకేష్ చెప్పారు. క్రమశిక్షణతో పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని తన లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. పార్టీని సంస్థగతంగా బలోపేతం >>2

# అప్పులన్నీ ఏమయ్యాయి?

**రుణాలు 16.5% పెరుగగా, ఆదాయం 9.8%కి తగ్గింది**
**గత ప్రభుత్వం డబ్బంతా దుబారా చేసింది**
**ఆర్థిక వనరులన్నీ నాశనం చేశారు.**
**22-23 నీతి ఆయోగ్ నివేదికపై చర్చించిన సిఎం చంద్రబాబు**
**బీహార్ కంటే ఎపిని అధ్వాన్నం చేశారని వ్యాఖ్య**

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ ప్రభుత్వ హయంలో ఇష్టం వచ్చినట్లు అప్పులు తెచ్చారని సిఎం చంద్రబాబు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెచ్చిన ఆ రుణ మొత్తాలకు ఎక్కడికి పోయాయో లెక్కడొక్కాలేదని విమర్శించారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారంఎపి డెబిట్ సస్టెయినబిలిటీలో సున్నా స్థాయిలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. జగన్ ప్రభుత్వంలో అప్పుల కోసం విశాఖలో ఎమ్మార్వో కార్యాలయం కూడా తాకట్టు పెట్టారని విమర్శించారు. నీతి ఆయోగ్ దేశంలోని అన్ని రాష్ట్రాల కోసం రూపొందించిన నివేదికలో ఏపీ అట్టడుగు స్థానంలో ఉందన్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నీతి ఆయోగ్ ఇచ్చిన రిపోర్టుపై సిఎం చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. స్టేట్ ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్ 2025 నివేదికపైనా చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

**అప్పులన్నీ ఏం చేశారో తెలియదు:**
2022-23లో రాష్ట్రంలో ఆర్థిక వనరులు దారుణంగా దెబ్బతిన్నాయని, అసలు మూలధన వ్యయం చేయలేదని ఆరోపించారు. ఆరోగ్యం, విద్య తదితర సామాజిక అంశాలలో ఎక్కడా మూలధన వ్యయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఆర్థికాభివృద్ధిలోనూ ఆర్థిక వనరులు నాశనం చేశారని మండిపడ్డారు. తెచ్చిన అప్పులన్నీ ఏం చేశారో తెలియని పరిస్థితి ఉందన్నారు. 2022-23లో 67 వేల కోట్లు అప్పులు తెచ్చారని, కానీ ఆ రుణంలో కనీస స్థాయిలోకూడా అభివృద్ధి ప్రాజెక్టులకు ఖర్చు చేయలేదని విమర్శించారు. వచ్చిన డబ్బులతో వైఎస్సార్సీపీ ప్రభుత్వం దుబారా మాత్రమే చేసిందని దుయ్యబట్టారు. రాష్ట్ర ఆదాయం కూడా 17.1 శాతం నుంచి 9.8 శాతానికి తగ్గిపోయిందని, అప్పులు 16.5 శాతం మేర పెరిగాయని చెప్పారు.

వడ్డీలు కట్టే మొత్తం కూడా 15 శాతం మేర పెరిగాయన్నారు. ఇవి కాకుండా వైఎస్సార్సీపీ హయాంలో ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ కూడా పెద్ద మొత్తంలో జరిగాయని తెలిపారు. ఎక్కువ వడ్డీకి అప్పులు తేవడం, మూలధన వ్యయం లేకపోవడం, పన్నులు పెంచడం లాంటి వివిధ అంశాల కారణంగా ఏపీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022-23లో కేవలం 7,244 కోట్లు మాత్రమే మూలధన వ్యయం చేశారని, జీఎస్‌డీపీలో ఇది కేవలం 0.5 శాతం మాత్రమే అని వివరించారు. ఒక్క జలవనరుల ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదని మండిపడ్డారు. 2014-19తో పోలిస్తే గత ఐదేళ్లలో మూలధన వ్యయం 60 శాతం మేర తగ్గిపోయిందన్నారు. ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్‌లో ఎపి 18వ ర్యాంకులో ఉందన్నారు. 2022- 23 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక పరిస్థితిపై నీతి అయోగ్ నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. స్టేట్ ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్ 2025 నివేదికపై సీఎం ప్రజెంటేషన్ ఇచ్చారు. తొలిసారిగా నీతి ఆయోగ్ నివేదిక ఇచ్చిందని తెలిపారు. నాయకుల అసమర్థత కారణంగా ప్రజలకు, రాష్ట్రానికి ఇబ్బందులు ఎదురవుతాయని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోతే ప్రజలపై పన్నుల భారం పడుతుందని >>2

## ఆదాయం పన్నులో భారీ మార్పులు!



### కొత్త బడ్జెట్‌లో పాత పన్ను విధానాలకు స్వస్తి!
### వేతన జీవులకు ఊరట కలిగే అంశాలు ఉండొచ్చంటున్న నిపుణులు

**న్యూఢిల్లీ, జనవరి 27:** ఫిబ్రవరి 1 సమీపిస్తున్న వేళ బడ్జెట్‌పై మధ్యతరగతిలో అంచనాలతో పాటు ఊహాగానాలు అంతకంతకు పెరుగుతున్నాయి. ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇచ్చేందుకు పన్ను మినహాయింపులు కల్పిస్తారని, తద్వారా వేతన జీవులకు ఊరటకల్పిస్తారన్న అంచనాలు ఉన్నాయి. అది శ్లాబుల రూపంలోనా? స్టాండర్డ్ డిడక్షన్ రూపంలోనా అన్నవి ప్రస్తుతానికి ఊహాగానాలు మాత్రమే. ఇదే సమయంలో ఆదాయపు పన్నుకు సంబంధించి కొత్త ప్రచారం ఒకటి తెరపైకి వచ్చింది. ఈసారి బడ్జెట్‌లో పాత పన్ను విధానం రద్దుకు సంబంధించి కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న ప్రచారం ఊపందుకుంది. ఈ మేరకు కథనాలు వెలువడుతున్నాయి.

వ్యక్తిగత ఆదాయపు పన్నుకుసంబంధించి ప్రస్తుతం కొత్త, పాత పన్ను విధానాలు అమలవుతున్నాయి. 2020 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది. కొత్త విధానం తీసుకొచ్చినప్పటి నుంచి పాత పన్ను విధానంలో ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేపట్టలేదు. శ్లాబుల మార్పు, ప్రాథమిక పన్ను మినహాయింపు పరిమితి పెంపు, స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి పెంపు వంటి మార్పులన్నీ కొత్త పన్ను విధానంలోనే చేపట్టారు. కొత్త పన్ను విధానంవైపు ఎక్కువ మందిని ఆకర్షించడం దీని ముఖ్య ఉద్దేశం. దీన్నిబట్టి ప్రభుత్వ వైఖరి ఏంటన్నది చూసేవారికి స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఈసారి బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో మార్పులు చేయడంతోపాటు పాత పన్ను విధానానికి స్వస్తి పలికే విషయంపైనా ఏదో ఒక ప్రకటన ఉండవచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

అయితే పాత పన్ను విధానం తొలగింపు అంశంపై చార్టర్డ్ అకౌంటెంట్లు, నిపుణుల్లోనూ భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులు తమకేదీ సరైన విధానమో లెక్కించి ఎంచుకోవడం క్లిష్టతరమైన వ్యవహారమని, కాబట్టి సులువుగా లెక్కించి ఫైల్ చేసేందుకు వీలున్న కొత్త పన్ను విధానమే కొనసాగించడం మేలని టాక్స్ నిపుణుడొకరు అభిప్రాయపడ్డారు. కొత్త పన్ను విధానానికి మరల్చాలంటే ఇంకొన్ని మార్పులు అవసరం అని అభిప్రాయపడ్డారు. అయితే ఒకేసారి పాత పన్ను విధానం రద్దు చేస్తే రియల్ ఎస్టేట్ రంగంతో పాటు పన్ను ఆదా పథకాలపై ప్రభావం పడుతుందని >>2

## బిపిఎల్ కుటుంబాలకే ఉచిత ఇంటి స్థలం

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు (బిపిఎల్)కే ఉచిత ఇంటి స్థలం కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వివిధ అర్హత నిబంధనలు పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. పదేళ్ల కాలపరిమితలో ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించేఆలా కన్వేయన్స్ డీడ్ ఇవ్వనున్నట్లు తెలిపింది. జీవితకాలంలో ఒకసారే ఉచిత ఇంటిపట్టా ఇచ్చేలా విధివిధానాలు రూపొందించారు. ఇంటిపట్టా ఇచ్చిన రెండేళ్లలోగా నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. లబ్దిదారులకు రాష్ట్రంలో ఎక్కడా ఇంటిస్థలం, సొంతిల్లు ఉండకూడదని నిబంధన విధించింది. కేంద్ర, రాష్ట్ర గృహనిర్మాణ పథకాల్లోనూ లబ్దిదారుగా ఉండకూడదని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# వివాదాలు, విభేదాలు వద్దు



### జనసేన శ్రేణులకు డిప్యూటీ సిఎం పవన్ బహిరంగ లేఖ
### కూటమి అంతర్గత విషయాలపై ప్రతిస్పందించకండి

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ శ్రేణులకు ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బహిరంగ లేఖ రాశారు. పార్టీ అధికారిక ఎక్స్ ఖాతాలో దాన్ని పోస్ట్ చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, టిడిపి, బిజెపిలతో కూడిన ఎన్డీయే సాధించిన ఘనవిజయం చరిత్రాత్మకమని చెప్పారు. ఇది కేవలం కూటమి బలం మాత్రమే కాదని, ఐదేళ్ల వైఎస్సార్సీపీ నిరంకుశ పాలనలో అవినీతి, సంఘ విద్రోహ చర్యలు, చట్టసభల్లో వారి జుగుప్సాకర వ్యవహార శైలి, శాంతిభద్రతల వైఫల్యం కారణమని అన్నారు. అదేవిధంగా అభివృద్ధికి తావులేకుండా రాష్ట్రాన్ని తిరోగమనం పాల్జేసి అప్పుల ఎపిగా మార్చటం పట్ల ప్రజలు విసుగెత్తిన ఫలితమే ఈ విజయమని తెలిపారు. ప్రజలు సుస్థిరమైన ప్రభుత్వం, స్థిరమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

రాష్ట్ర పరిపాలనను, అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు అనుభవం కలిగిన, భావితరాల గురించి ఆలోచించే నేతలు కలిసి రావడంతో కూటమి పట్ల నమ్మకంతో ప్రజలు 164 స్థానాల్ని ఎన్డీయేకు ఇచ్చారన్నారు. ఈ విజయాన్ని ప్రజలు మనకు ఇచ్చిన బాధ్యతగా భావించామని చెప్పారు. అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రధాని మోడీ మార్గదర్శకత్వంలో, సిఎం చంద్రబాబు నేతృత్వంలో ఎపి సర్కార్ అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి సాధించే దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తోందని వెల్లడించారు. గత 7 నెలల్లో రూ.3 లక్షల కోట్లకు పైగా >>2

## వచ్చే 3న మునిసిపల్ చైర్‌పర్సన్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో ఖాళీగా ఉన్న చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, డిప్యూటీ మేయర్ల ఎంపిక కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 30లోగా ఎన్నికల కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. వచ్చే నెల మూడో తేదీన పరోక్ష పద్ధతిలో ఎన్నిక జరగనుంది. తిరుపతి, నెల్లూరు, ఏలూరు కార్పొరేషన్ లకు డిప్యూటీ మేయర్ల ఎన్నిక నిర్వహించనున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ, శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం, పార్వతీపురం పాలకొండ మున్సిపాలిటీల్లో చైర్ పర్సన్‌ల కోసం ఎన్నిక చేపట్టనున్నారు.శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం, ఏలూరు జిల్లా నూజివీడు, కాకినాడ జిల్లా తుని, పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మున్సిపాలిటీలకు వైస్ చైర్ పర్సన్‌ల కోసం ఎన్నిక జరగనుంది. అయితే నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో రెండు వైస్ చైర్మన్లకు ఎన్నిక జరుగుతుంది.ఆయా మున్సిపాలిటీల్లో వివిధ కారణాలతో ఖాళీ అయిన పదవుల భర్తీ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని నోటిఫికేషన్ విడుదల చేశారు.

## జగన్‌కు 'సుప్రీం'లో స్వల్ప ఊరట
### రఘురామ పిటిషన్ డిస్మిస్



**విజయవాడ,జనవరి 27,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్ జగన్‌కు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఆయనపై ఉన్న కేసులను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని రఘురామ కృష్ణంరాజు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఆయన బెయిల్ రద్దు చేయాలని వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జగన్ >>2

## రాజధాని గ్రామాలకు రిజిస్ట్రేషన్ విలువ పెంపులేదు
### - మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్



**సచివాలయం,జనవరి 27,ప్రభాతవార్త :** ఫిబ్రవరి 1నుంచి కొత్త రిజిస్ట్రేషన్ విలువలు అమల్లోకి వస్తాయని,దీనికి సంబంధించి ఇప్పటికే సుదీర్ఘ కసరత్తు చేశామని రాష్ట్రరెవెన్యూ,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తెలిపారు. రాష్ట్రంలో గ్రోత్ సెంటర్లుగా ఉండి మార్కెట్ విలువ 10రెట్లు ఆదనంగా ఉన్న ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతాయని చెప్పారు.భూ వివాదాలకు సంబంధించి సమగ్రంగా అధ్యాయనం చేసేందుకు 22ఏ భూములు,596 జీవోలతోపాటు మరో నాలుగు అంశాలపై కలెక్టర్లతో కమిటీలు నియమించనున్నట్లు చెప్పారు.యువగళం ప్రభావంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నారా లోకేష్ సిఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ నాయకులతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. గత 7నెలల కాలంలోనే ఆరు లక్షల కోట్ల రూపాయల >>2

**అందరికీ ఇళ్లు కార్యక్రమంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల** 2లో



రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి భవన్‌లో జరిగిన 'ఎట్‌హోం'లో ముర్ముతో పాటు ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ తదితరులు

# వివాదాలు, విభేదాలు వద్దు

>> పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని పవన్ కళ్యాణ్ వివరించారు. మారుమూల గ్రామాల్లో నాణ్యమైన రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోందన్నారు. ఎన్నికల హామీలు ఒక్కొక్కటిగా అమలుచేస్తూ సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. వీటన్నింటికీ కారణం 5 కోట్ల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని, యువతకు 25 ఏళ్ల భవిష్యత్ అందించాలనే సంకల్పమేనని స్పష్టంచేశారు. ఐదు కోట్ల మంది ఆశల్ని నెరవేర్చాలనే లక్ష్యంతో, 2047 నాటికి స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాధనలో 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా కలిసికట్టుగా పనిచేస్తున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ కలిసి నడవాల్సిన అవసరముందని పవన్ కళ్యాణ్ అన్నారు. తాను ఏ రోజూ పదవుల కోసం రాజకీయం చేయలేదని చెప్పారు. భవిష్యత్‌లోనూ చేయనని స్పష్టంచేశారు. కష్టాల్లో ఉన్నవారి కన్నీరు తుడవడం, వారికి అండగా నిలబడడం, పుట్టిన నేలను అభివృద్ధి చేయాలనుకోవడం మాత్రమే తనకు తెలుసని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి కూటమి ఔన్నత్యాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు వివరించారు. మార్చి 14న జరగనున్న జనసేన ఆవిర్భావ దినోత్సవం రోజున పార్టీ భవిష్యత్ లక్ష్యాలను గురించి సమగ్రంగా చర్చించుకుందామని పవన్ కల్యాణ్ లేఖలో తెలిపారు.

# ఫిబ్రవరి 2న తెలుగు గజల్ రచన- సవాళ్లపై జూమ్ అంతర్జాల సదస్సు

**విజయవాడ,జనవరి27.ప్రభాతవార్తప్రతినిధి:** గజల్ సాహితీ ప్రక్రియ తెలుగు గజల్ రచన- సవాళ్ళు జూమ్ అంతర్జాల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఫిబ్రవరి2న నిర్వహిస్తున్నట్లు ఆంధ్రసారస్వత పరిషత్.గజల్ ,చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు.మధ్యాహ్నం 3గంటలకు జూమ్ విధానంలో ఈ సదస్సు జరుగుతుందని తెలిపారు. గజల్ కవులు కోరుప్రోలు మాధవరావు,ఆర్వీఎస్ఎస్ శ్రీనివాసరావు (మహారాష్ట్ర), మేఘాలయకు చెందిన ప్రముఖ హిందీ.ఉర్దూ గజల్ కవిరవికాంత్ అన్‌మోల్ ఈ సదస్సులో కవులతో ముఖాముఖి సంభాషణ చేస్తారు.గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సును డాక్టర్ రెంటాల శ్రీ వెంకటేశ్వరరావు ప్రారంభిస్తారు. డాక్టర్ తటవర్తి రాజగోపబాలం, రసరాజు, డాక్టర్ ఎంబిడి శ్యామల.డాక్టర్ ముకుంద సుబ్రమణ్యశర్మ గౌరవ అతిథులుగా పాల్గొంటారు.వివరాల కోసం 9247272066ను సంప్రదించాలి.

# యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటాం: మంత్రి లోకేష్

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సాక్షి పత్రికపై పరువు నష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్‌కు మంత్రి హాజరయ్యారు. వ్యక్తిగత కారణాలతో సాక్షి తరపు న్యాయవాది కోర్టుకు హాజరుకాకపోవడంతో విచారణ ఫిబ్రవరి 28కి వాయిదా పడింది. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ 2019లో బ్లూమీడియా పత్రిక సాక్షిలో తనపై అసత్య కథనాలతో వార్త ప్రచురించారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో చిరుతిళ్లకు రూ.25లక్షలు ఖర్చుపెట్టారని దుష్ప్రచారం చేశారు. దీనిపై తాను సాక్షి పత్రిక యాజమాన్యానికి లీగల్ నోటీసులు ఇచ్చానన్నారు. సాక్షి పత్రిక పదేపదే అబద్ధాలు చెబుతూ దానిని నిజం చేయాలని చూస్తోంది. అందుకే ఐదేళ్లుగా న్యాయ పోరాటం చేస్తున్నానని లోకేష్ తెలియజేశారు. ఎన్నిసార్లైనా తాను కోర్టుకు వస్తానని, మంత్రి హోదాలో వచ్చిన తాను పార్టీ ఆఫీసులో బస్సులో నిద్రించి, తన సొంత డబ్బునే ఖర్చుచేస్తున్నానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. ఒక్క వాటర్ బాటిల్ కూడా ప్రభుత్వ డబ్బుతో కొనలేదని, ప్రభుత్వంపై ఆధారపడకూడదని తన తల్లి నేర్పించారుని లోకేష్ వివరించారు. ఈ కేసును లాజికల్ ఎండ్ కు తీసుకెళ్తాను. ఎన్నిసార్లు వాయిదా వేసినా వస్తాను. ఎందుకంటే నేను తప్పుచేయలేదు. ఆలస్యమైనా నిజం గెలుస్తుందని నేను బలంగా నమ్ముతున్నాను. అని లోకేష్ స్పష్టం చేశారు. తాను ప్రజలకు దగ్గరగా ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నానని, యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకుంటానని లోకేష్ తెలియజేశారు. అమర్ నాథ్ మంత్రిగా ఉన్నప్పుడు దావోస్ నుంచి ఎన్ని పెట్టుబడులు తీసుకువచ్చారో చెప్పాలి? ఎన్డీయే ప్రభుత్వం 7 నెలల్లో రూ.6,33,568 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చింది. 4,10,128 మందికి ఉద్యోగాలు వస్తాయి. చంద్రబాబు 1997 నుంచి దావోస్‌కు వెళ్తున్నారు. దావోస్‌లో ఎప్పుడూ ఒప్పందాలు చేసుకోరు. చర్చిస్తాం. వారి ఆసక్తిని బట్టి ఒప్పందాలు చేసుకుంటాం. ఆర్సెలర్ మిట్టల్‌తో మేం ఒప్పందం చేసుకోలేదు. ఎంఓయూ ఎందుకు.. డైరెక్ట్‌గా వర్క్ లోకి వెళ్దామని వారు చెప్పారు. దీనికి మమ్మల్ని తప్పుబడతారా? వారికి అన్ని అనుమతులు ఇచ్చాం. భూమి కేటాయింపులు చేస్తాం. 6,7 నెలల్లో పనులు ప్రారంభించే లక్ష్యంతో పనిచేస్తున్నామని లోకేష్ తెలియజేశారు. గతంలో దావోస్‌లో జగన్ రెడ్డిని కలిసేందుకు ఓ పారిశ్రామికవేత్త ప్రయత్నిస్తే కలవబోమని చెప్పారు అంటే గత ప్రభుత్వంపై పారిశ్రామికవేత్తలకు నమ్మకం లేదని అర్థం అవుతోందని లోకేష్ అన్నారు. ఒక్కో పారిశ్రామికవేత్తను ఒప్పించడానికి కష్టపడాల్సి వస్తోంది. కాగ్నిజెంట్‌ను వారి పెవిలియన్‌కు వెళ్లి కలిశాను. మన పిల్లల కోసం వెళ్లాను. త్వరలోనే విశాఖ, ఉత్తరాంధ్రకు మంచి న్యూస్ వస్తుందని మంత్రి లోకేష్ వివరించారు. విశాఖలో టీసీఎస్‌కు కావాల్సిన మౌలిక సౌకర్యాలు కల్పించడం జరిగింది. రాయితీలు కూడా త్వరలోనే విడుదల చేస్తాం. త్వరలోనే భూములు కూడా కేటాయిస్తాం. సమస్యలు ఏమైనా వాట్సాప్ ద్వారా పరిష్కరిస్తా. 90 రోజుల్లో టీసీఎస్ వస్తుంది. టెంపరరీగా ప్రారంభిస్తారు. బిల్డింగ్ కట్టేందుకు 2,3 ఏళ్లు పడుతుంది. 5 ఏళ్లలో విశాఖలో 5లక్షల మందికి ఐటీ ఉద్యోగాలు కల్పిస్తాం. 2014 నుంచి 19 వరకు ఎందుకోగానీ ఒక రెసిస్టెన్సీ ఉంది. ఇప్పుడు చాలా పాజిటివ్ గా ఉన్నారు. ఐటీ రంగంలో ఇప్పుడు నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ వచ్చాయి. వీటిని అందిపుచ్చుకోవాలని భావిస్తున్నాం. ఇందులో భాగంగానే డేటా సిటీ గురించి చర్చించాం. ఇన్ఫోసిస్ వాళ్లు క్యాంపస్ వెతుకుతున్నారు. విప్రో వాళ్లు విస్తరణకు చూస్తున్నారు. టాప్ 100 కంపెనీలతో మేం మాట్లాడుతున్నాం. జీసీసీ(గ్లోబల్ కేపబిలిటీ సెంటర్) ఏర్పాటుకు కూడా కృషిచేస్తున్నాం. మొదటి 500 కంపెనీలకు దేశంలో ఎవరూ ఇవ్వని విధంగా అతి తక్కువ ధరకు భూములు ఇస్తామని దావోస్‌లో హామీ ఇచ్చాను. ఎన్డీయే ప్రభుత్వం, ప్రజల దయ వలన తాము మాట్లాడగలుగుతున్నామని లోకేష్ చెప్పారు.

# కృతిమ మేధో సంపత్తిని ప్రజలందరికి అందుబాటులోకి తెస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవస్థలో చోటు చేసుకుంటున్న పరిణామాలన్నింటిని గమనించాల్సిన అవసరం ఉందని సిఎం చంద్రబాబు అన్నారు. ఇందుకు అనుగుణంగా సాంకేతికంశాల్లో చోటు చేసుకుంటున్న నూతన ఆవిష్కరణలను వినియోగించుకోవాలన్నారు.దీనిని అతి కీలకంశంగా గుర్తించాలన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో ఒక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(కృతిమ మేధో) ప్రొఫెషనల్ ఉండాలనేదే ప్రభుత్వ ఆశయమని ప్రతి కుంటుంబంలోనూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను విరివిగా ఉపయోగించుకునేలా ఏఐని రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం సచివాలయంలో ఆర్టీజీఎస్‌పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఒకప్పుడు ఐటీని మనం సొంతం చేసుకున్నామని, ఇప్పుడు ఏఐని పెద్దఎత్తున ఉపయోగించుకుంటే అద్భుతమైన ఫలితాలు సాధించ వచ్చున్నారు ప్రభుత్వంలో టెక్నాలజీని ఉపయోగించుకోవడం వల్ల పనితీరు మెరుగవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించ గలుగుతామని, సత్ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు ఏ విధంగాచేరుతున్నాయి, ఎక్కడైనా లోపాలున్నాయా... ఉంటే ఎందుకున్నాయి, దానికి పరిష్కార మార్గాలేమిటి అనేవి రియల్ టైమ్ లో విశ్లేషించాలన్నారు.

15 నుంచి 20 శాతం మధ్య వృద్ధి సాధనే కీలకంగా ప్రభుత్వ శాఖలన్నీ పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని శాఖలు టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుని పనితీరు మెరుగుపరచుకోవడం ద్వారా ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. గూగుల్ సంస్థతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, ప్రభుత్వ శాఖలు ఆర్టీజీఎస్‌తో తమ డేటాను అనుసంధానం చేస్తే దాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విశ్లేషించి ఆయా ప్రభుత్వ శాఖల్లో అమలు చేయదగ్గ విషయాలను గూగుల్ సంస్థ సూచిస్తుందని తెలిపారు.

# అప్పులన్నీ ఏమయ్యాయి?

>> వ్యాఖ్యానించారు. అభివృద్ధికి నిధులు కేటాయించలేని పరిస్థితి ఎదురవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక సామాజిక విధ్వంసంపై 7 శ్వేతపత్రాలు కూడా విడుదల చేశామన్నారు. స్వర్ణాంధ్ర 2047 గమ్యంలో భాగంగా 15 శాతం వృద్ధిరేటు కోసం ప్రణాళికలు చేస్తున్నట్లు వివరించారు. తద్వారా 2047 నాటికి తలసరి ఆదాయం 58,14,916కు చేరుతుందని చెప్పారు. ఫైనాన్స్ కమిషన్ నిధులు 1400 కోట్లు రూపాయలు వచ్చాయన్నారు. ఇప్పటి వరకూ 6,33,568 కోట్ల రూపాయల మేర పెట్టుబడులు వస్తున్నాయని తద్వారా 4.10 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. గత ఐదేళ్లలో తాము ఊహించిన దానికంటే ఎక్కువ విధ్వంసం జరిగి, రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని విమర్శించారు. తాము గతంలో చెప్పిందే ఇప్పుడు నీతి ఆయోగ్ ధ్రువీకరించిందన్నారు. నష్ట పోయిన రాష్ట్రానికి వెంటిలేటర్ తీసినా ఇంకా గాడిన పడలేదన్నారు. వృద్ధిరేటు సాధిస్తే ఆదాయం పెరుగుతుంది, అప్పులు తగ్గించుకునే పరిస్థితి ఉంటుందని చెప్పారు. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీకి అప్పులు తెచ్చారని, అందుకే డెబిట్ రీ షెడ్యూల్‌కు వెళ్తున్నట్లు తెలిపారు. ఆర్థిక రంగంలో సుస్థిరత వస్తేనే రాష్ట్రం గాడిన పడుతుందన్నారు.

దేశంలోని 18 పెద్ద రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను నీతి ఆయోగ్ నివేదిక విశ్లేషించింది. 2022-2023 నాటికి ఉన్న ఆర్థిక పరిస్థితుల ఆధారంగా ఆర్థిక ఆరోగ్య సూచీ2025ను వెలువరించింది. కొన్ని ఆర్థిక ప్రమాణాలను ఎంచుకుని వివిధ విభాగాల్లో రాష్ట్రాలకు మార్కులు ఇచ్చింది. ఐదు కీలకాంశాలు, మరో తొమ్మిది సంక్షేమ అంశాలను లోతుగా పరిశీలించి ఈ మార్కులు కేటాయించింది. వాటి సగటు ఆధారంగా ర్యాంకులివ్వగా, ఆంధ్రప్రదేశ్ 17వ స్థానంలో నిలిచింది.

**బిహార్ కన్నా ఎపి పతనం**

ఆర్థిక ఆరోగ్య సూచీ2025లో ఒడిసా 67.8 స్కోర్‌తో మొదటి స్థానంలో ఉంటే ఎపి 20.9 స్కోర్‌తో అట్టడుగున ఉంది. మన రాష్ట్రం కంటే ఒడిస్సా 3 రెట్లు అధికంగా ఉంది. గతంలో బీహార్‌తో పోల్చేవాళ్లం... కానీ బీహార్ కూడా ఎపి కంటే ఆర్థికంగా బాగుంది. గత ప్రభుత్వం అప్పు తీసుకుని తిరిగి చెల్లించే పరిస్థితి రాష్ట్రానికి లేకుండా చేసింది. బ్యాంకులు, రుణాలిచ్చే సంస్థలు రాష్ట్రానికి డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే గత ప్రభుత్వం ఎమ్మార్వో కార్యాలయాలు, ప్రభుత్వ భూములు తనఖా పెట్టింది. మద్యం ఆదాయాన్ని చూపించి అప్పులు తీసుకొచ్చింది. ప్రజల ఆస్తులను ఇష్టానుసారంగా తాకట్టు పెట్టారు. నీతి ఆయోగ్ ఈ సర్వేను మన రాష్ట్రాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకుని చేయలేదు, దేశ ఆర్థిక స్థితిని తెలుసుకునేందుకు చేసింది.

# అమరావతిలో భారీ క్రికెట్ స్టేడియం!

>> గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన నిర్మాణాలతో పాటు మిగతా వనరుల్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా.. రెండు వందల ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీని నిర్మించాలని ప్రణాళికలు రచిస్తోంది. ఆ స్పోర్ట్స్ సిటీలోనే ఈ భారీ స్టేడియాన్ని నిర్మించాలని ఆలోచిస్తున్న ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్.. ఈ స్టేడియం కోసం 60 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తే.. విశాఖలోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియానికి దీటుగా తీర్చిదిద్దుతామని అంటున్నారు.

దేశంలో ఇప్పటి వరకూ అతి పెద్ద క్రికెట్ స్టేడియం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఉంది. దీని సిట్టింగ్ సామర్థ్యం 1.10 లక్షలు. కాగా.. ఈ స్టేడియం కంటే పెద్దగా, సిట్టింగ్ సామర్థ్యం 1.25 లక్షలతో అమరావతిలోని స్టేడియాన్ని తీర్చిదిద్దాలన ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవలే స్టేడియాన్ని పరిశీలించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్).. స్టేడియంలో ప్రస్తుతానికి చేపట్టాల్సిన మౌలిక వసతుల కల్పనకు ఎసిఎ నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బిసిసిఐ నుంచి సైతం ఆర్థిక సాయం కోరతామని తెలిపిన.. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ బోర్డు.. స్థానికంగా బోర్డు నుంచి కొంత మేర సమీకరిస్తామని తెలిపింది.అన్ని రకాల హంగులతో అమరావతిని నిర్మించాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. క్రీడలకు సైతం మంచి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. అమరావతిలో వేగం పుంజుకున్న పనులు.. కూటమి నేతల హయాంలోనే ఓ రూపుదిద్దుకుంటాయని ప్రకటించారు. అమరావతిలో 2029 జాతీయ క్రీడలు నిర్వహించడానికి బిడ్ వేయనున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి విశేష చర్యలు తీసుకుంటామని ప్రకటించిన ఎంపీ కేశినేని.. క్రికెట్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకంగా మూడు అకాడమీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల క్రికెట్ అభిమానులకు అందుబాటులో ఉండేలా.. ఉత్తరాంధ్ర, విజయవాడ, రాయలసీలో ఈ అకాడమీలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అవసరమైతే.. వీటిన నిర్వహణకు మిథాలీ రాజ్, రాబిన్ సింగ్ వంటి ప్రముఖుల్ని తీసుకు వస్తామని తెలిపారు.వారి ఆధ్వర్యంలో క్రికెట్ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు.



సోమవారం ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద మహాకుంభ్ పుణ్యస్నానాలాచరిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, యుపి సిఎం ఆదిత్యనాథ్ తదితరులు

# డిసెంబరు 2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేస్తాం

## - జవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** డిసెంబర్2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేసి రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చుతామని జవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. 70 శాతం పూర్తయిన పోలవరం పనులను గత ప్రభుత్వం నిలిపివేసి ప్రాజెక్టును అటకెక్కించిందని మండిపడ్డారు. ఇకపై ఎలాంటి ఆలస్యం లేకుండా పనులను పరుగులు పెట్టించేలా సీఎం చంద్రబాబు షెడ్యూల్ ప్రకటించారని తెలిపారు. రెండో దశలో నిధుల కోసం కూడా కేంద్రానికి ప్రతిపాదనలు పంపుతామని వివరించారు. 2026 నాటికి పునరావాసం కూడా పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులపై విజయవాడ జలవనరుల క్యాంపు కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు, ఆర్అండ్ఆర్ కమిషనర్, అధికారులు, ప్రాజెక్ట్ సిఇ, ఎస్ఇలు, ఆయా ఎజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.పోలవరం లెఫ్ట్ కెనాల్ పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ. 960 కోట్లతో ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తైంది. ఈ ఏడాది జూలై నాటికి పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా, గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు తరలించాలనే చంద్రబాబు లక్ష్యంకు వీలుగా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. భూసేకరణ, పునరావాసం, నిర్వాసితులకు అందాల్సిన నష్టపరిహారంపై సమగ్రంగా చర్చించారు. రూట్ మ్యాప్ ప్రకారం పోలవరం పనులు చేస్తున్నామని మంత్రి నిమ్మల తెలిపారు. కేంద్రం అండదండలతో శరవేగంగా పోలవరం పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తిచేసి వారి రుణం తీర్చుకుంటామని అన్నారు.

గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో పోలవరం లెఫ్ట్ కెనాల్‌లో ఒక్క తట్ట మట్టి కూడా తవ్వలేదని మండిపడ్డారు. పోలవరం నిర్వాసితులకు ఒక్క రూపాయి నష్టపరిహారం కూడా అందించలేదని ఆక్షేపించారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులు చేపట్టకపోగా, నాటి జగన్ ప్రభుత్వం పనులను ప్రీ క్లోజర్ చేసిందని దుయ్యబట్టారు. ఆర్థిక సమస్యలున్నా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి రూ.1,600 కోట్లు కేటాయించారని తెలిపారు. పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్లు అని సీఎం బావిస్తున్నారని నిమ్మల తెలిపారు.పోలవరం రాష్ట్రానికి జీవనాడి తెలిపారు. పోలవరం వల్ల 7 లక్షల 20 వేల ఎకరాల కొత్త ఆయకట్టు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. 28 లక్షల మందికి తాగునీరు, 960 మెగా వాట్ల విద్యుదుత్పత్తి అవుతుందని వెల్లడించారు. విశాఖ పారిశ్రామిక అవసరాలు, తాగునీటికి 23 టీఎంసీలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.పోలవరం పూర్తిచేసి నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి గేమ్ ఛేంజర్‌గా తయారవుతుందని సీఎం చంద్రబాబు చెప్పారన్నారు. ఆ దిశలో పనులు జరుగుతున్నాయన్నారు. పట్టిసీమ ద్వారా కృష్ణా నదికి అనుసంధానం చేశామన్న సీఎం, గొల్లాపల్లి రిజర్వాయర్ వస్తే చాలావరకు ఇబ్బంది ఉండదని వెల్లడించారు. వెలిగొండ ఇరిగేషన్‌కు కూడా నీళ్ల ఇచ్చే పరిస్థితి వస్తుందని, అక్కణ్నుంచి బనకచర్లకు తీసుకెళ్లొచ్చని అన్నారు.

## ప్రభుత్వ ధ్యేయం

>> పథకాలు, కార్యక్రమాలపై సేకరించిన సర్వే ఫలితాలపై అధికారులు ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐవీఆర్ఎస్‌తోపాటు ఇతర రూపాల్లో లబ్ధిదారుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయగా.. ప్రజల సంతృప్తి అంశంలో క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితుల ఆధారంగా ముందుకెళ్లాలని సిఎం ఆదేశించారు. ప్రజలే ఫస్ట్ అనే విధానంలో ప్రజల అభిప్రాయాలు, అంచనాల మేరకు పనిచేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

## సచివాలయాలు!

>> టల్ లిటరసీ, కృత్రిమ మేధ అనుసంధానంతో సూక్ష్మ చిన్న తరహా పారిశ్రామికవేత్తలుగా ప్రజలను ప్రోత్సహించడంతోపాటు ఉపాధి కల్పన తదితర అంశాల్లో శిక్షణ అందించనున్నారు. ఇందుకోసం ఉద్యోగుల్లో ఆసక్తి, విద్యార్హత కలిగిన వారికి శిక్షణ ఇచ్చి వీటిలో ఆస్పిరేషనల్ ఫంక్షనరీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## భారీ మార్పులు!

>> మరో నిపుణుడు మరో నిపుణులు ఒకరు అభిప్రాయపడ్డారు. అంతేకాదు పాత పన్ను విధానం ఎంచుకున్న వారు ఇప్పటికే దీర్ఘకాలానికి పన్ను ప్రణాళిక వేసుకుని ఉంటారని, కాబట్టి కనీసం మూడేళ్ల వ్యవధి ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికిప్పుడు రద్దు చేయకపోయినా, పాత పన్ను విధానానికి ముగింపు పలుకుతామన్న సంకేతాన్నయితే ఇవ్వవచ్చని మరికొందరు నిపుణులు అంచనావేస్తున్నారు. ప్రస్తుతానికి ఇవన్నీ ఊహాగానాలు మాత్రమే. నిజంగానే కేంద్రం ఆ దిశగా నిర్ణయం తీసుకుంటుందా? లేదా? అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

## పెంపులేదు

>> పెట్టుబడులు వచ్చాయన్నారు.దావోస్ పర్యటన ద్వారా సిఎం చంద్రబాబు,నారా లోకేష్ ప్రపంచ పారి శ్రామికవేత్తలతో భేటి అయ్యి రాష్ట్రానికి ఉన్న అవకాశాలను వివరించి బ్రాండ్ ఏపిని పునఃప్రతిష్టించారని చెప్పారు. 20 లక్షల యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.కానీ ప్రస్తుతం వస్తు_న్న పెట్టుబడుల ప్రవాహం చూస్తుంటే అంతకుమించి ఉపాది కల్పనే జరిగే అవకాశ ముందన్నారు.

త్వరలో తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని,కేంద్రప్రభుత్వం తదుపరి తమ వాటాను విడుదల చేయగానే రైతులకు ఏడాదికి రూ.20వేలు ఇచ్చే పథకాన్ని కూడా ప్రారంభిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# 'సుప్రీం'లో స్వల్ప ఊరట

>> కేసులను రోజు వారీ విచారణ చేపట్టాలని న్యాయస్థానం ఆదేశించింది. జగన్ కేసుల బదిలీకి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో జగన్ అక్రమాస్తుల కేసు పర్యవేక్షణ నేపథ్యంలో వేరే రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేశారు. అలాగే జగన్ బెయిల్‌ను రద్దు చేయాలన్న పిటిషన్‌పై కూడా ప్రత్యేకంగా విచారణ అవసరం లేదని చెప్పింది.

గతంలో సుప్రీంకోర్టు ఎమ్మెల్యే, ఎంపీల కేసుల విషయంలో ఇచ్చిన తీర్పు ఈ కేసుకు కూడా వర్తిస్తుందని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. ట్రయల్ కోర్టులో రోజు వారీ విచారణకు తీసుకోవాలని, హైకోర్టు కూడా పర్యవేక్షణ చేయాలని అందువల్ల మరో రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర మిశ్రా ధర్మాసనం తేల్చిచెప్పింది.

అక్రమాస్తుల కేసులో జగన్ బెయిల్‌ను రద్దు చేయడంతో పాటు తెలంగాణ సిబిఐ కోర్టులో జరుగుతున్న కేసుల విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ ఎపి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు దాఖలు చేసిన రెండు పిటిషన్‌లపై ఈరోజు (సోమవారం) సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర మిశ్రా ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. జగన్ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని ధర్మాసనం తేల్చి చెప్పింది. జగన్ బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్‌పై కూడా సుప్రీంకోర్టులో ప్రత్యేకంగా విచారణ అవసరం లేదని ధర్మాసనం చెప్పడంతో రఘురామ తరపు న్యాయవాది ఆ పిటిషన్‌ను వెనక్కి తీసుకున్నారు. దీనికి ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఎంపీ, ఎమ్మెల్యేల కేసులను ప్రత్యేక కోర్టులు రోజు వారీగా చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని కోర్టుకు జగన్ న్యాయవాది ముకుల్ రోహత్గి చెప్పారు. జగన్ అక్రమాస్తుల కేసుల ట్రయల్ మాత్రం జరగడం లేదని రఘురామ కృష్ణ రాజు న్యాయవాది వాదించారు. కేవలం శుక్రవారం, శనివారం మాత్రమే తీసుకున్నారని తెలిపారు. గత 10 ఏళ్లుగా ఒక్క డిశ్చార్జ్ పిటిషన్ కూడా పరిష్కారానికి నోచుకోలేదని రఘురామ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేసులు వేగంగా ట్రయల్ సాగడం లేదని బదిలీ కోరడం జరిగిందన్నారు. పదేళ్ల క్రితం తెలంగాణ ఏర్పాటు అయ్యిందని.. అప్పటి నుంచి ఇప్పటి వరకు కేసులో ఒక్క అడుగు కూడా ముందుకు కదలలేదని.. డిశ్చార్జ్ పిటిషన్‌ల విషయంలో ఆర్డర్ రిజర్వ్ చేసిన తర్వాత కూడా తీర్పు రాకుండానే జడ్జీలు ఆరు సార్లు బదిలీ అయ్యారని రఘురామ న్యాయవాది తెలిపారు. హైకోర్టు కూడా పర్యవేక్షణ చేస్తున్న నేపథ్యంలో ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాల్సి అవసరం లేదని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. త్వరగతిన ఈ పిటిషన్‌పై విచారణ జరపాల్సి అవసరం ఉందని సుప్రీం కోర్టు పేర్కొంది.

# అందరికీ ఇళ్లు కార్యక్రమంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల

**విజయవాడ.జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** అందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు ఇచ్చే అంశంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేసారు. అందరికి ఇళ్ల ప్రాతిపదికన కేటాయించిన స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో వెల్లడించారు. 10 ఏళ్ల కాలపరిమితితో ఫ్రీ హోల్డ్ హక్కులను కల్పించేలా ఈ కన్వేయన్స్ డీడ్ ఉంటుందని స్పష్టం చేశారు.

**రెండేళ్ల లోగా ఇంటి నిర్మాణం చేపట్టాలి :**

జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉచిత ఇళ్ల పట్టా ఇచ్చేలా విధివిధానాలు రూపొందించారు. ఇంటి పట్టా ఇచ్చిన రెండేళ్ల లోగా ఇంటి నిర్మాణం చేపట్టాల్సి ఉందని తెలిపారు. దారిద్ర్య రేఖ(తీశిలి) దిగువన ఉన్నకుటుంబాలకు మాత్రమే ఉచిత ఇంటి స్థలం కేటాయించేలా నిర్ణయం తీసుకున్నారు. లబ్దిదారుకు ఏపీలో ఎక్కడా నివాస స్థలం, లేదా సొంత ఇల్లు ఉండకూడదని నిబంధనల్లో ప్రభుత్వం పేర్కొంది. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఏ గృహ నిర్మాణ పథకంలోని లబ్దిదారులు దీనికి అర్హులు కాదని తెలిపింది.

**సమన్వయం కోసం అధికారుల కమిటీ :**

దీంతో పాటు వివిధ అర్హతా నిబంధనల్ని పేర్కొంటూ మార్గదర్శకాలు జారీ చేసారు. రెవెన్యూ శాఖ మంత్రి చైర్మన్‌గా, పురపాలక, హౌసింగ్ మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు సభ్యులుగా ఏర్పాటైన కమిటీ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కోసం కూడా అధికారుల కమిటీని నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.

## 'స్వచ్ఛాంధ్ర సాధనకు అన్ని శాఖల సహకారం కీలకం'

**విజయవాడ, జనవరి 27, ప్రభాతవార్త :** స్వచ్ఛాంధ్ర కోసం అన్ని శాఖల భాగస్వామ్యం అవసరమనే ఉద్దేశ్యంతో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిల్లో నోడల్ ఆఫీసర్ల నియామకం జరిగిందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం అన్నారు. సోమవారం నోడల్ ఆఫీసర్లతో ఆయన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు స్వచ్ఛాంధ్రకు ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకుని ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర దినోత్సవంగా ప్రకటించి స్వచ్ఛ సాధనకోసం ప్రభుత్వ ఉద్యోగుల్ని, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేస్తున్నారని దానికోసం నోడల్ ఆఫీసర్లను సిఎం చంద్రబాబు నాయుడు నియమించారని , నోడల్ ఆఫీసర్లు వారికున్న వినూత్న ఐడియాలతో ముందుకొస్తే వాటి ప్రకారం ప్రణాళికలు రచించి అమలు చేస్తామన్నారు.

## రేసులో లేను..

>> చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నానని, ఈ నేపథ్యంలో తాను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేసులో ఉండబోనని లోకేష్ స్పష్టం చేశారు. త్వరలోనే పొలిటి బ్యూరోలో కూడా ఈ అంశాన్ని తీసుకువస్తానని, తన స్థానంలో వేరే వారికి అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నానని నారా లోకేష్ వివరించారు. పార్టీలో గ్రామస్థాయి నాయకులు పొలిట్ బ్యూరో వరకు ఎదగాలన్నది తన ఆకాంక్ష అని లోకేష్ పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 28-01-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి, రా.7.36
పూర్వాషాఢ ఉ.8.58
వర్జ్యం సా.4.45-6.18
దు.ఉ.9.05-9.50,
2) రా.10.40-11.25
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** చట్టపరమైన చిక్కులలో చిక్కుకున్న మీవారిని రక్షించవలసిన బాధ్యత మీపై పడుతుంది.

**వృషభం :** పిల్లలలో ఏర్పడుతున్న మొండితనాన్ని నివారించడానికి గాను కొత్త మార్గాలను అన్వేషిస్తారు.

**మిథునం:** కొంతమంది ప్రబుద్ధులు స్వార్థ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని మీతో స్నేహం కలుపుతారు.

**కర్కాటకం:** చాలా సందర్భాలలో మీ మంచితనమే మీ శ్రీరామ రక్ష అవుతుంది.

**సింహం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కార దశకు చేరుకుంటాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** పారిశ్రామిక, వైద్య కళారంగం లోని వారికి కూడా బాగానే ఉంటుంది. ఉద్యోగులకు అనుకూలం.

**తుల :** నూతన ఒప్పందాలు, అనివార్య కారణాల వలన వాయిదాపడుతాయి. స్థాన మార్పులు ఉండవచ్చు.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలు తీసుకోవడానికి శ్రేయోభిలాషులతో సలహాలు సంప్రదింపులు జరుపుతారు.

**ధనుస్సు:** జమా ఖర్చులను ఎప్పటి కప్పుడు సరిచూసుకోండి తద్వారా లాభపడతారు. ప్రయాణాలు.

**మకరం:** ఆర్థిక విషయ వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి. నూతన ఉద్యోగం లభిస్తుంది.

**కుంభం:** అవకాశాలను అందిపుచ్చుకునే విషయమై సందిగ్ధత లభించదు. సోదరుల కలయిక.

**మీనం:** ఎవరు మంచివారో! ఎవరు చెడ్డవారో గుర్తించడం కష్టతరంగా పరిణమిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

28-1Pg3exHMNWJQEL.qxd:28-1Pg3exHMNWJQEL.qxd 01/01/01 8:31 AM Page 1



## తిరుమల సమాచారం

# యువగళం పాదయాత్ర చరిత్రాత్మకం

### రెండేళ్లు కావడంతో తిరుమలలో 226 కొబ్బరికాయల మొక్కులు



**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో టిడిపి యువనేత,రాష్ట్ర ఐటి,విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ గతంలో చేపట్టిన యువగళం పాదయాత్ర ఓ ప్రభంజనమని, విజయవంతం అయ్యిందని శాప్‌ఛైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు.యువగళం వాలంటీర్ల కో ఆర్డినేటర్‌గా కూడా పనిచేసిన తనకు లోకేశ్ పాదయాత్రలో ఆయన ఓపిక, నాయకుడుగా ఎదుగుదల ఆదర్శమన్నారు. యువగళం పాదయాత్రతోనే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటుకావడానికి దోహదపడిందన్నారు. రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా సోమవారం ఉదయం శాప్ ఛైర్మన్ రవినాయుడు ,టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ, తిరుపతి నగరప్రధాన కార్యదర్శి మహేశ్‌యాదవ్, టిఎన్‌ఎస్‌ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు హేమంత్‌రాయల్, తిరుమల ప్రధాన కార్యదర్శి శివషణ్ముగం, తెలుగుయువత అధ్యక్షుడు రాఘవ, యువగళం వాలంటీర్లు తిరుమలకు చేరుకున్నారు. సోమవారం ఉదయం శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద 226 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. రెండు సంవత్సరాల క్రిందట ఇదేరోజన కుప్పంలో యువగళం పాదయాత్రకు అడుగులు పడ్డాయన్నారు. ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో 226 రోజులు, 3,123కిలోమీటర్లు పాదయాత్ర విజయవంతమైందన్నారు. అప్పట్లో యువగళం వాలంటీర్లు, సభ్యులుపై పోలీసులు అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని, పాదయాత్ర దిగ్విజయంగా పూర్తికావాలని ఏడుకొండల స్వామికి మొక్కుకున్నామన్నారు. స్వామివారిని వేడుకున్న విధంగా అన్నీ సవ్యంగా జరగడంతో ఆ మొక్కులు నేడు తీర్చుకోవడం జరిగిందన్నారు. ఎన్ని ఆటంకాలు కలిగించినా, చివరకు ప్రస్తుత సిఎం, అప్పట్లోకుప్పం ఎమ్మెల్యే అయిన నారాచంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టుచేసి జైల్లోపెట్టినపుడు లోకేశ్ పార్టీ నాయకులను ఏకతాటిపై నడిపించిన నాయకుడు అని రవినాయుడు కొనియాడారు. కూటమి విజయంలో పాదయాత్ర కీలకంగా నిలిచిందన్నారు.

# సూర్యజయంతికి సప్తగిరులు సిద్ధం

### ఒకేరోజు ఏడువాహనాలపై శ్రీవారి కటాక్షం

### ఆ రోజు అన్ని దర్శనాలు రద్దు

### ఫిబ్రవరి 3నుండి 5వరకు సర్వదర్శన టైమ్‌స్లాట్ రద్దు



**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం సూర్యజయంతి(రథసప్తమి) వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు భక్తులకు దర్శనమివ్వనున్నాడు. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేకదర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేసింది. భక్తులను వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు. 4వతేదీ రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, విజిలెన్స్,పోలీసు విభాగాల అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఏర్పాటుచేశారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులను సమాయత్తం చేస్తున్నారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. అదనపు పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. 4వతేదీ పూర్తిగా భక్తులకు ఉదయం నుండ రాత్రి వరకు చలికి, ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లోఅవసరమైన ప్రాంతాల్లో కూల్‌పెయింటింగ్ ,ఆకట్టుకునేలా రంగవల్లులు తీర్చిదిద్దారు.

**అన్ని దర్శనాలు రద్దు:** 4వతేదీ మంగళవారం అన్ని ఆర్జితసేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు,బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు. ఆ రోజు ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం ఉంటుంది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. తిరుమలకు అశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఫిబ్రవరి 3వతేదీ నుండి 5వరకు తిరుపతిలోని కౌంటర్లలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని నిలుపుదలచేశారు.

**ఉదయం నుండి రాత్రి వరకు వాహనసేవలు:** 4వతేదీ ఉదయం5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభ వాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటలనుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో స్వామివారు అధిరోహించి ఊరేగనున్నారు.

# 2025-26 వార్షిక బడ్జెట్ రూపకల్పనపై టిటిడి దృష్టి!

### మార్చి మొదటివారంలో టిటిడి బోర్డు బడ్జెట్ సమావేశం!?



**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్ రూపకల్పనపై టిటిడి అధికారులు దృష్టి సారించారు. గత ఏడాది మార్చినెల నుండి ఈ ఏడాది ఫిబ్రవరి నెలాఖరు వరకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి హుండీద్వారా రాబడిన ఆదాయాన్ని పరిగణనలోనికి తీసుకుని బడ్జెట్ తయారుచేయడం షరామామూలే. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గత ఏడాది ఫిబ్రవరి ఆఖరులోనే వార్షిక బడ్జెట్‌ను 5,141.74కోట్ల రూపాయల అంచనాతో టిటిడి ధర్మకర్తలమండలి ఆమోదించిన విషయం విదితమే. ఈ ఏడాది అంతేస్థాయిలో కొంచెం ఇంచుమించుగా 5,200కోట్ల రూపాయల వరకు అంచనా ఉండవచ్చనేది టిటిడి వర్గాల్లో చర్చనీయాంశం.మార్చినెల మొదటివారంలో వార్షిక బడ్జెట్ ఆమోదించే బోర్డు సమావేశం జరగడానికి వీలుగా టిటిడి ఉన్నతాధికారులు వార్షిక గణాంకాలు ప్రాతిపదికన బడ్జెట్ రూపొందించి ,తుదిమెరుగులు దిద్దనున్నారు. 2024-25 వార్షిక బడ్జెట్‌లో అఖిలాండకోటిబ్రహ్మాండ నాయకుడు,శ్రీవేంకటేశ్వరస్వామికి ఆదాయం 5,141 కోట్లు సముపార్జించుకునే రీతిలో రూపొందించారు. వడ్డీకాసులవాని దర్శనానికి విచ్చేస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి సమర్పించే ఆదాయం రూపేణా 1,611కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. స్వామివారి ప్రసాదాల విక్రయం ద్వారా 600కోట్ల రూపాయలు, ఆర్జితసేవలు, విఐపి బ్రేక్ దర్శనాలు, ప్రత్యేకప్రవేశదర్శనాలు ద్వారా 338కోట్లు, ఆర్జితసేవల ద్వారానే 150కోట్లు, కల్యాణమండపాల అద్దెరూపంలో 147కోట్లు రూపాయలు, భక్తులు సమర్పించే తలనీలాల ద్వారా కల్యాణకట్టనుండి 151.50కోట్ల రూపాయలు, వివిధ బ్యాంకుల్లో దేవుని డిపాజిట్లు ద్వారా 1,167కోట్ల రూపాయలు వడ్డీరూపంలో ,ఇతరత్రా రూపేణా 129కోట్లు రూపాయలు ఇలా వరుసగా ఆదాయం 5,141కోట్లు సముపార్జించుకునేలా అంచనా వేశారు. 2023-24 సంవత్సరానికి దేవుని వార్షిక బడ్జెట్ 4,411కోట్ల రూపాయలుగా అంచనా వేసిన టిటిడి అధికారులు అందుకు అనూహ్యంగా రెట్టింపుస్థాయిలో 5,122.80కోట్లు రూపాయలు ఆదాయం గడించింది. దాదాపు 711 కోట్ల రూపాయలు ఆదాయం వడ్డీకాసులవాడికి అదనంగా చేకూరడంతో ఈ ఏడాది బడ్జెట్ తయారీలో కూడా పెరుగుదల ఉంటుందనే సమాచారం. 2024 ఏడాది బడ్జెట్‌లో అంచనాల కంటే హుండీ ద్వారా ఆదాయం, ఆర్జితసేవల టిక్కెట్లు, ప్రసాదాల విక్రయాలు ద్వారా గణనీయంగా ఆదాయం చేకూరింది. 2024-25 వార్షిక బడ్జెట్‌లో బ్యాంకు ఖాతాల నిల్వలరూపంలో 347.10కోట్లుగా వెల్లడించారు. హుండీ కానుకల రూపంలో 1,611 కోట్లు చేకూరుతుందని రూపొందించారు. ఇలా గత మార్చినెల నుండి 2024డిసెంబర్ నెలాఖరు వరకు నెలనెలా హుండీ ఆదాయం 130కోట్ల రూపాయలకు ఏ మాత్రం తగ్గలేదు. హుండీ ఆదాయం 2024 మార్చిలో 118.49కోట్లు, ఏప్రిల్‌లో 101.63కోట్లు, మేనెలలో 108.28కోట్లు, జూన్‌లో 113.64కోట్లు రూపాయలు,జులైలో 125.35కోట్లు రూపాయలు, ఆగస్టులో 125.67కోట్లు, సెప్టెంబర్‌లో 114.11కోట్లు రూపాయలు, అక్టోబర్‌లో (వార్షిక బ్రహ్మోత్సవాల సమయం)107.30కోట్లు, నవంబర్‌నెల్లో 111.30 కోట్లు, డిసెంబర్‌లో 111.27కోట్లు ఇలా వరుసగా వందకోట్లుపైగానే ఆదాయం లభించింది. ఈ నేపథ్యంలో ఇక రానున్న మూడునెలల్లో కూడా 130కోట్లకు తక్కువలేకుండా హుండీ కానుకల ఆదాయం రావచ్చని భావించి బడ్జెట్ తయారు చేయనున్నారు. 1,600-1,700కోట్ల రూపాయలు మధ్య హుండీ ఆదాయం అంచనా వేసే పరిస్థితులు ఉన్నాయి.

ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా వడ్డీకాసుల వేంకన్న ఇప్పటికే ఖ్యాతిచెందాడు. దేవునికి ఆదాయం రూపంలో వచ్చే కానుకలను భక్తుల సౌకర్యాలకు, భద్రతకు, వసతి కల్పనకు సద్వినియోగం చేసేలా బడ్జెట్ ప్రతిపాదనలు ఉంటాయి. వార్షిక బడ్జెట్ రూపకల్పనలో టిటిడిలోని ముఖ్య విభాగాలు నిమగ్నమయ్యాయి.

# యువగళం పాదయాత్ర జీవితాంతం మర్చిపోలేను: మంత్రి లోకేష్



**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** యువగళం పాదయాత్ర తనకు జీవితకాలం గుర్తుండిపోయే అత్యంత ప్రాధాన్యతతో కూడిన జ్ఞాపకమని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. నియంతృత్వాన్ని నిర్బం దాలను దాటుకొని రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాలు, 97 నియోజకవర్గాలు, 2097 గ్రామాలు మీదుగా 226 రోజుల పాటు 3132 కిలోమీటర్లు సాగిన చరిత్రాత్మక యువగళం పాదయాత్ర మొదలై నేటికి రెండేళ్లు. నాటి పాలకులు దీన్ని ఆపేందుకు చేయని ప్రయత్నం లేదు. మైక్ వెహికల్ సీజ్ చేయడం నుంచి యువగళం వాలంటీర్లను అరెస్టు చేయడం వరకూ అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారు. నాటి పాలకులు ఎన్ని అడ్డంకులుపెట్టినా ప్రజలు చూపించిన ప్రేమ నన్ను మరింత దృఢంగా మార్చింది. పాదయాత్ర ప్రతి అడుగులో ప్రజల కష్టాలు చూశాను. ఆరోజు చూసిన కన్నీటి గాథలు నేటికీ గుర్తున్నాయి. ఇచ్చిన ప్రతీ హామీ గుర్తుంది. ప్రజల ఆకాంక్షకు తగ్గట్టుగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది. హామీలు అన్ని క్రమపద్ధతిలో అమలు చేస్తున్నాం. యువగళం పాదయాత్రలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగమైన ప్రతి ఒక్కరికి, నన్ను ఆదరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు అని లోకేశ్ పోస్టు పెట్టారు. అరాచక పాలన అంతానికి లోకేశ్ పాదయాత్ర నాంది పలికిందని మంత్రి నారాయణ అన్నారు.యువగళం పాదయాత్రతో రాజకీయ ముఖచిత్రాన్ని మార్చి వేశారన్నారు. ఇక యువగళానికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా వేడుకలు నిర్వ హించారు.టీడీపీ నేతలు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. లోకేశ్ పాదయాత్ర ప్రజలకు ఒక భరోసా కల్పించిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిల బెట్టుకునే పనిలోనే లోకేశ్ ఉన్నారని ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ జీవీరెడ్డి అన్నారు. కార్యకర్తలకు తానున్నానని భరోసా ఇస్తున్నారని చెప్పారు.

# మంత్రి లోకేష్ కుమారుడు దేవాన్ష్‌కు పవన్ ప్రశంసలు



**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** సీ.ఎం చంద్రబాబు మనవడు, మంత్రి నారా లోకేశ్ బ్రాహ్మణి కుమారుడు నారా దేవాన్ష్ పై డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు. చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ తాజాగా చదరంగం క్రీడల్లో వేగంగా పజిల్స్ పరిష్కరించి వరల్డ్ రికార్డు సృష్టించారు. 175 క్లిష్టమైన చెస్ పజిల్స్‌ను రికార్డు స్థాయిలో 11 నిమిషాల 59 సెకన్లలోనే పూర్తిచేసి ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్‌గా నారా దేవాన్ష్.. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడు. ప్రసిద్ధ చెస్ సంకలనం నుంచి ఎంపిక చేసి న 5,334 సమస్యలు, కలయికలతో ఏర్పాటు చేసిన కాంపిటీషన్‌లో దేవాన్ష్ విజయం సాధించి ధృవపత్రం అందుకున్నాడు. ఈ నెల 18న హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో ఈ పోటీ జరగగా.. లండన్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ దేవాన్ష్ కు సర్టిఫికెట్ ఇచ్చింది.దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలస్యంగా స్పందించారు. దీంతో నేరుగా పవన్ ట్వీట్ చేయకుండా ఏపీ డిప్యూటీ సీఎంవో ఎక్స్ హ్యాండిల్ నుంచి ఈ ట్వీట్ పెట్టారు. మంత్రి నారా లోకేష్ తనయుడు, సీఎం చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ కేవలం 11 నిమిషాల 59 సెకండ్లలో 175 చెస్ పజిల్స్ పూర్తి చేసి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అంటూ పవన్ ట్వీట్‌లో తెలిపారు. పిన్న వయసులోనే చెస్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరచిన దేవాన్ష్ భవిష్యత్తులో మరిన్ని రికార్డులు నెలకొల్పి, గ్రాండ్ మాస్టర్ స్థాయికి ఎదగా లని ఆకాంక్షిస్తున్నాను అంటూ ముగించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత డిప్యూటీ సీఎం అయ్యారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబుతో అన్ని విధాలా సమన్వయంతో పవన్ కళ్యాణ్ వ్యవహరిస్తున్నారు.సందర్భం వచ్చినప్పుడు ఆయన్ను, ఆయన కుటుంబ సభ్యుల్ని ప్రశంసిస్తూనే ఉన్నారు. ఇదే క్రమంలో తాజాగా దేవాన్ష్‌ను ఆయన అభినందించారు.

# పద్మ పురస్కారాలకు ఎంపికైనవారికి హృదయపూర్వక అభినందనలు: డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** అయిదు దశాబ్దాలపైబడి తెలుగు చలనచిత్ర సీమలో తన అభినయంతో ప్రేక్షకుల మెప్పు పొందిన నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారానికి ఎంపిక కావడం సంతోషదాయకమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు.వెండి తెరపై విభిన్న పాత్రలు పోషించిన బాలకృష్ణ హిందూపురం శాసన సభ్యుడిగా, బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్‌గా ఎన్నో సేవలందిస్తున్నారు. ఆయనకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను. ప్రముఖ వైద్యులు, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో పలు పరిశోధనలు చేసిన డా.డి.నాగేశ్వర్ రెడ్డి.పద్మ విభూషణ్ కు ఎంపికైనందుకు అభినందనలు. ప్రజా ఉద్యమాల్లో మంద కృష్ణ మాదిగ గారికి ప్రత్యేక స్థానం ఉంది. ఎం.ఆర్.పి.ఎస్. ద్వారా మాదిగలకు రిజర్వేషన్ కోసం పోరాడారు. అనారోగ్యంతో బాధపడే పిల్లలకు ప్రభుత్వ వైద్య సహాయం కోసం, వికలాంగుల కోసం ప్రజా పోరాటాలు చేశారు. మంద కృష్ణ మాదిగ పద్మశ్రీకు ఎంపికైనందుకు అభినందనలు. పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన సహస్రావధాని, కవి మాడుగుల నాగఫణి శర్మ. సాహిత్యంవిద్య విభాగంలో ఎంపికైన కె.ఎల్.కృష్ణ., వి.రాఘవేంద్రాచార్య పంచముఖి గారికి అభినందనలు. మట్టిలో మాణిక్యాలాంటి వారికి పద్మ పురస్కారాలు అందిస్తోంది ప్రధానమంత్రి నరేంద్ర మోదీనేతృ త్వంలోని కేంద్ర ప్రభుత్వం. ఈ ఏడాది 30మంది ఈ విధంగా ఎంపికైనవారు ఉండటం సంతోషాన్ని కలిగిం చింది. మన రాష్ట్రానికి చెందిన బుర్రకథ కళాకారుడు మిరియాల అప్పారావు మరణానంతరం పద్మశ్రీకి ఎంపికయ్యారు. వారి కళా సేవకు తగిన గుర్తింపు దక్కింది.

# సంక్షేమ ఫలాలు అర్హులకు చేరాలి

### రెండు నెలల్లో బిసి సంక్షేమ పథకాల యూనిట్లు వంద శాతం గ్రౌండింగ్ చేయండి: మంత్రి సవిత

**విజయవాడ. జనవరి27, ప్రభా తవార్తప్రతినిధి:** ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆలోచ నలకు అనుగుణంగా బీసీ సంక్షేమ శాఖలో అమలు చేస్తున్న పథకాలను సకాలంలో అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే 2 నెలల కాలంలో బీసీ కార్పొరేషన్ ద్వారా అందజేసే యూనిట్లు వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఇటీవల రిటైరయిన బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ స్థానంలో సత్యనారాయణను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో సోమవారం బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పలుపథకాల అమలు తీరు తెన్నులపై చర్చించారు. రాబోయే రెండు నెలల కాలం ఎంతోవిలువైనదని, లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా వివిధ స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా రుణాలు త్వరితగతిన మంజూరు చేయించి, యూనిట్లు గ్రౌండయ్యేలా చర్యలు తీసుకోవా లన్నారు. ప్రతి ఇంటిలోనూవ్యాపారవేత్తను తయారు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యసాధనలో భాగంగా కిందిస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని, స్వయం ఉపాధి కింద యూనిట్లు వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సత్యనారాయణకు మంత్రి సవిత సూచించారు.



మంత్రిని సవితను మర్యాద పూర్వకంగా కలిసిన బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ

### పుంగనూరులో ఘరానా మోసం..

# కనకదుర్గ లోన్ బ్యాంకులో మూడు కోట్లు గోల్‌మాల్

### నకిలీ బంగారుతో నిధులు కాజేసి సిబ్బంది పరార్

**పుంగనూరు రూరల్, జనవరి 27, ప్రభాతవార్త:** పుంగనూరు పట్టణం కనకదుర్గ గోల్డ్ లోన్ బ్యాంక్‌లో ఘరానా మోసం చోటు చేసుకుంది. కనకదుర్గ లోన్ బ్యాంక్ స్థానిక శాఖ ఏర్పాటయింది. ఇందులో సిబ్బందిని మెయిన్ బ్రాంచ్ వాళ్ళు ఏర్పాటు చేశారు. ఈ బ్రాంచ్‌లో పనిచేస్తున్న కొంతమంది వ్యక్తులు కుమ్మక్కై నకిలీ బంగారు చూపించి దాదాపు 3 కోట్ల రూపాయల డబ్బులులోన్లుగా తీసుకుని పరారైపోయారు. పల మనేరు మదనపల్లి చిత్తూరు తిరుపతితో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన కొంతమంది వ్యక్తులు ఈ బ్యాంకులో ఉద్యోగులుగా చేరి నకిలీ గోల్డ్ పెట్టి దాదాపు మూడు కోట్ల రూపాయలు దండుకుంటున్నారని తెలిసింది. కనకదుర్గ గోల్డ్ లోన్ వ్యవస్థాపకులు ఆలస్యంగా ఈ కుంభకోణాన్ని తెలుసుకొని పుంగనూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.అయితే, అప్పటికేబ్యాంకు శాఖ నిర్వహిస్తున్న ఐదుమంది సిబ్బంది పరారైనట్లు తెలిసింది.

# హత్యాయత్నంపై న్యాయం చేయండి

### తిరుపతి ఎస్పీకి దళితసంఘాల వినతి



**తిరుపతి,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో చిరువ్యాపారం చేసుకుని జీవిస్తున్న బోయన బాబుపై కొందరు ప్రత్యర్థులు హత్యాయత్నం చేస్తే వారిపై సరైన కేసులు నమోదు చేయలేదని దళిత సంఘాలు ఆవేదన వ్యక్తం చేశాయి. హత్యాయత్నం చేసిన నిందితులు తప్పించుకోవచ్చన్నట్లు కేసులు నమోదు చేయడం సరికాదని, బాధితుడికి న్యాయం చేయాలని సోమవారం తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజును దళితసంఘాల నాయకులు గౌడపేరచిట్టిబాబు, కె. మధు, శివశంకర్, పెంచలయ్య, కాళయ్య, గోపి, మునిరాజ తదితరులు బాధితుడు బాబు భార్య యశోధతో కలసి విన్నవించారు. తిరుమలలో వైసిపి యువనేత ప్రవీణ్ అనే ప్రవీణ్‌రాయల్ బాబు మధ్య వర్తిత్వంలో హోటల్ నిర్వహణకు 30లక్షల రూపాయలు అప్పుతీసిస్తే, దాన్ని అడిగినందుకు కక్షకట్టి అంతం చేస్తామని ప్రవీణ్‌రాయల్, అతని అనుచరులు రాడ్‌లతో బాబుపై దాడిచేసి హత్యాయత్నం చేశారన్నారు. దీనిపై అలిపిర పోలీసులు శిక్ష తక్కువ పడేలా నిందితులపై కేసులునమోదు చేశారని, న్యాయం చేయాలని ,హత్యాయత్నం క్రింద కేసు మార్పుచేయాలని ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. దీనిపై కేసు పూర్వాపరాలు పరిశీలించి న్యాయం చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారని దళితనేతలు తెలిపారు.

# రాజధాని యాద్గీర్‌లో హాల్టింగ్

**గుంతకల్లు రైల్వే,జనవరి 27,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ మీదుగా బెంగళూరు-హజరత్ నిజాముద్దీన్-బెంగళూరు మధ్య తిరిగే రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ప్రయాణికుల సౌకర్యార్థం గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని యద్గీర్‌స్టేషన్‌లో హాల్టింగ్/స్టాపింగ్ కల్పించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరునుంచి హజరత్‌నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 22691రాజధాని ఎక్స్‌ప్రెస్ ఈనెల 27నుంచి తెల్లవారుజామున యాద్గీర్ స్టేషన్‌కు 03-03/05లకు బయలు దేరుతుంది.హజరత్ నిజాముద్దీన్‌కు రాత్రి 08-38/40లకు బయలుదేరుతుంది.


NOTICE

MAHADHAN

In order to make the Indian Farmers internationally competitive, Mahadhan Agritech Limited, brings to you the following Imported & Indigenous 100% Water Soluble Mixture of Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

| Sr. No. | Particulars / Grade | NPK 08-27-22 | NPK 09-08-28 | NPK 10-22-20 | NPK 13-12-19 | NPK 13-40-13 | NPK 14-26-13 | NPK 8-44-7 | NPK 10-34-7 | NPK 15-28-6 | NPK 17-14-9 | NPK 19-19-19 | NPK 20-20-20 | NPK 6-34-17 | NPKS 10-0-39-8 | NPKS 07-0-40-12 | NPKS 15-25-10-8 | NPKS 5-10-35-8 | NPKS 6-0-37-16 | NPKS 9-27-18-7.5 | NPKS 23-8-6-8 | NPKS 23-0-10-9 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Moisture percent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen percent by weight, minimum | 8 | 9 | 10 | 13 | 13 | 14 | 8 | 10 | 15 | 17 | 19 | 20 | 6 | 10 | 7 | 15 | 5 | 6 | 9 | 23 | 23 |
| 3 | Total Phosphorous and water soluble phosphorous (as $P_2O_5$) percent by weight, minimum | 27 | 8 | 22 | 12 | 40 | 26 | 44 | 34 | 28 | 14 | 19 | 20 | 34 | 0 | 0 | 25 | 10 | 0 | 27 | 8 | 0 |
| 4 | Water Soluble Potassium (as $K_2O$) percent by weight, minimum | 22 | 28 | 20 | 19 | 13 | 13 | 7 | 7 | 6 | 9 | 19 | 20 | 17 | 39 | 40 | 10 | 35 | 37 | 18 | 6 | 10 |
| 5 | Sulphur (as S) percent by weight, minimum | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 8 | 12 | 8 | 8 | 16 | 7.5 | 8 | 9 |
| 6 | Total Chloride per cent by weight, maximum | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 7 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 8 | Sodium (as NaCl) per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 9 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 10 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 11 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |

Salient Features:
1. 100% Water Soluble.
2. Improves Quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.

Packing : Available in 500 gm, 1 Kg, 5 Kg, 10 Kg and 25 Kg Packing.

Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.

*Manufactured / Imported & Marketed by -*
MAHADHAN AGRITECH LIMITED
Registered Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.
www.mahadhan.co.in

వార్త

మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలిసొస్తుంది.

న-జాకబ్ బ్రౌడీ


# తీరం దరి చేరే తీరు

ఆంధ్రప్రదేశ్ కోస్తా తీర ప్రాంతం దేశంలోనే రెండో పొడవైన తీర ప్రాంతం . రాష్ట్ర తీర ప్రాంతంలో 972 కిలోమీటర్లు అధికారిక తీర ప్రాంతం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఓ వరంగా భావించి ఉమ్మడి రాష్ట్రాభివృద్ధికి దోహదం చేసిన కోస్తా తీరం రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రరాష్ట్ర ఆర్థికాభివృద్ధికి విశేషంగా అవకాశాలు కల్పి స్తోంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 6 పోర్టులను అభివృద్ధి చేస్తూ 8 పారిశ్రామిక క్లస్టర్లను సమకూరుస్తోంది. కాగా తాజాగా జరిగిన ఒక అధ్యయనంలో 1024 కిలోమీటర్లు ఉన్నట్టు తేలింది. కోస్తా తీర ప్రాంతానికి ఉత్తరాన ఒరిస్సా, దకిణాన తమిళనాడు, పశ్చిమాన బంగాళాఖాతం విస్తరించి ఉంది. ఈ తీరమే ఇప్పుడు అభివృద్ధికి ఎన్నో అవకాశాలు కల్పిస్తోంది. ఆ ప్రాంతానికి వనరులు ,వసతులు సౌలభ్యం చాలా ఎక్కువ. ఆంధ్రప్రదేశ్లో హైదరాబాదులో పారిశ్రామిక వాణిజ్య సంస్థలు రవాణా సౌకర్యాలను కోస్తా తీర ప్రాంతమే తీర్చేది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఒక పెద్ద రాష్ట్ర రవాణా అవసరాలు తీర్చగా, విడిపోయాక కూడా. ఈ సౌకర్యాలు అలానే ఉన్నాయి. తీర ప్రాంతం పెరగడంతో మరిన్ని సౌకర్యాలు ఉన్నట్లే. ఈ తీర ప్రాంతంలో మరింత అభివృద్ధి జరిగితే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అనేక రకాల ప్రయోజనాలను కల్పిస్తుంది. తీర ప్రాంతం వాణిజ్య మార్గాలలో ముఖ్యమైన కేంద్రంగా ఉంది. ప్రధానంగా, విశాఖపట్నం , కృష్ణపట్నం వంటి పోర్టుల ద్వారా సరుకుల రవాణాకు సహాయం చేస్తుంది. ఈ పోర్టుల ద్వారా దిగుమతులు, ఎగుమతులు పెరుగుతాయి, ఇది ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. రాష్ట్రంలో పోర్టులకు అనుసంధానంగా 8 పారిశ్రామిక నగరాలను నిర్మించే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ముఖ్య మంత్రి వివరించగా, హైదరాబాద్లో డ్రైపోర్ట్ నిర్మించి మచిలీపట్నానికి అనుసంధానిస్తామని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారు. ఆయా అంశాలలో వారు ధృఢ నిశ్చయంతో ఉన్నారు. ఇక కార్యచరణమే తరువాయి. పారిశ్రామిక నగరాలను అభివృద్ధి చేయడ మంటే ఆర్థికంగా మంచి ఆదాయవనరులు లభ్యాని కేనన్న మాట. విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం, మూలపేట పోర్టుల పరిధిలో క్లస్టర్లను అభివృద్ధి చేయాలని మారిటైం బోర్డు నిర్ణయించింది. ఆ పరిధిలోనే నగరాల అభివృద్ధి జరుగుతుంది. పోర్టు కేంద్రంగా చేసుకుని 100 కిలో మీటర్ల పరిధిని ప్రాక్సిమల్ ఏరియాగా నిర్ణయించింది. పోర్టు నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో నగరాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంగా ప్రణాళికని రూపొందించారు. అందులో క్లస్టర్ల అభివృద్ధికి వీలుగా ప్రణాళికలు, మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నారు. ప్రాక్సిమల్ ఏరియాగా గుర్తించిన ప్రాంతాల్లో సర్వే నిర్వహించి ఏ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలనే దాన్ని కన్సలెన్సీలు ప్రతిపాదిస్తాయి. ఆ అంశాలపై నివేదికలు సమర్పిస్తాయి. ఇవే ప్రణాళికలు అనుకున్నవి అనుకున్నట్లుగా అమలైతే రాష్ట్రానికి సర్వ విధాలా మంచి ఒనగూరినట్లె! ఓడరేవుల వెంట పారిశ్రామిక నగరాలను అభివృద్ధి ద్వారా పట్టణీకరణ బాగా జరగుతుందని అంచనా. పోర్టు కార్యకలాపాలు పెరిగే కొద్దీ భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు ప్రాజెక్టులను విస్తరించేందుకు వీలుగా ప్రణాళికలు ఉంటాయి. ఆ పరిధిలోని భూముల లభ్యత, ఇతర అంశాలపై కన్సల్టెన్సీ సంస్థలు నివేదికలు సమర్పిస్తాయి. ఇవన్నీ ( పీ4 ) పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ ,పార్టనర్షిప్ విధానంలో అభివృద్ధి చేస్తారు. మొత్తం ఆరు పోర్టుల పరిధిలో 8 పారిశ్రామిక నగరాల అభివృద్ధికి అవకాశం, తద్వారా రాష్ట్ర ప్రగతి విశేషంగా కనపడుతుంది. తీర ప్రాంతంలోఉన్న సుందరమైన బీచ్లు, కృష్ణ, గోదావరి నదులు, పర్యాటక ప్రదేశాలు పర్యాటకులను ఆకర్షించాయి. విశాఖపట్నం, చొప్పదండి , కాకినాడ వంటి ప్రదేశాలు విదేశీ, దేశీయ పర్యాటకులను ఆకర్షిస్తాయి. పర్యాటక రంగం అభివృద్ధి తీర ప్రాంతంలో పోర్టులు, మత్స్యకారులు, పర్యాటక రంగాలు విస్తృత స్థాయిలో పెరుగుతున్నప్పుడు, ఉద్యోగ సృష్టి జరుగుతుంది. నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయి. ఈ రంగాలలో నైపుణ్యంతో కూడిన శక్తివంతమైన ఉద్యోగావకాశాలు ఉత్పత్తి చేయబడతాయి. రాష్ట్రంలో ఆగ్నేయ ప్రాంతానికి వ్యాపించిన ఒడిశా, తమిళనాడు బంగాళాఖాతం నుండి వస్తున్న , భద్రత మరియు ఉత్పత్తి ఉన్నాయి. ఈ వనరులను వినియో గించడం ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం అంతర్జాతీయ సరుకు మార్పిడి కోసం ముఖ్యమైన కేంద్రంగా ఉంది. విదేశీ వ్యాపార సంబంధాలు పెరుగుతున్నాయి, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గణనీయంగా ప్రభావితంచేస్తుంది. ఈ విధంగా, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం రాష్ట్ర అభివృద్ధికి అనేక రంగాలలో సహకరించి, ఆర్థిక, సాంస్కృతిక మరియు సామాజిక ప్రగతికి దోహదం చేస్తుంది. గతంలో పోర్టుల అభివృద్ధి చేపట్టాలనుకున్నప్పుడల్లా సరైన అభివృద్ధి ప్రణాళికలు లేక స్థానికుల నుంచి వ్యతిరేకత వంటి అంశాలు కోస్తా తీరాన్ని అభివృద్ధి పథం వైపు సాగనీయ లేదు. తాజా ప్రణాళికలు నిర్దిష్టంగా ఉన్నందున తక్షణమే తీరవాసుల కలలు నిజమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పటిష్ట ప్రణాళికలు అమలు చేసే పరిస్థితులు స్పష్టంగా కనబడుతున్నాయి. సస్యశ్యామలమై కృష్ణ గోదావరి ప్రాంత వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తుల రవాణాకు మరింతగా ఉపయోగపడగలదు. ఈ నేపథ్యంలో తీరప్రాంత అభివృద్ధి ఉభయతారకం కాగలదు.



భగవద్భక్తి పుస్తకాలు చదవడం వల్ల రాదు. చదివి ఎవరూ పరమార్థికులు కాలేరు. అందులో చెప్పబడినట్టి ధర్మాలు ఆచరిస్తేనే సార్థకత.

రామకృష్ణ పరమహంస



అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.

వి.జాన్సన్

# ప్రజావాక్కు



## వేతన జీవులకు ఈ సారైనా ఊరట లభిస్తుందా!

ఫిబ్రవరి 1న 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ను పార్లమెంటులో ఆర్థికమంత్రి ప్రవేశపెట్టబోతున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి వేతన జీవులకు ఊరట కల్పించే విషయాలను ఆర్థికమంత్రి ప్రకటిస్తారని ఈసారి కూడా కోటిఆశలతో ఎదురుచూస్తున్నారు.ప్రధానంగా కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చి గతేడాది బడ్జెట్లో కొత్త పన్ను విధానంలో రూ.50,000గా ఉన్న స్టాండర్డ్ డిటెక్షన్ను రూ.75,000కు కేంద్రం పెంచింది. ఈ మొత్తాన్ని మరింత పెంచుతారని వేతన జీవులు ఎదురు చూస్తున్నారు.ప్రస్తుతం రూ.15లక్షలు పైబడి వార్షికాదాయం పొందుతున్న వారికి30శాతం పన్ను వర్తిస్తుంది. ఈ మొత్తాన్ని రూ.18లక్షలు,రూ.20 లక్షలు పైన సంపాదిస్తున్న వారికి మాత్రమే వర్తింప చేయాలని అలాగే పాత పన్ను విధానంలో ఉన్న ప్రస్తుత ట్యాక్స్ శ్లాబులను కూడా సవరిస్తారని వేతన జీవులు అంతా ఎదురు చూస్తున్నారు.

-దాసం, వెంకటరెడ్డి, బెంగుళూరు

## డిఎలను పెంచాలి

కేంద్ర బడ్జెట్ వచ్చేసింది. కేంద్ర పే కమిషన్ వచ్చేసింది. అని ఇంక పేపర్లలో, ఇంస్టాగ్రాములలో భారీగా పెరిగిన ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు అని భజనలే భజనలు. ఇంత హంగామావల్ల పెరిగింది చాలా చిన్న మొత్తాలు అయినా అదిఆసరాగా ధరలు విపరీతంగా పెరిగి మరలా డిఏఅనౌన్స్ చేసేనాటికి చక్కగా తగ్గి డిఏలను అతి తక్కువగా ఇవ్వడంవల్ల పెరిగిన ధరలతో సతమతమవుతుండగా పెరిగినధరలతో వ్యాపారవేత్తలుబస్తాలు నింపుకుంటున్నారు.వాజపాయి హయాంలో ధరలను చక్కగా అరికట్టి డిఏ ప్రస్తావనే లేని పరిస్థితులను పాలకులు గర్తించాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## అవినీతిని కట్టడి చేయాలి

భారత దేశంలో అవినీతి రూపుమాపటం కోసం ఏర్పడిన మొట్టమొదటి అవినీతి నిరోధకసంస్థ లోక్పాల్. రాష్ట్రాలలో లోకాయుక్త ఐదేండ్ల క్రితం ఇది తన కార్యకలపాలను ప్రారంభించింది. లోక్పాల్ గత ఐదేండ్లకు సంబంధించిన సమాచారం ఈవిషయాన్నివెల్లడిస్తున్నది.దీంతో లోక్పాల్, లోకాయుక్త పనితీరుపై అవినీతి అరికట్టడికి సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

- సింగు లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్

## ఆరోగ్యశ్రీ పై అశ్రద్ధ ఎందుకు?

పేదలకు ఉచితంగావైద్యం అందించేఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకం అమలుచేయడం జరిగింది.ఇందులో ఎందరో సామాన్య ప్రజల పేద మధ్య తరగతి ప్రజలకు ఉపకారం లభించింది. కానీ నేడు ప్రభుత్వ నిర్లక్ష్యానికి కనుమరుగు కానుంది. బిల్లుల చెల్లింపు విషయంలో ఆలస్యం జరుగుతుందనేసాకుతో ప్రయివేటు ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సి నిలిపి వేయాలని నిర్ణయించారు. ఇది ముమ్మాటికీ శోచనీయం. పేదలకు కేవలం కార్డు ద్వారా అన్నీ రకాల వైద్యసేవలుఅందించారు.ఇన్స్యూరెన్స్ ఆరోగ్యశ్రీ ఉందంటే ప్రయివేటు ఆసుపత్రుల వారు చిన్న జబ్బులకు కూడా భారీ బిల్లులువేస్తున్నాయి.అటువంటి సంఘటనల నేపథ్యంలో ప్రభుత్వంకూడావారువేస్తున్న బిల్లులను మళ్లీపరిశీలించాలి.ప్రభుత్వం తక్షణం వారికిచెల్లించాల్సిన బకాయిలుచెలించాలి. అలాగే ఇష్టానుసారంగా బిల్లులువేస్తున్న ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## వలసదారులపై ట్రంప్ ప్రభావం

అమెరికాలో ట్రంప్ ఆగమనంతో ఆయన అనుసరించే విధానాలపైన సర్వత్రా ఆసక్తి నెలకొంది. వలస జీవుల బతుకులు ఏ దారిలో ప్రయాణం చేస్తాయో ఏసరిహద్దులు కంచెలు తొడుక్కుంటాయో తెలియని పరిస్థితి. అధికారమే పరమావధిగా తన అనుచరులను వైట్హౌస్ మీదికి ఎగదోసిన ట్రంప్ అమెరికాను మళ్లీ గొప్పస్థాయిలో నిలబెడుతామని జాతీయవాదాన్ని రెచ్చగొట్టి అధికారం చేపట్టిన ట్రంప్ భారత్తో సంబంధాలు ఎలా నెరపుతారు అనేదివేచి చూడాల్సి ఉంది. మనదేశ రాజ్యాంగానికి మూలస్తంభంగా నిలిచిన ప్రాథమిక హక్కు లనుఅరువు ఇచ్చిన అమెరికాలో ముళ్ల కంచెలు మీదుగా పాలన సాగబోతోందని ట్రంప్ అడుగులు పడుతుండడమే విచారకరం.

-భారత అవినాష్, జనగామ

## స్టీలు ప్లాంటుకు పునాది

ఎన్నో త్యాగాల తరువాత విశాఖపట్నంలో స్టీలు ప్లాంటుకు పునాదిపడింది.మొదట్లో లాభాలబాటపట్టినా తరువాత నష్టాల బారినపడిన కారణంగా దాన్ని ప్రయివేటీకరణ చేయాలనే సంకల్పం కేంద్ర ప్రభుత్వానికి కలగగానే ఉద్యోగులు అనేక ఆందోళనలను చేయవలసి వచ్చింది. ఇప్పుడు నడుస్తున్న కూటమి ప్రభుత్వం కంకణంగట్టుకుని కేంద్రాన్ని ఒప్పించి 11,440 కోట్ల రూపాయల వ్యయంతో కొత్త హంగులతో పునరుజ్జీవం చేయడానికి పూనుకోవడం ఉద్యోగులు ఆనందిస్తున్నారు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# నైపుణ్యాల సాధనలో జాతీయ కరికులం పాత్ర

**కరికులం ముఖ్యంగా పాఠ్య పుస్తకాల్లో రాసిన సబ్జెక్టు విషయాల కన్నా వాటి బోధనలో పిల్లలకు అనుభవాత్మక విద్యను అందించడం, ఎక్కువ సాధనకు విద్యార్థులను ప్రోత్సహించడం దానికన్నా ముఖ్యంగా బోధనా శాస్త్ర పటిష్టత, బోధనా విధానం, ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలకు ఒక సుదీర్ఘ ప్రణాళికవంటి కీలకాంశాలు జోడించి నూతన విద్యా కరికులంను తయారు చేసారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వాల సంసిద్ధత చాలా అవసరం. పూర్వ ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్యవరకు పిల్లలకు ఒక బలమైన పునాదిని ఏర్పరచి విద్యార్థులు వయసు, తర గతి వారీ అభ్యసనా సామర్థ్యాలు సాధనకు మార్గాన్ని పటి ష్టపరచడం వలన రాబోవు కాలంలో విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని ఉన్నత విద్యకు సులభంగా చేరుకొనే వెసులుబాటు ఉంటుందనేది వాస్తవం.**



మల్లాడి శ్రీనగేష్

దేశంలో నాణ్యమైన విద్యకు వెన్నెముక కరికులం, పాఠశాల లేదా ఏ స్థాయి విద్యకైనా ఓ మార్గదర్శి. పాఠ్యంశాల బోధనలో అనుసరించాల్సిన వివిధ బోధనా పద్ధతులు, మదింపు మెలకువలు, శాస్త్రీయ బోధనా శాస్త్ర నేపథ్యం వంటి కీలకాంశాలతో కరికులం ముడిపడి ఉంది. దేశ విద్యావిధాన లక్ష్యాలకు అనుసరించాల్సిన ప్రమాణాలను క్రమబద్ధీకరించే ప్రక్రియలో కరికులం ఓ ప్రధాన భూమిక వహిస్తుంది. ఈ కరికులం కనబరిచే మార్గదర్శకత్వం వల్లనే విద్యార్థుల సమగ్రాభివృద్ధి సంతరించుకుంటుంది. పాఠశాల విద్య మొదలుకొని ఉన్నత స్థాయి విద్యవరకు అందర్నీ సంపూర్ణ విజ్ఞానం విషయ పరిజ్ఞానంతోబాటు విద్యార్థులకు సాధికారత చేకూర్చే ఓ కొలమానం కరికులం. కరికులం దాని పటిష్ట రూపకల్పన, నాణ్యతా ప్రమాణాలే భవిష్యత్ తరాలను శాసిస్తాయనేది సత్యం. జాతీయ విద్యా చట్రంలో పొందుపరిచిన మూల సూత్రాలపైనే పాఠ్యపుస్తకాలు, బోధన, విద్యార్థి మూర్తిమత్వం, విద్యావ్యవస్థ ఆవిష్కరించే సమూల సంస్కరణలస్వరూపం. విద్యార్థులు సాధించాల్సిన అభ్యసనతోబాటు సంతరించుకొనే విలువైన జీవన నైపుణ్యాలు, జ్ఞానం, నేర్పరితనం తద్వారా విద్యార్థి తనకు తాను భవిష్యత్తు ప్రణాళికను నిర్ణయించుకునే స్థాయిని అందుకోవడం వంటి కీలకాంశాలు ప్రభుత్వం రూపొందించి ఆమోదించే జాతీయ కరికులం పొందుపరిచే ఫ్రేమ్ వర్కుపైనే ఆధారపడి ఉంటుంది. ఈ దృక్కోణంలో నూతన విద్యా విధాన ప్రక్రియ ఆధారపడి ఉంటుంది. అందుకే అమలులో కీలకమైన జాతీయ విద్యా చట్రంమరింత ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. ఎందుకనగా పిల్లల చదువు ప్రాథమిక స్థాయినుండి ఎలాఉండాలి. ఏ ఏ అంశాలు పాఠ్యంశాలలో పొందుపరచాలి. విజ్ఞానంతోబాటు పిల్లలకు ఎటువంటి నైపుణ్యాలను అందించాలనే ప్రధాన సూత్రాన్ని జాతీయ కరికులం ఫ్రేమ్వర్క్ విశదీకరిస్తుంది. దీనితోబాటు పాఠశాల సంస్కృతి తమ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఎటువంటి స్నేహపూరిత వాతావరణాన్ని అందించాలి వంటి విషయాలతోబాటు విద్యార్థులలో ఏర్పరచవలసిన విలువలు, నీతినియమావళి వంటి విషయాలు కూడా కరికులంలో పొందుపరచబడతాయి. ఈ విషయ నేపథ్యంతో యెస్.సి.ఆర్.టి రాష్ట్ర పరిశోధనా విద్యా శిక్షణా సంస్థలకు ఎస్.సి.ఆర్.టి లకు మార్గదర్శకత్వం వహించేలా కరికులంలో కొన్ని కీలకమైన విషయాలను పొందుపరచేలా నూతన విద్య విధానం ప్రత్యేకించి ఓ పరిష్టమైన ఒక ఫ్రేంవర్క్ను అందించి ఆయా విభాగాలకు తగిన జాగ్రత్తలను తీసుకొనేలా ప్రణాళికలను రచించింది. నూతన విద్యా విధానం 2020 దేశంలో ఒక సమగ్ర విద్యావిధానంగా ఆవిర్భవించి అందుకు కావలసిన నైపుణ్యాలను మెరుగుపరచడానికి నూతన విద్యావిధానం 2020 కరికులం వాటి ప్రాధాన్యతను పెద్దపీట వేసింది. ఎందుకనగా ఈ విధానం విద్యార్థి జ్ఞానాన్ని పెంచడానికే కాకుండా సంపూర్ణ మూర్తిమత్వాన్ని సాధించడానికి ఉపకరించే 21వ శతాబ్దపు నైపుణ్యాలను అనగా క్లిష్టమైన ఆలోచన, విశ్లేషణ, అనుభవాత్మక విద్య, సృజనాత్మకత వంటి విషయాలను ప్రత్యేకంగా యోచించి విద్యా విధానరూపకల్పన దాని స్వరూప స్వభావాన్ని ఆమోదించడం జరిగింది. అనగా ఈ విద్యావిధాన ప్రక్రియ ద్వారా భారతీయ విద్యావ్యవస్థలో ఒక ప్రత్యేక సంస్కరణలకు నాంది పలికే అవకాశాలు చాలా మెండు. దీనికి అనుగుణమైన ప్రత్యేక కరికులం తయారీ బోధనా శాస్త్రస్వరూపాన్ని సంస్కరించి విద్యార్థి తాను చదివే చదువులో తరగతి వారీ అభ్యసనా సామర్థ్యాల సాధనయేకాక, సంపూర్ణ వికాసం సాధించేలానూతన విద్యావిధానం ఒక ప్రత్యేక వెసులుబాటు కల్గించింది. ఈవిధానంవలన విద్యార్థి తనకు తానువ్యక్తిగత విషయ పరిజ్ఞానాన్ని పొందడం తద్వారా తాను సాధించాల్సిన జీవిత లక్ష్యాలను సులభంగా చేరుకోవడానికి సమపాళ్లలో విజ్ఞానం, నైపుణ్యం, జీవన నైపుణ్యాలతో నిర్ధారించుకొనేలా పాఠ్యాంశ బోధన దాని పరిణామ క్రమం ఒక దానికొకటి సమ్మిళితమై విద్యార్థి ప్రగతికి దోహదపడేలా బోధనా వ్యూహాలను రచించుకొనేలా ఉపాధ్యాయులను తీర్చిదిద్దడం కూడా నూతన విద్యావిధాన ప్రధాన భూమిక.



మరొక దృక్కోణంలో విద్యార్థి సమగ్ర అభివృద్ధి, హేతుబద్ధ ఆలోచనతోబాటు నీతి, జీవన నైపుణ్యాలను, విలువలను పెంపొందించి ఒక ప్రజాస్వామిక వాతావరణంలో బాలలు పరిపూర్ణ స్థాయిలో ఎదిగినిజమైన పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే ఈ విద్యావిధాన ప్రధాన ఉద్దేశ్యం. ఎందుకనగా, వివిధ నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల భాష,సంస్కృతి, జాతి, ఆర్థిక, సాంఘిక పరిస్థితులు,లింగ, పేద, ధనిక వంటి సామాజిక విషయాలను పరిగణలోనికి తీసుకొని అందరికీ సమానమైన నాణ్యమైన విద్యనందించేలా కరికులం రూపొందించబడేలా కేంద్రప్రభుత్వం కసరత్తు చేసింది. కరికులం పాఠ్యంశాలతోబాటు ప్రతి పాఠశాల నాణ్యమైన విద్యనందించడంలో పాఠశాల యాజమాన్యం ప్రతి పౌరుడు తన భాగస్వామ్యాన్ని ఎలా అందించాలి అనగా సమాజం తలిదండ్రులు తమ తమ బాధ్యతలను పిల్లలకు నాణ్యమైన నిజమైన విద్యనందించడానికి పిల్లలను విలువలు గుణాత్మక విద్యవైపు నడిపించడానికి పోషించాల్సిన పాత్రను ప్రధానంగా నూతన విద్యా కరికులం ప్రస్తావించింది. పాఠశాల ప్రాంతీయతను, స్థానిక అంశాలను పాఠ్యంశాలలో చేర్చడం, సంగీతం, సాహిత్యం, కళలు, సంస్కృతి, వృత్తి విద్య, సాంఘిక సామాజిక శాస్త్రాలపట్ల సమగ్ర విజ్ఞానాన్ని అందించేలా కరికులం ఫ్రేంవర్క్ పొందుపరచబడింది. ఈ విద్యావిషయాలు విద్యార్థికి చేరడానికి ఉపాధ్యాయుల పాత్ర వారి నైపుణ్యం తరగతి నిర్వహణలో వారు కనబరచవలసిన నేర్పరితనం, దానికి తోడు కరికులం ఆధారంగా విషయాన్ని తయారుచేసే విషయ నిపుణుల సబ్జెక్టుపరమైన పూర్తి పరిజ్ఞానం,పాఠ్యపుస్తక రచయితల నేర్పరితనం పాఠ్యంశాల బోధనకు అవలంబించాల్సిన వ్యూహాలు ఈ విషయాలన్నీ ఒకదానికొకటి పరస్పర సంబంధం వున్నది గనుక ఈ అంశాలను జోడించి ఉపాధ్యాయులకు నిరంతర వృత్తి విద్యా నైపుణ్యాల మెరుగుదలకు (సిపిడి) కార్యక్రమాన్ని కూడా విద్యవిధాన అమలులో ప్రత్యేకంగా పొందుపరిచారు. ఈ కరికులం నూతన విద్య విధానంలో పొందుపరచినకీలక సూత్రాలకు అద్దం పట్టేలా పాఠశాలల ప్రయత్నం ఉండాలని నిపుణులు ప్రయత్నిస్తున్నారు. ఒకవైపు మాతృభాష ఇతర భారతీయ, పాశ్చాత్య భాషలలో ప్రావీణ్యం, స్టెమ్ విద్య అనగా సైన్స్, ఇంజనీరింగ్, మాథ్స్,టెక్నాలజీ రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దడం వంటి ప్రాధాన్యతా అంశాలకు జాతీయ విద్యా విధానం పెద్దపీట వేయడం వలన ఇప్పుడు రూపొందించబడే కరికులం ఒకప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. దీనితో బాటు ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ప్రధానంగా సంఖ్యాశాస్త్రం,అక్షరాస్యతతో బాటు తగ్గిన విద్య ప్రమాణాలను పునరుద్దరించడం కూడా ఒక ప్రధాన భూమికగా అనేక వ్యూహాలను కూడా ప్రభుత్వం సూచించింది. పూర్వ ప్రాథమిక విద్యను 35వ తరగతి వరకు సంసిద్ధతా దశగా 6, 8వ తరగతి వరకు మధ్యస్థాయి దశగా 9,12 వ తరగతి వరకు సెకండరీ స్థాయిగా నూతన విద్యా విధానం రూపకల్పన చేసింది. దీనిద్వారా పిల్లలను పూర్వ ప్రాథమిక విద్యద్వారా వారిని సంసిద్ధపరచడం దీనిద్వారా ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో సులభంగా ప్రగతిని సాధించేలా నూతన విద్యా విధానం ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. అంతేకాక కరికులం ముఖ్యంగా పాఠ్య పుస్తకాల్లో రాసిన సబ్జెక్టు విషయాల కన్నా వాటి బోధనలో పిల్లలకు అనుభవాత్మక విద్యను అందించడం, ఎక్కువ సాధనకు విద్యార్థులను ప్రోత్సహించడం దానికన్నా ముఖ్యంగా బోధనా శాస్త్ర పటిష్టత, బోధనా విధానం, ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలకు ఒక సుదీర్ఘ ప్రణాళికవంటి కీలకాంశాలు జోడించి నూతన విద్యా కరికులంను తయారు చేసారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వాల సంసిద్ధత చాలా అవసరం. పూర్వ ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్యవరకు పిల్లలకు ఒక బలమైన పునాదిని ఏర్పరచి విద్యార్థులు వయసు, తరగతి వారీ అభ్యసనా సామర్థ్యాలు సాధనకు మార్గాన్ని పటిష్టపరచడం వలన రాబోవు కాలంలో విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని ఉన్నత విద్యకు సులభంగా చేరుకొనే వెసులుబాటు ఉంటుందనేది వాస్తవం. ●

# ప్లాస్టిక్తో మానవాళికి పెను ముప్పు


బుగ్గన మధుసూదనరెడ్డి

ఇప్పుడు దేశవ్యాప్తంగా,ప్రపంచ వ్యాప్తంగా అందరి నోట ఒకటే మాట. అదేమంటే ప్లాస్టిక్ వాడకానికి చరమగీతం పాడాలి అని. ముఖ్యంగా పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేయడం ద్వారా జపాన్ దేశం అత్యంత విజయవంతం కావడాన్ని మనదేశ వాసులు,కేంద్ర ప్రభుత్వంవారు తప్పనిసరిగా స్ఫూర్తిగా తీసుకోవాలి. ఎందుకంటే టోక్యో 2020 ఒలింపిక్స్లో ఆ దేశానికి చెందిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి ఒలింపిక్ విజేతలకు పతకాలు తయారు చేసింది అంటే ఆ దేశ ప్రభుత్వం ప్లాస్టిక్కు ముకుతాడు వేసేందుకు ఎంతటి పక్కా ప్లానింగ్తో ముందుకు వెళ్లిందో మనం ఇట్టే ఊహించవచ్చు.అంతేకాదు ఒలింపిక్స్లో పాల్గొనే అథ్లెట్లకు పడుకునేందుకు కార్డ్ బోర్డ్ మంచాలను,వాటిపై పరుపులను సైతం రీసైక్లింగ్ ద్వారా తయారు చేసింది అంటే వారి గొప్ప ప్రయత్నానికి హ్యాట్సాఫ్ చెప్పి తీరాల్సిందే. ఎందుకంటే ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఏటా ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్లో కేవలం గరిష్టంగా పది శాతమే రీ సైక్లింగ్ అవుతుండగా మిగిలినది చెత్త కుప్పల్లో చేరుతున్నది. అంటే అలా చేరిన చెత్త కుప్పల వల్ల వాతావరణం కలుషితం అయ్యి అవిగాలి, నీరు, ఆహారం రూపంలోచేరి అవి వివిధ వ్యాధులకు అలంబనగా మారి యావత్తు మానవాళిని కోలుకోలేని విధంగా కాటువేస్తున్నది అనే మాట సత్య దూరం కాదు. అంతేకాదు మనం ప్లాస్టిక్ను విపరీతంగా, విచ్చలవిడిగా వాడటం మూలాన ముంచుకొచ్చే భుతాపోన్నతి, వాతావరణ మార్పుల ముప్పును ఎదుర్కోవాల్సిందే అనేదానికి ప్రత్యేక్ష ఉదాహరణ ఇటీవల తీవ్రమైన వరదలు పాకిస్తాన్ను పలకరించడం,ఈ ఏడాది మొదట్లోను వందేళ్లలో కనివినీ ఎరుగని రీతిలో అమెరికా మంచులో కూరుకుపోయి ఆస్తి, ప్రాణ నష్టం భారీ ఎత్తున సంభవించింది అంటే ఈ అనారోగ్య పరిణామం మూలాననే అనే మాట అక్షర సత్యం. ఒక విధంగా చెప్పాలంటే రీ సైక్లింగ్ చేయడం అంటే అదేమీ పెద్ద పని ఏమి కాదు. అసాధారణ బ్రహ్మవిద్య అంతకన్నా కాదు.ఒక ప్లాస్టిక్ వస్తువు ద్వారా వచ్చే వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి వేరే వస్తువుగా మనం వాడుకోవడమే. ముఖ్యంగా మన దేశం విషయానికి వస్తే 250 రీ సైక్లింగ్ కేంద్రాలు అవసరం కాగా ప్రస్తుతం దేశంలో దాదాపు 16 ప్లాంట్లు మాత్రమే ఉండటం అవి హైదరాబాద్, అహ్మదాబాద్,సూరత్, థానే, ముంబై, ఢిల్లీ, చండీగఢ్, ఇండోర్, విశాఖపట్నం,విజయవాడ తదితర నగరాల్లో మాత్రమే ఉండటం మన దేశానికి సంబంధించి ఒక తీవ్ర లోటుగానే చెప్పాలి. కాబట్టి దేశవ్యాప్తంగా మరి కొన్ని పెద్ద, చిన్న నగరాలలో,మున్సిపాలిటీలలో సైతం రీ సైక్లింగ్ ప్లాంటులు ఏర్పాటుచేస్తే ఈ ప్లాస్టిక్ ద్వారా ఉత్పన్నమయ్యే వ్యర్థాల బెడదతొలగి యావత్ మానవాళి ఉన్నంతలో ఆరోగ్యకరమైన, సుఖప్రదమైన జీవితం గడి పేందుకు నూటికి నూరుపాళ్లు అవకాశం ఉంటుంది. ప్లాస్టిక్ భూతానికి సంకెళ్లు వేయాలంటే ముందు కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు యావత్ దేశ ప్రజానీకంలో ఈ ప్లాస్టిక్ మహమ్మారికి పూర్తి స్థాయిలో గుడ్ బై చెప్పేలా ఒక యుద్ధప్రాతిపదికన చైతన్యం తీసుకురావాలి. ●

# నదుల అనుసంధానమే నీటి సమస్యకు పరిష్కారం

ఎన్. సీతారామయ్య

ఆంధ్రప్రదేశ్ను అన్నపూర్ణ అనే పేరును సార్థకం చేయడానికి భగీరథ ప్రయత్నం చేస్తున్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. కరవు రక్కసి నుండి రైతులను కాపాడే రక్షణ కవచం నదుల అనుసంధానం. విలువైన గోదావరి నదీ జలాలు సముద్రం పాలవుతున్న పరిస్థితుల్లో నదుల అనుసంధానం ద్వారా కృష్ణాకు గోదావరి జలాలు మళ్లించి వృథా జలాలను సద్వినియోగం చేసేందుకు చేస్తున్నా కార్యక్రమం జలహారతి పేరిట భారీ నీటి పారుదల ప్రాజెక్టు ప్రారంభంలో గోదావరిలో ఉన్న నీటి లభ్యతను ఉపయోగించుకుని 300 టిఎంసిల నీటిని కృష్ణా నదికి తీసుకుని రావడం ద్వారా ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇటు కోస్తా జిల్లాలు, అటు రాయలసీమకు పుష్కలంగా నీరు లభిస్తుంది. కృష్ణాలో 2000 టిఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. ఈ నీటిని వినియోగించుకుంటే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయని భావించి గోదావరి నీటి మళ్ళింపునకు ఉద్దేశించిన ఈ పథకానికి తెలుగుతల్లికి జలహారతి అని పేరు పెట్టారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత తొలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టిసీను వద్ద ప్రాజెక్టు కట్టిగోదావరి నీటిని కృష్ణానదిలోరి మళ్ళించే కార్యక్రమాన్ని అమలు చేశారు. దానివల్ల కృష్ణా, గుంటూరు జిల్లాల్లో నీటి పారుదల సమస్యలు తీరాయి. అలాగే, ఇప్పుడు గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్న కృతనిశ్చయంతో చంద్రబాబు ఈ భారీ ప్రాజెక్టు ప్రతిపాదన చేశారు. ఇది పూర్తి అయితే, రాయలసీమ జిల్లాలకేకాకుండా నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు పుష్కలంగా నీరు లభిస్తుంది. ఇప్పటికే మూడు వంతులు పైగా పూర్తి అయిన పోలవరం కాలువల ద్వారా ఉత్తరాంధ్రకు నీటిని మళ్ళించవచ్చు. బనకచర్ల కర్నూలు జిల్లాలోనిది. ఇది బాగా వెనుకబడినప్రాంతం. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా బనకచర్లకు గోదావరి నీటిని మళ్లించవచ్చని, నిధులుంటే మూడేళ్ళలో దీనిని పూర్తి చేయవచ్చని పేర్కొంటున్నారు. అంతేకాక, ఈ ప్రాజెక్టు మూడు దశల్లో ఉంటుందనీ, దీని పరిధిలోకి వెలిగొండ ప్రాజెక్టు కూడా వస్తుందని చంద్రబాబు నాయుడు చెప్పారు.వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ఇప్పటికి ఎన్నో దశాబ్దాల నుంచి పాలకులు ఊరిస్తున్నారు. అలాగే, కృష్ణా నది నుంచి రాయలసీమకు రావాల్సిన వాటా సక్రమంగా రావడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయి. బనకచర్లకు గోదావరి నీటిని తరలించినట్టయితే, రాయల సీమ కరవు శాశ్వతంగా తీరిపోతుందని భావిస్తున్నారు. బనకచర్ల ద్వారా రాయలసీమకు నీటిని మళ్ళించడం బృహ త్తర కార్యక్రమం. పోలవరం ప్రాజెక్టుకు ఇటీవల భారీగా నిధులు కేటాయింపులు జరిగాయి. దాంతో ఆ ప్రాజెక్టు పనులు వేగాన్ని పుంజుకున్నాయి. ఆ ప్రాజెక్టు ద్వారా కోస్తా జిల్లాలకే కాకుండా, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నీరు లభిస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే 80లక్షల మందికి



తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగు నీరు అందుతుందని, 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చునని, పరిశ్రమలకు దాదాపు 20టిఎంసిల నీటిని వినియోగించవచ్చని అంచనా. రూ.80,112 కోట్ల అంచనా వ్యయంతో కూడిన ఈ ప్రాజెక్టును మూడు దశల్లో చేపట్టనున్నారు. మొదటి దశలో రూ.13,511 కోట్లతో 187 కిలోమీటర్ల మేర పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీలోకి ఎత్తిపోసి ఇందుకోసం కుడికాలువను 38,000 క్యూసెక్కుల స్థాయికి విస్తరించాలని, మార్గమధ్యంలో ఒక లిఫ్ట్ను ఏర్పాటు చేసి పదిసారంగాల ద్వారా రెండో దశలోరూ.28,360 కోట్ల అంచనా వ్యయంతో బొల్లా పల్లి రిజర్వాయరులోకి 150 టీఎంసీలు ఎత్తిపోయాలని, ఇందుకోసం కాలువను 24 వేల క్యూసెక్కుల సామర్థ్యంలో విస్తరించి ఆరు లిఫ్టులు ఏర్పాటు చేసి తరలించనున్నారు. మూడో దశలో రూ. 38,014 కోట్లతో బొల్లాపల్లి నుంచీ బనకచర్ల రెండు టీఎంసీల చొప్పున 300 టీఎంసీలు ఎత్తిపోసి మూడు లిఫ్టులతో 108.4 కిలోమీటర్ల మేర నీటిని తరలించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా సాగయ్యే పంటలకు కూడా సమృద్ధిగా నీటిని అందజేయవచ్చు. కృష్ణా గోదావరి నదులు కలిస్తే తెలుగు రాష్ట్రాలకి కాదు పొరుగు రాష్ట్రాలకు సైతం సాగునీరు, మంచినీరు అందించే సామర్థ్యం మనకు దక్కుతుంది. అలా సాధిస్తే జలహారతి సార్థకం అవుతుంది. తెలుగు రాష్ట్రాలకు నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోగల శక్తి సామర్థ్యాలు కూడా ఉన్నాయి. ఇటీవల వరదల్లో ఎన్ని లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలైందో చూశాం. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి ప్రాజెక్టులకు మళ్లిస్తే కరవు పారిపోతుంది. మన వ్యవసాయిక దేశం దశాబ్దాలుగా కలలు కంటున్న నదుల అనుసంధానమనే ఆదర్శాన్ని నిజం చేసిన అపర భగీరథుడు చంద్రబాబు. వర్షాధారంపై ఆధారపడి తల్లడిల్లుతున్న రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయానికి ఎంతో స్వాంతన ప్రసాదించగల నిర్ణాయక చొరవ ఇది. ఏటా వ్యవసాయ రంగాన్ని, అన్నదాతలను అనావృష్టి అతలాకుతలం చేస్తున్న దురవస్థ నుండి దూరం చేయాలంటే, ఆంధ్రప్రదేశను అభ్యుదయ పదంలో నడిపించాలి అంటే నదుల అనుసంధానం తప్ప మరో మార్గం లేదని గుర్తించిన సియం చంద్రబాబు అందుకు అనుగుణంగా అపర భగీరథుడు అవతారం ఎత్తారు. రాష్ట్రంలో వ్యవసాయమే జీవనాధారంగా 60 శాతం పైగా ఉన్న గ్రామీణ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే బృహత్తర లక్ష్యంతో అనుసంధానానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు.. రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్ది ప్రతి ఎకరానికి నీటి భద్రత కల్పించి రైతుకి ఆర్థిక భద్రత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. ఆ లక్ష్య సాధన కోసం సంక్లిష్టమైన ఆర్థిక ఇబ్బందుల్లోనూ సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి భారీ సాగునీటి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఈ భారీ నీటి ప్రాజెక్ట్ పూర్తి అయితే రైతుల జీవితాల్లో స్పష్టమైన మార్పు వస్తుంది. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా విస్తృతస్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలు, పరిశ్రమలకు మేలు జరగనుంది. పంటల దిగుబడి, ఆదాయంలో వృద్ధితో పాటు, రైతులు ప్రకృతి ఆధారిత సమస్యలను అధిగమించగలసమర్థతను పొందుతారు. పర్యావరణంతో సమతుల్యంగా వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఈ ప్రాజెక్టుల పాత్ర అపారమని చెప్పుకొనే రోజు త్వరలోనే వస్తున్నది అని ఆశిద్దాం. ●

## మహిళ ఆత్మహత్యాయత్నం



**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

ఎస్పీ కార్యాలయంలో జరిగిన ప్రజా గ్రీవెన్స్ వేదికలో ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఎలుకల మందు తాగి మహిళ ఆత్మహత్యాయత్నం చేసుకోవడంతో హుటాహుటిన చికిత్స నిమిత్తం ఆమెను ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు పోలీసులు తరలించారు. తన ఇంటి డాక్యుమెంట్స్‌ను సొంత సోదరులు లాక్కున్నారని త్రిపురాంతకం పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని తనకు న్యాయం చేయాలని ప్రాధేయపడింది.

## డైరీ ఆవిష్కరణ

**ఒంగోలు టౌన్, జనవరి 27, ప్రభాతవార్త**



ఎపి పవర్ ఎంప్లాయిస్ యూనియన్ జి-445(భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధం) నూతన సంవత్సర డైరీని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. సంఘ సభ్యులకు ఆయన శుభా కాంక్షలు తెలిపి పిఎం సూర్య ఘర్ ద్వారా సోలార్ ప్యానెల్ ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ టంగా సాంబశివ రావు, యూనియన్ నేతలు ప్రసాద్, దుర్గ, రమేష్, సురేష్, వెంకటేశ్వర్లు, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ ఎన్నిక

**ఒంగోలు టౌన్, జనవరి 27, ప్రభాతవార్త**

ఎఐవైఎఫ్ ప్రకాశం జిల్లా 16వ మహాసభలు అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఆర్ కరుణానిధి, ప్రధాన కార్యదర్శిగా పి ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాంబ ాబు, ఉపాధ్యక్షులుగా సుబ్బారావు, మనోజ్, సురేష్, పవన్, కోటయ్య, రామాంజనేయులు, కోశాధికారిగా వెంకటరమణ బాధ్యతలు స్వీకరించారు. నూతన కార్యవర్గాన్ని మాజీ జాతీయ కార్యదర్శి ఈశ్వరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్‌బాబు అభినందించారు. నిమ్జ్, దొనకొండ కారిడార్ సాకారం చేయాలని, మార్కాపురంలో పలకల పరిశ్రమను అభివృద్ధి చేయాలని, కొత్త పరిశ్రమల స్థాపనతో ఉపాధి చూపాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్‌లు కల్పించాలని, అమరావతిని ఫ్రీ జోన్‌గా ప్రకటించి స్థానిక యువతకు ఉద్యోగాలు చూపాలని మహాసభలలో ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు.

## జిల్లా కలెక్టర్ సమక్షంలో దత్తత స్వీకారం

**ఒంగోలు టౌన్, జనవరి 27, ప్రభాతవార్త**



శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న చిన్నారిని దత్తత తీసుకునేందుకు అమెరికాలో స్థిరపడ్డ అర్పన్ దేశాయ్, కుంతి దేశాయ్ దంపతులు దరఖాస్తు చేసుకున్నారు. ఆ మేరకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సమక్షంలో దత్తత స్వీకారం జరిగింది. కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి మోనా సుజన్, డిసిపిఓ దినేష్‌కుమార్ పాల్గొన్నారు.

## జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలి - ఐటిఓ స్వర్ణలత

**ఒంగోలు టౌన్, జనవరి 27, ప్రభాతవార్త**



దేశభక్తి గీతాల ద్వారా జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని ఆదాయ పన్ను శాఖ అధికారి కె స్వర్ణలత పేర్కొన్నారు. స్థానిక ఎకెవికెలో సంస్కార భారతి నిర్వహించిన దేశభక్తి గీతాల పోటీలలో విజేతలుగా నిలిచిన నారాయణ ఇ టెక్నో, జూపిటర్, డిపిఎస్, నిర్మల హైస్కూల్ బృందాలకు ఆమె బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంస్కార భారతి జిల్లా కన్వీనర్ పత్తి రంగమన్నార్, ఎకెవికె కళాశాల ఛైర్మన్ మండువ నాగేశ్వరరావు, కోటీస్ సూర్యనారాయణ, ప్ర.ర.సం.అధ్యక్షులు పివి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సర్క్యులర్ రద్దు చేయాల్సిందే - సిఐటియు డిమాండ్

**ఒంగోలు టౌన్, జనవరి 27, ప్రభాతవార్త**




వెలుగు విఓఎలకు కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి వెలుగు యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యోగుల మెడ మీద కత్తిలా సర్క్యులర్ ఉందని, విఓఎల మెర్జ్ నిలిపివేసి హెచ్ఆర్ పాలసి అమలు చేయాలన్నారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

## ఎమ్మెల్యే ఉగ్రను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ

**కనిగిరి, జనవరి 27, ప్రభాతవార్త**



కనిగిరి సబ్ డివిజన్‌కు నూతన డీఎస్పీగా నియమితులైన పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ సోమవారం పీసీపల్లి మండలం పాలేటి గంగ వద్ద ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగాకలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో సీఐ షేక్ ఖాజావలి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసిల్దార్ రవిబాబుకు కార్యాలయ సిబ్బంది ఘన సత్కారం

**అద్దంకి రూరల్, జనవరి 27, ప్రభాతవార్త**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదగా ఉత్తమ తహసీల్దారుగా ప్రశంసా పత్రం అందుకున్న సొంతమాగులూరు తహసిల్దార్ రవిబాబును సోమవారం కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యాలయ సిబ్బంది అన్ని గ్రామాల రెవిన్యూ అధికారులు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, డిప్యూటీ తాసిల్దార్ రాఘవరావు, వీఆర్వోల సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, సయ్యద్ కరీం అన్ని గ్రామాల వీఆర్వోలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి డోలాను సన్మానించిన పువ్వాడి, యారవ

**పామూరు, జనవరి 27, ప్రభాతవార్త**





రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిని పామూరు మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యువ పారిశ్రామిక వేత్త, కనిగిరి నియోజకవర్గ టీడీపీ నాయకులు యారవ శ్రీనివాసులు, మైనార్టీ విభాగం అధ్యక్షులు సయ్యద్ అమీర్‌బాబులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల సందర్భంగా నియోజకవర్గంలోని పీసీపల్లి, కనిగిరి మండలానికి విచ్చేసిన మంత్రి డోలాతో పాటు ఎమ్మెల్యేతో పాటు మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిని కలిసి వారు ఘనంగా సత్కరించి పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు. పామూరు మండలం వెనుకబడినందున మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఎస్సీ హాస్టల్స్‌ల్లో గల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. పామూరు మండలంలో ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషితో ప్రతి పల్లెసీమలు సీసీ రహదారులు కళకళలాడుతున్నాయన్నారు. జనాభా పరంగా ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్న పామూరు మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించి ఆయా ప్రాంతాల అభివృద్ధికి చొరవ చూపాలని మంత్రిని కోరారు. అందుకు మంత్రి స్పందిస్తూ శాసనసభ్యులు ఉగ్ర ఎప్పుడు కలిసిన నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చిస్తారని, ముఖ్యంగా పామూరు మండలం తననెంతో ఆదరించినందువలన మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని తనతో పాటు ఆయా శాఖల మంత్రులతో అనునిత్యం సంప్రదింపులు జరుపుతుంటారని ఆయన తెలిపారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## వాహన నిబంధనలపై అవగాహన ర్యాలీ

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



రహదారి భద్రత 2025 మాసవి సందర్భంగా సోమవారం నాలుగు గంటలకు కలెక్టర్ ఆఫీస్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు కలెక్టర్ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ, ఫోర్ వీలర్ ర్యాలీని నిర్వహించారు. ఇందులో స్టూడెంట్స్ డీలర్స్ 300 పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ గోరంకి గోపాలకృష్ణ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిటిసి సుశీల, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్‌ప్రభాకర్, రామచంద్రరావు, భానుప్రకాష్ ధర్మేంద్ర ఏవో సుధాకర్, శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేనకు జవసత్వాలు అందేనా..?

- *2029లో పోటీకి ఇప్పట్నుంచే ప్రణాళిక*
- *ఫిబ్రవరి 5న జిల్లా నుండి జనసేనలో చేరికలు*

**ఒంగోలు, ప్రభాతవార్త**

ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉన్నప్పటికి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో తన ఉనికిని చాటుకునే ప్రయత్నాలకు జనసేన పార్టీ నాయకత్వం ఇప్పుడిప్పుడే అడుగులు ముందుకేస్తున్నట్లు కనపడుతుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీకి ఓటు బ్యాంకు గణనీయంగా ఉందని చెప్పవచ్చు. కానీ కార్యకర్తల్లో భరోసా నింపి జిల్లా జనసేన పార్టీలో జవసత్వాలు నింపగలిగే నాయకత్వంలేమి మాత్రం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది. ఈ నాయకత్వం లేని కారణంగానే 2024 ఎన్నికల్లో ప్రకాశం జిల్లా నుంచి జనసేనకు ఎటువంటి ప్రాధాన్యం లేకుండా పోయిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దర్శి, చీరాలలో ఏదొక సీటు ఇస్తారని నమ్మకంతో ఉన్న ఆఖరికి రెండు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే రంగంలో నిలిచి జిల్లాలో ఏ ఒక్క స్థానం నుంచి పోటీ చేయలేదు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం 12 అసెంబ్లీ స్థానాలకు గాను దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గం మినహా మిగతా అన్ని చోట్ల కూటమి అభ్యర్థులు విజయబావుట ఎగుర వేశారు. మరి ముఖ్యంగా పశ్చిమ ప్రకాశం ప్రాంతంలోనూ కూటమి అభ్యర్థులు విజయం వెనుక జనసేన మద్దతు ఉందనేది నిర్వివాదాంశం. గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు గెలవడానికి ముఖ్య కారణాల్లో ఒకటిగా జనసేన ఓట్లు పూర్తిగా టీడీపీ అభ్యర్థులకు పడటం ఒకటనే చెప్పవచ్చు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన ఆయా నియోజకవర్గాల్లో టీడీపీ గెలుపుకు జనసేన ఓట్లు కలవడమే కారణం. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఒంగోలు, చీరాల, పర్చూరు, దర్శి, కందుకూరు, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాల్లోనూ జనసేనకు గణనీయమైన సంఖ్యలో ఓటర్లు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు. అయితే జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ పార్టీ సానుభూతి పరులందరిని ఒక తాటికిందకు తీసుకు వచ్చే సమర్థవంతమైన నాయకత్వం లేని లోటు ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది. ప్రస్తుతం పార్టీకి వస్తాయి, పదవుల్లో ఉన్న నాయకులు ఉన్నప్పటికి వారి వల్ల పార్టీకి పెద్దగా వనకూరిన ప్రయోజనం అంటూ ఏమిలేదనే చెప్పాలి. కొందరు తమతమ ప్రాంతాలకే పరిమితం కావడం, జిల్లా స్థాయిలో అందరూ సమన్వయంగా ముందుకు సాగే పరిస్థితులు ఇప్పటి వరకు కనిపించలేదు. ఈ కారణం గానే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒక నియోజకవర్గంలోనూ జనసేన పోటీలో నిలువలేకపోయిందనే వేదన ఆ పార్టీ కార్యకర్తల్లో నెలకొంది. ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో ఎలాగైనా తమ ఉనికిని చాటుకోవాలనే ప్రయత్నంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వ్యూహరచనలో నిమగ్నమైనట్లు సమాచారం. పార్టీలోని ఇతర సీనియర్ సహచరులకు ఇప్పటికే దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.



### బాలినేనికి నాయకత్వ పగ్గాలు..?ః

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో జనసేనను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా కొద్ది నెలల కిందట ఆ పార్టీలో చేరిన మాజీ మంత్రి, జిల్లాలో సీనియర్ రాజకీయ వేత్త అయిన బాలినేని శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించే యోచనలో పార్టీ అధినాయకత్వం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. తాను పార్టీలో చేరినప్పటికి ఎటువంటి బాధ్యతలు అప్పగించకపోవడంతో పాటు ఎప్పట్నుండో జనసేనలో ఉన్న జిల్లా నేతలను గౌరవించాలనే ఉద్దేశంతో బాలినేని ఇప్పటి వరకు జనసేన తరుపున ఎటువంటి పార్టీ కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన అభిమానులు స్పష్టం చేస్తున్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి కేవలం ఒంగోలు పట్టణానికి పరిమితం కాకుండా ఉమ్మడి జిల్లా ప్రకాశం వ్యాప్తంగా తమకంటూ ప్రత్యేక వర్గాన్ని కలిగి ఉంటూ తాను ఏ పార్టీలో ఉంటో ఆ పార్టీ అభ్యర్థుల విజయానికి నిర్వీర్యంగా కృషి చేసి సత్ఫలితాలు సాధించిన రాజకీయ వేత్తగా పేరొంది. బాలినేని వెంట పలువురు అనుచరులు, కార్యకర్తలు, ఇతర పార్టీలకు చెందిన నాయకులు జనసేనలో చేరేందుకు సిద్ధమయ్యారు. తాను హైదరాబాద్‌లో ఉన్నప్పటికి జిల్లా వ్యాప్తంగా ఉన్న తన అభిమానులకు అనుచర నాయకగణానికి నిత్యం అందుబాటులో ఉంటూ తన వెంట నడవాలని అనుకునే వారి రాజకీయ భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ వారందరిని త్వరలో జనసేనలోకి చేర్చేందుకు బాలినేని తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 5వ తేదీ విజయవాడ నగరంలో ఓ ప్రత్యేక కార్యక్రమంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జిల్లాకు చెందిన పలువురు పార్టీ నాయకులు బాలినేని ఆధ్వర్యంలో జనసేనలో చేరబోతున్నారు. అయితే గతంలో వైఎస్సార్‌సీపీకి సంబంధించి నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, కడప జిల్లాల ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించిన బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయ అనుభవాన్ని అనుభవించుకుని ఉమ్మడి ప్రకాశంతో పాటు ఉమ్మడి నెల్లూరు, ఉమ్మడి చిత్తూరు, ఉమ్మడి కడప జిల్లాల్లో కూడా పార్టీని బలపరిచేందుకు జనసేన అధినాయకత్వం ఆలోచన చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. బాలినేనికి త్వరలో రీజనల్ స్థాయి బాధ్యతలు అప్పగించే ఆలోచనలో జనసేన రాష్ట్ర నాయకత్వం ఉన్నట్లు ఆయన అనుచరులు స్పష్టం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ కూడా జనసేన పార్టీ ప్లీనరి సమావేశాల్లోపు మార్చి నుండి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బలోపేత కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రూట్‌మ్యాప్ సిద్ధచేసుకున్న తరుణంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో జనసేనకు జవసత్వాలు నాయకత్వం త్వరలోనే అందుబాటులోకి వస్తుందని, 2029ఎన్నికల్లోనైనా తమ పార్టీ పోటీలో నిలుస్తుందని జనసేన కార్యకర్తలు ధీమాగా ఉన్నారు.

## చిన్న పిల్లలకు భరోసాగా ఆర్‌బీఎస్‌కే: కలెక్టర్

**ఒంగోలు, ప్రభాతవార్త**



చిన్న గుండెకు చేయూత చిన్న పిల్లలకు భరోసాగా ఆర్‌బీఎస్‌కే, బంగారు బాల్యం కార్పొరేట్ ఆసుపత్రుల ద్వారా చికిత్సకు చర్యలు స్క్రీనింగ్ పక్రియను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ స్క్రీనింగ్‌కు హాజరైన 60 మంది- 9 మందికి చికిత్స అవసరం అని గుర్తించిన అపోలో వైద్యులు నిరంతరం ఈ పక్రియ కొనసాగుతుంది. జీజీ హెచ్ ఆవరణలో బాల భవిత కేంద్రంలో జరుగుతున్న గుండె జబ్బుల(పుట్టుకతో) స్క్రీనింగ్ క్యాంపును ఆమె పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా స్క్రీనింగ్ చేయబడ్డ వారి కోసం ఈ క్యాంప్స్ నిర్వహిస్తున్నామని, ఈ రోజు 60 మందికి స్క్రీనింగ్ చేస్తున్నామని, వీరిలో తొమ్మిది మందికి చికిత్స అవసరం అని అపోలో వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తొలి దశలో జబ్బును గుర్తించి మీరు స్క్రీనింగ్ కోసం ముందు వచ్చారని అన్నారు. చిన్న పిల్లల గుండె జబ్బు చికిత్స నిమిత్తం చెన్నై అపోల్లో వారితో ఒప్పందం జరిగిందని, వారి వైద్యుల పర్యవేక్షణలో ప్రస్తుతం స్క్రీనింగ్ జరుగుతుందని తెలిపారు. స్క్రీనింగ్ అనంతరం వారికి అవసరమైన చికిత్స అపోలో వారు అందిస్తారని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి గ్రామాల్లో వైద్య సిబ్బందికి మీ పిల్లల సమస్యలు తెలియజేస్తే వారు స్క్రీనింగ్ కోసం పంపిస్తారని తెలిపారు. స్క్రీనింగ్, చికిత్స కోసం వచ్చే వారికి ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. బంగారు బాల్యంలో భాగంగా ఈ స్క్రీనింగ్‌కి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు ముందుకు రావాలని ఎంత ఖర్చు అయినా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం, బంగారు బాల్యం ప్రోగ్రామ్స్ ద్వారా చిన్న పిల్లలకు(4డీఎస్) పుట్టుకతో వచ్చే లోపాలు, ఎదుగుదలలో లోపం లాంటి(32 రకాల వ్యాధులు లేదా రుగ్మతలు) వాటికి ఉచితంగా స్క్రీనింగ్ చేసి ఎంత ఖర్చు అయినా చికిత్స చేస్తామని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, డీఐసీ నోడల్ అధికారి డాక్టర్ భగీరధి, జీజీహెచ్ ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.కిరణ్ కుమార్, సీఎస్ఆర్ఎంఒ డాక్టర్ మాధవీలత, అపోలో హాస్పిటల్ కార్డియాలజిస్టు డాక్టర్ అరుణ్ విజయ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రీతమ్, పీడియాట్రిషన్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగంలో ఏపీని మొదటి స్థానంలో నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

**కనిగిరి, ప్రభాతవార్త**



విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి వెల్లడించారు. సోమవారం కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.499.89 లక్షల వ్యయంతో అదనపు గదుల నిర్మాణ పనులకు మంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యా సంస్థను ఆధునీకరించి, విద్యార్థులు ఉన్నత స్థానాలను చేరేలా చొరవ చూపుతామన్నారు. వసతి గృహాల ఏర్పాటుకు హామీ కళాశాలలో వసతి గృహాల ఏర్పాటుపై విద్యార్థులు వినతిపత్రం అందించగా మంత్రి స్వామి దీనిపై సానుకూలంగా స్పందించారు. వసతి గృహాల ఏర్పాటుకు అవసరమైన నిధులు కేటాయించి విద్యార్థులకు తగిన సదుపాయాలు అందిస్తామన్నారు. డిగ్రీ కళాశాలలో మొక్కల్ని నాటి పర్యా వరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. కనిగిరి మండలం కంచర్ల వారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి డోలా బాలవీరాంజ నేయస్వామి, ఎమ్మెల్యే ఉగ్ర పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, టీడీపీ నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మినేని శ్రీనివాసరెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మినేని వెంకటరెడ్డి, తమ్మినేని సురేంద్రరెడ్డి, బజాజ్ ఓబుల్‌రెడ్డి, కొబ్బరి బోండాల సుబ్బారావు, గంగవరపు నాగిరెడ్డి, ఐవీ నారాయణ, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, ముచ్చుమురి చెంచిరెడ్డి, నరసయ్య నాయుడు, చిరంజీవి, రాచమల్ల శ్రీనివాస్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ జే.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు

- *విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇబ్బంది లేకుండా మంత్రి గొట్టిపాటి చర్యలు..*
- *రోటరీ క్లబ్ నెదర్లాండ్స్ సాయంతో 6,7,8,9 తరగతుల వారికి త్వరలోనే మరో 10వేల సైకిళ్లను పంపిణీకి ప్రణాళిక*

**అద్దంకి, జనవరి 27, ప్రభాతవార్త**

అద్దంకి నియోజకవర్గంలో అద్దంకిలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులను చదువుల వైపు ప్రోత్సహించేలా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరో కీలక ముందడుగు వేశారు. సుదూర ప్రాంతాల నుంచి చదువుకునేందుకు అద్దంకి పట్టణానికి వస్తున్న పేద విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. విద్యార్థినులు ఎటువంటి ఇబ్బందీ లేకుండా తమ చదువులు కొనసాగించాలని విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆకాంక్షించారు. అద్దంకి ప్రభుత్వ పాఠశాలకు చెందిన 8,9 తరగతుల బాలికలకు సోమవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉచితంగా సైకిళ్ళను పంపిణీ చేశారు. సొంత నిధులు, నెదర్లాండ్స్ రోటరీ క్లబ్‌తో పాటు కొందరు దాతల సహాయంతో విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. విద్యార్థినులకు సైకిళ్లను అందజేసిన అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడ మిగిలిన వారితో చదువులో పోటీ పడాలని అభిలాషించారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రకాశం జిల్లాలో ఎక్కువమంది పేదలు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేస్తుంటారని వెల్లడించారు. అటువంటి వారు స్కూల్‌కు రావాలన్నా సరైనా రవాణా సదుపాయాలు లేక ఇబ్బందులు పడతున్నారన్నారు. రవాణా సదుపాయం లేక చదువులు ఆగకూడదన్నా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి నియోజకవర్గ పరిధిలో వున్న సుమారు 40 ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సైకిళ్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. మంత్రి గొట్టిపాటి ఔదార్యానికి విద్యార్థులు తమ కరతాళధ్వనులతో హర్షం వ్యక్తంచేశారు.




### రూ. 5కోట్ల వ్యయంతో ఏడాదిలో 10వేల సైకిళ్ల పంపిణీ...

ప్రస్తుతం 8,9 తరగతుల బాలికలకు సైకిళ్ల ఇచ్చామని తెలిపిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇక్కడకు వచ్చిన తరువాత 6,7 తరగతుల విద్యార్థినులకు సైకిళ్ల అవసరాన్ని గుర్తించి వారికి కూడ 20 రోజుల్లో అందజేస్తామని హామీ ఇచ్చారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సుమారు 10వేల సైకిళ్ల అవసరమని గుర్తించి వాటిని కూడ ఏడాదిలో అందజేస్తామని ప్రకటించారు. రోటరీ క్లబ్ నెదర్లాండ్స్ వారి సహాయం, దాతల సహకారంతో పాటు సొంత నిధులతో నియోజక వర్గ బాలికలందరికీ సైకిళ్లను సమకూర్చుతామని ఆయన హామీ ఇచ్చారు. అందరికీ సైకిళ్ళు అందజేయడానికి సుమారు రూ.5కోట్లకు పైగా వ్యయం అవుతుందని సంవత్సరంలోపు అందరికీ సైకిళ్లను అందజేస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అదే విధంగా అద్దంకి ప్రభుత్వ పాఠశాలలో మరో 5వ తరగతి గదులు కావాలని పాఠశాల యాజమాన్యం కోరారని, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తరగతుల నిర్వహణకు మరో 5గదులను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ డైరెక్టర్ జాస్తి రంగరావు, రోటరీ క్లబ్ నెదర్లాండ్స్ ప్రతినిధులు లియో జ్వాగ్ మేకర్, కిస్‌వాన్డెన్, బెర్గ్, కోస్ వెస్సర్‌తోపాటు వివిధ శాఖల అధికారులు, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

- చిట్యాల వెలుగొండారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ చిట్యాల విజయభాస్కర్‌రెడ్డి



**హనుమంతునిపాడు, జనవరి 27, ప్రభాతవార్త**
వచ్చే మార్చిలో జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు గాను మండలంలోని దొడ్డి చింతల, తురకపల్లి, ముప్పళ్లపాడు, నందనవనం గ్రామాల్లోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు డీసీఈబీ స్టడీ మెటీరియల్‌ను కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో చిట్యాల వెలుగొండారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ చిట్యాల విజయభాస్కర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారులు గుర్రం పెద్దిరాజు, రమణయ్యలు పాల్గొని వారు మాట్లాడుతూ చిట్యాల విజయభాస్కర్‌రెడ్డి చేస్తున్న స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం విద్యార్థులకు మరింతగా ఉపయోగపడుతుందని, ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. విద్యాదానం లాంటి మహోన్నత కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఈ ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. తదుపరి వైసీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విజయ భాస్కర్‌రెడ్డి తన తాతగారు పేరుతో ట్రస్టు నెలకొల్పి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. వెలుగొండారెడ్డి కూడా ఉపాధ్యాయునిగా, రాజకీయ వేత్తగా మండల ప్రజలకి ఎంతో సుపరిచితులని మండలానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. అలాగే అన్ని ధానాలకన్నా విద్యాధానం గొప్పదని, రానున్న పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని సమయం తక్కువగా ఉన్నందున విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు పొందాలని సూచించారు. అనంతరం ట్రస్టు చైర్మన్ చిట్యాల విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సొంత మండల విద్యార్థులకు తోడ్పడటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. అలానే ప్రతి పాఠశాలలో పరీక్ష ఫలితాలలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.5వేలు నగదు అదేవిధంగా రెండో ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.3వేల నగదు బహుమతిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. కావున విద్యార్థులు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని మెరుగైన ఫలితాలను సాధించి భవిష్యత్తులో ప్రయోజకులు కాగలరని ఆకాంక్షించారు. అదే విధంగా మండలంలో టాప్ ర్యాంకు విద్యార్థికి అలాగే తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఫీజు ట్రస్టు తరుపున చెల్లిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ట్రస్టు చైర్మన్ చిట్యాల విజయభాస్కర్‌రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు, దాసరిపల్లి సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, ఎస్సీ సెల్ గురు ప్రసాద్, నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, నియోజకవర్గ బూత్ కమిటీ వింగ్ అధ్యక్షులు కస్తాల బాలాజీ, హాజీపురం గ్రామ కన్వీనర్ చిట్టెల నాగార్జునరెడ్డి, దొడ్డి చింతల వైసీపీ ఇన్‌ఛార్జ్ కోటపాటి మోహన్‌రెడ్డి, హాజీపురం వైస్ సర్పంచ్ ఏరువా వెంకటరెడ్డి, యమహా వెంకీ, కొండారెడ్డిపల్లి, ఎంపీటీసీ రాజు, సర్పంచ్ చిన్న, రమణారెడ్డి, వెంకటకాశయ్య, కే.నారాయణ, వెంకటస్వామిరెడ్డి, వెలుగొండయ్య, తిరుపతిరెడ్డి, కమల్, గోపి, బాలసుబ్రహ్మణ్యం, మౌలాలి తదితర నాయకులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్‌ను సన్మానించిన సిఐ, ఎస్సై




**కొండపి, జనవరి 27, ప్రభాతవార్త**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొండపి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ అయిన కె కోటేశ్వరరావు ఉత్తమ హెడ్ కానిస్టేబుల్ అవార్డును ఆదివారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు అందుకున్న హెడ్ కానిస్టేబుల్‌ని సోమవారం సిఐ కార్యాలయంలో కొండపి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి సోమశేఖర్, ఎస్సై ప్రేమ్ కుమార్, కొండపి పోలీస్ స్టేషన్ సిబ్బంది దుశ్శాలువాతో, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ సోమశేఖర్ మాట్లాడుతూ కోటేశ్వరరావు వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసే వ్యక్తి అని కొనియాడారు.

# కుక్కల బెడదతో భయబ్రాంతులకు గురవుతున్న పట్టణ ప్రజలు



**గిద్దలూరు రూరల్, జనవరి 27, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలో మొన్నటి వరకు కోతుల బెడద ఎక్కువగా ఉండగా నగర పంచాయితీ అధికారులు కోతులను పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలి వేయడంతో కోతుల బెడద తొలగిందని హర్షం వ్యక్తం చేసే లోపులోనే కుక్కల బెడదతో భయభ్రాంతులకు గురికావాల్సి వస్తుందని పట్టణ ప్రజలు తెలుపుతున్నారు. పట్టణంలోని వీధులలో చెప్పుల శబ్దం వింటే చాలు కుక్కలు పాదాచారులపై విరుచుకుపడుతున్నాయి. ఇతర గ్రామాలకు వెళ్ళి రాత్రి వేళల్లో ఇళ్లకు చేరాలంటే ప్రజలు వీధుల్లో గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కలను చూసి తీవ్ర భయానికి గురవుతున్నారు. చిన్నపిల్లలు బయట వీధిలో ఆడుకుంటూ ఉంటే వారిపై కూడా కుక్కలు విచ్చలవిడిగా దాడి చేసి గాయపరుస్తున్నాయి. నగర పంచాయితీ అధికారులు కుక్కల బెడద నుండి తమను కాపాడాలని పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు.

# ప్రజలకు కృతజ్ఞతాభివందనాలు - ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, జనవరి 27, ప్రభాతవార్త**
పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలుగు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి పుట్టిన రోజు వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ వేడుకల నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరికి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సోషల్ మీడియా వేదికగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే బర్త్ డే వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు కూటమి కేడర్ ఎన్నడూ లేని రీతిలో సేవా కార్యక్రమాలను విస్తృతం చేశారు. అలాగే ఎమ్మెల్యే ఏలూరి తన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వారు కేకులు, పుష్పగుచ్ఛాలు పూలమాలలు శాలువాలు తీసుకురావద్దని వాటి స్థానంలో విద్యార్థులకు అంగన్వాడీ కేంద్రాలలో పుస్తకాలు, పెన్నులు ఇవ్వాలని వాటి ఫొటోలు తనకు షేర్ చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పిలుపు మేరకు ప్రజలు నాయకులు అధికారులు పుష్పగుచ్ఛాలు కేక్‌ల స్థానంలో నోటు పుస్తకాలు పెన్నులు అందించి అభిమాన నాయకుడి నిర్ణయాన్ని స్వాగతించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతన విధానానికి శ్రీకారం చుట్టిన తనకు మద్దతుగా నిలిచి అభిమానం చేయడం వల్ల సంతోషం వ్యక్తం చేశారు. తన జన్మదిన వేడుకలు పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు ఎమ్మెల్యేలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తన జన్మదిన వేడుకల్లో పాల్గొని మెడికల్ క్యాంపులు కంటి వైద్య శిబిరం, దివ్యాంగుల సేవా కార్యక్రమాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పర్చూరు నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువలేనన్నారు. ఎన్టీఆర్ ఆశీస్సులు చంద్రబాబు స్ఫూర్తితో ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందజేస్తామన్నారు.

# ప్రత్యేక శిబిరానికి 125 మంది హాజరు





**కొండపి, జనవరి 27 ప్రభాతవార్త**
కొండపిలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన దివ్యాంగులు, వయోవృద్ధులు, వివిధ రకమైన ఉపకరణ పరికరాల అవసరార్థం ఏర్పాటు చేసిన శిబిరానికి 120 మందికి పైగా హాజరయ్యారని దివ్యాంగుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు జి అర్చన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దివ్యాంగులు, వయో వృద్ధులకు అవసరమైన ఉపకరణ పరికరాల గుర్తింపు శిబిరాన్ని నిర్వహించామని ఆమె తెలిపారు. కొండపి నియోజకవర్గంలో రెండు శిబిరాలు ఏర్పాటు చేశామని, ఒకటి కొండపిలో, మరొకటి సింగరాయకొండలో అని అన్నారు. కొండపిలో నిర్వహించిన శిబిరానికి పొన్నలూరు, కొండపి, మర్రిపూడి మండలాలకు సంబంధించిన వారు హాజరయ్యారని అన్నారు. మంగళవారం సింగరాయకొండలో జిల్లా పరిషత్ బాలుర ప్రాథమిక పాఠశాలలో ఇదే శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జరుగుతుందని, టంగుటూరు, సింగరాయకొండ మండలాల వారు హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఏర్పాటు చేసిన క్యాంపుకు హాజరు కానివారు ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు ఏ రామకృష్ణ, విద్యాశాఖ అధికారి రామారావు, ఐఆర్ కోఆర్డినేటర్, పంచాయితీ సెక్రటరీ, సిబ్బంది, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలకు ప్రింటర్ బహుకరణ



**తాళ్లూరు, జనవరి 27, ప్రభాతవార్త**
మండలంలోని తూర్పు గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన షేక్ జాన్‌బా కుమారుడు జాతీయ అవార్డుగ్రహీత షేక్‌మస్తాన్ వలీ ప్రింటర్, రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రింటర్‌ను ప్రధానోపాధ్యాయు రాలు అరుణ కుమారికి అందజేశారు. ఈ సందర్భంగా దాతను పాఠశాల తరుపున ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓను మర్యాదపూర్వకంగా కలిసిన సచివాలయ సిబ్బంది



**తాళ్లూరు, జనవరి 27, ప్రభాతవార్త**
నూతన ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన దారా హనుమంతరావును సచివాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. పలుసమస్యలు ఎంపీడీఓ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కోట చిన్న ఆదాం, నేలటూరి రాజా, కాంద్ర వెంకట్రావు, తెల్ల మేకల శ్రీను, రవీంద్ర, రవి, నర్సా రెడ్డి పాల్గొన్నారు.

# విద్యుత్ పరివర్తకం పగలగొట్టి రాగి తీగ చోరీ

- వరుస చోరీలతో రైతులు, బెంబేలు



**కొనకనమిట్ల, జనవరి 27, ప్రభాతవార్త**
మండలంలోని కొత్తపల్లిలో గొలమారి కొండారెడ్డి పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు పగలగొట్టిపాటి ఉన్న రాగి తీగను తెలియని దొంగలు అపహరించుకు వెళ్లాడు. కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు గొలమారి కొండారెడ్డి చెందిన పంట పొలంలో వేలాది రూపాయలు విలువ చేసే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను పగలగొట్టి అందులో ఉన్న రాగి తీగ ఆయిల్‌ను దొంగలు తీసుకెళ్లారని రైతు లబోదిబోమంటున్నారు. సోమవారం పంట పొలానికి నీరు పెట్టేందుకు పొలాలకు వెళ్లి చూడగా దిమ్మెల మీద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను కింద పడవేసి పగలగొట్టి అందులో వారికి ఉపయోగపడే సామాన్లను, రాగి తీగను తీసుకొని మిగతా వాటిని అక్కడే చల్లాచెదురుగా పడవేసి వెళ్లారని రైతు కొండారెడ్డి వాపోయారు. ఒక వైపు అతివృష్టి మరో వైపు అనావృష్టితో ఇబ్బందులు పడుతున్నామని, సాగు చేసిన పంటలను రక్షించుకునేందుకు అప్పులు చేసి బోర్లు వేసుకొని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేసుకొని పంటలకు నీరు పెట్టుకుంటున్న తరుణంలో దారుణం జరిగిందన్నారు. దొంగలు అపహరించుకుపోవడం వల్ల మరింత అప్పుల్లో కూరుకుపోతామని లబోదిబోమంటున్నారు. ఈ సంఘటనపై విద్యుత్ శాఖ సిబ్బందికి, పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత నెలలో కొనకనమిట్ల గ్రామానికి చెందిన ఇరువురి రైతులకు సంబంధించిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను, గొట్లగట్టులో ఓ రైతు పొలంలో దొంగలు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లు పగలగొట్టి రాగి తీగలను అపహరించుకుపోయారు. ఇప్పటికి ఆ దొంగలను పట్టుకున్న దాఖలాలు లేవు. వరుసగా ఈ సంఘటనలు జరుగుతుండటంతో రైతులు భయాందోళన చెందుతున్నారు.

# కురిచేడులో పట్టపగలే చోరీ

**కురిచేడు, జనవరి 27, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన కురిచేడులో ఓ ఉపాధ్యాయుడి ఇంట్లో సోమవారం నాడు పట్టపగలే తెలిసిన వివరాల మేరకు మండలంలోని పెద్దవరంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు హనుమంతరావు కురిచేడు బాలికల ఉన్నత పాఠశాలకు పడమర వైపుగా ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. అయితే సోమవారం ఉదయం యధావిధిగా భార్యభర్తలు ఇరువురు డ్యూటీలకు వెళ్లారు. ఇదే అదునుగా భావించిన అఘంతకులు తాళాన్ని పగలగొట్టి ఇంట్లో గల పది సవర్ల బంగారాన్ని దొంగిలించినట్లు బాధితుడు తెలుపుతున్నాడు. విషయం తెలుసుకున్న కురిచేడు ఎస్సై శివ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఒంగోలు నుండి క్లూస్ టీమ్ వచ్చి ఆధారాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

# ఎస్ఎంఎల్‌జే కళాశాలలో మొదలైన ఉచిత మధ్యాహ్న భోజనం పథకం






**చీరాల, జనవరి 27, ప్రభాతవార్త**
చీరాల పట్టణానికి నడిబొడ్డున ఉన్న విద్య బండగారం సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ చదివే విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు అధ్యక్షత వహించగా కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యా సాగరరావు కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి పుష్పరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చి సంఘ కాపరి పిల్లి దేవదాసు విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి బైబిల్ వాక్య పఠనం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రేమ నర్సింగ్ హోమ్ అధినేత ప్రముఖ వైద్యులు డాక్టర్ ఐ.బాబురావు విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఐ.బాబురావు మాట్లాడుతూ సెయింట్ మార్క్స్ జూనియర్ కళాశాలలో ఎక్కువ శాతం పేద మధ్య తరగతి కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులు ఉంటారని అటువంటి వారికి చేయూతనందించడానికి తాము గత కొన్ని సంవత్సరాలుగా ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని అన్నారు. ఇక్కడ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం కూడా కార్పొరేట్ కళాశాలకు ధీటుగా పోటీపడుతూ చదవడం విశేషం అన్నారు. మార్చిలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలలో కూడా విద్యార్థులు ఎక్కువ శాతం విజయం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జయశీలరావు పుష్పరాజులు మాట్లాడుతూ శ్యామ్ సుధాకర్, సుదీప్తి దంపతులు(దుబాయ్) వారి తల్లిదండ్రులైన పాల్ ప్రసాద్ విశ్రాంతమ్మల జ్ఞాపకార్థం గత పది సంవత్సరాల నుండి కొంత ఆర్థిక సహాయాన్ని అందించడం వారి సేవ దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మరి కొందరు దాతలు కూడా ముందుకు వచ్చి విద్యార్థినీ, విద్యార్థులకు సహాయ సహకారాలు అందజేయడం శుభసూచకం అన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఆర్‌సీ చీరాల ఏరియా కోఆర్డినేటర్ వి.భగవాన్ దాస్, సీఐటీయు నాయకులు ఎన్.బాబురావు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణపై అవగాహన





**చీరాల, జనవరి 27, ప్రభాతవార్త**
ఇటీవల జాతీయ రహదారి 216 పై తరచుగా జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు మండలంలోని పలు జంక్షన్ల వద్ద రేడియం స్టిక్కర్లు అంటించిన ఇసుక నింపిన డ్రమ్ములను ఏర్పాటు చేయడం జరిగిందని చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మహమ్మద్ మొయిన్ ఉత్తర్వులతో వేటపాలెం ఎస్సై ఎం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వేటపాలెం, చల్లారెడ్డిపాలెం, అక్కయ్యపాలెం జంక్షన్ల వద్ద ఇసుక నింపిన డ్రమ్స్‌ను, ప్రమాద హెచ్చరికల ట్రాఫిక్ రూల్స్ సంబంధిత బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రేడియం స్టిక్కర్ డ్రమ్ముల వల్ల వాహనదారులు మితిమీరిన వేగాన్ని తగ్గించుకుని ప్రమాదాలు జరగకుండా ఉండే అవకాశం ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వాహనదారులు, స్థానికులు దీనికి భిన్నంగా అభిప్రాయ పడుతున్నారు. హైవేలో ఈ డబ్బాలు బోర్డులు పెట్టడం వల్లనే యాక్సిడెంట్లు అధికంగా అవుతున్నాయని నాలుగు రోడ్ల కూడలి వద్ద ఫ్లెక్సీ బోర్డులు రోడ్డు మార్జిన్‌లో ఏర్పాటు చేసిన చిల్లర కొట్లు టీ షాపులో వీటికి వచ్చే వాహనదారులు రోడ్డు మార్జిన్లో వాహనాలు నిలపటం వలన వీటి వల్లనే అధికంగా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

# మా భూమి ఆక్రమించి చంపుతామని బెదిరిస్తున్నారు

- కలెక్టర్, ఎస్పీలకు బాధితుల మొర
- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్పందించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



**చీరాల రూరల్, జనవరి 27, ప్రభాతవార్త**
మా భూమిని ఆక్రమించి మా మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు పెడతామని బెదిరిస్తూ దాడి చేసి కొట్టడమే కాకుండా చంపుతామని బెదిరిస్తున్నారని చీరాల మండల ఈపురుపాలెం గ్రామానికి చెందిన పరిశా మురళీ ప్రసాద్, పరిశా రాధా దంపతులు సోమవారం కలెక్టర్ ఎస్పీ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలకు మొరపెట్టుకున్నారు. మా మేనమామ వద్ద కొనుగోలు చేసిన వ్యవసాయ భూమి ఈపురుపాలెం రెవెన్యూ గ్రామ సర్వే నెంబర్ 186/4 నందలి ఎ 1.00 వ్యవసాయ భూమిని 1997లో అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ భూమి పరిసరాల నుండి వాడరేవు- పిడుగురాళ్ళ జాతీయ రహదారి నిర్మాణం పనులు ప్రారంభమైన నేపథ్యంలో ఇక్కడ భూములు ధరలు మూడు రెట్లు పెరిగడంతో మాజీ కౌన్సిలర్లు శీలంశ్యామ్, పంచుమర్తి సాయిబాబా మానమేమ చంద్రశేఖర్ వద్ద కొనుగోలు చేసిన వేరే భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్‌ని అడ్డుపెట్టుకుని దౌర్జన్యంగా ఆక్రమించి దాడి చేసి గాయపరిచారని బాధితుడు మురళీప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. మా భూమి ఆక్రమించి అక్రమంగా షెడ్లు నిర్మాణం చేపట్టి భూమిచుట్టూ ఇనుప కంచలు ఏర్పాటు చేసిన, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు పెడుతున్నామని మమ్మల్ని మానసికంగా వేదింపులకు గురి చేసిన పరిస్థితులలో నా భర్త మురళీ ప్రసాద్‌కు హార్ట్ స్ట్రోక్ రావడం వలన బైపాస్ సర్జరీ చేయవలసి వచ్చిందని కలెక్టర్, ఎస్పీల దగ్గర బాధితుడు ప్రసాద్ భార్య రాధ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల చెంతన చేరి ప్రజలను వేదించి కులం పేరుతో సామాన్యులను బెదిరించి అక్రమ కేసులు బనాయించి ప్రజల ఆస్తులను లూటీ చేసి వేదింపులకు గురి చేసే నేర చరిత్ర కలిగి రౌడీ షీటర్ అయిన శీలం శ్యామ్, పంచుమర్తి సాయిబాబాలు కిరాయి రౌడీ మూకలను వెంటబెట్టుకుని మమ్మల్ని చంపుతామని బెదిరిస్తూ వ్యవసాయం చేసుకుని జీవిస్తున్న మా భూముల్ని అన్యాక్రాంతం చేసి నిత్యం మమ్మల్ని వేదింపులకు గురి చేస్తున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుని మాకు ప్రాణ రక్షన కల్పించి, మా భూమిని మాకు ఇప్పించమని బాధిత దంపతులు జిల్లా కలెక్టర్, ఎస్పీల యెదుట విలపించారు. బాధితుల గోడు విన్న కలెక్టర్, ఎస్పీల యెదుట విలపించారు. బాధితుల గోడు విన్న కలెక్టర్ జిల్లా జే.వెంకటమురళీ మిరియాలు ఫిర్యాదును తగు చర్యలు నిమిత్తం జిల్లా ఎస్పీకి సిఫార్సు చేస్తూ బాధితులను జిల్లా ఎస్పీని కలవమని సూచించారు. అనంతరం బాధితుల సమస్యల పరిశీలించిన జిల్లా ఎస్పీ తుషార్ దూడీ చీరాల డీఎస్పీ ఎండీ మొయిన్‌తో మాట్లాడి బాధితులపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయమని ఆదేశించినట్లు బాధితులు మీడియాకు తెలిపారు.


# గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం

- మండల సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు డుమ్మా
- సభ్యుల అసహనం



**నాగులుప్పలపాడు, జనవరి 27, ప్రభాతవార్త**
సమన్వయంతో పని చేసి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంజమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశానికి ప్రధానమైన రెవెన్యూ విద్యుత్ శాఖ అధికారులు హాజరు కాకపోవడం పట్ల ఆయా శాఖల అధికారుల తీరుపై సమావేశంలో సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో సమస్యలు ఎక్కువగా ఉండే కీలక శాఖల అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కాని అధికారుల వద్ద నుండి సంజాయిషీ తీసుకోవాలని సభ్యులు ఎంపీడీఓను కోరారు. ఇన్‌ఛార్జ్ ఈవోఆర్డీ మురళి సైతం సమావేశానికి గైర్హాజరవడం పట్ల సభ్యులు ప్రశ్నించారు. తిమ్మసముద్రం గ్రామాభివృద్ధికి మండల పరిషత్ నుండి నిధులు విడుదల చేయడం లేదంటూ తిమ్మసముద్రం గ్రామానికి చెందిన స్వతంత్ర ఎంపీటీసీ అశోక్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో ఇప్పటి వరకు ఏం అభివృద్ధి పనులు చేశారో చెప్పాలంటూ నిలదీశారు. తమ సంతకాలతో తీర్మాణాలు చేసుకుని నిధులు పంచుకుంటున్నారు తప్ప తమ గ్రామానికి పైసా ఇదిల్చడం లేదంటూ అసహనం వ్యక్తం చేసి సభ మధ్యలోనే వెళ్లిపోయారు. అనంతరం ఎంపీపీ అంజమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరుచుకోవాలన్నారు. పంచాయతీల ఆదాయాలను పెంపొందించుకోవాలని సూచించారు. మండల పరిధిలోని గ్రామాల్లో 67 గోకులం షెడ్డులో మంజూరు కాక 23 పూర్తి కాక మిగిలినవి పురోగతిలో ఉన్నట్లు ఉపాధి హామీ పథకం ఏపీవో రవిబాబు వివరించారు. ప్రతి గ్రామంలో అమృత సరోవరం పథకం కింద తాగునీటి చెరువును ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని 81 పాఠశాలలకు గాను 7500 మంది విద్యార్థులు ఉండగా వారందరికి అపార్ ఐడీ నమోదు చేస్తున్నట్లు ఎంఈఓ తిరుమలశెట్టి రవి వివరించారు. నూతన ప్రభుత్వం విధానాలకు అనుగుణంగా గ్రామాలలో మూడు నుండి ఐదు తరగతుల విద్యార్థులకు గ్రామ పంచాయతీ ఒక యూనిట్‌గా తీసుకొని గ్రామానికి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఆయా పాఠశాలల్లో ఐదు మంది ఉపాధ్యాయులు 60 మంది విద్యార్థులతో విద్యా బోధన నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో మోడల్ ప్రైమరీ స్కూళ్లకు భవనాలను గుర్తించి తరగతులు నిర్వహించనున్నట్లు వివరించారు. మండల పరిధిలోని 975 మంది నిరక్షరాస్య మహిళలను గుర్తించి వారికి ఉల్లాస్ పథకం కింద వయోజన విద్యను అందిస్తున్నట్లు వెలుగు ఏపీఎం బత్తుల నరేంద్ర కుమార్ వివరించారు. వెలుగు పథకం ద్వారా 90శాతం రుణాలు అందించగా 95 శాతం రుణాలను రికవరి చేసినట్లు తెలిపారు. 16 గ్రామాల్లో 33 పనులకు సంబంధించి మూడు కోట్ల 30 లక్షల నిధులు మంజూరు కాగా పనులు జరుగుతున్నట్లు పంచాయతీ రాజ్ ఇన్‌ఛార్జ్ ఏఈ వీరాంజనేయులు తెలిపారు. మరో 14 గ్రామాల్లో 15 సైడు కాలువలు నిర్మాణానికి ఒక కోటి 75 లక్షల నిధులు మంజూరైనట్లు వివరించారు. త్వరలోనే సైడు కాలువల నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వివరించారు. త్వరలోనే సైడు కాలువల నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వివరించారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద 1148 గృహాలకు గాను లేఅవుట్‌లలో 452 కు గాను 106 గృహాలు పూర్తి కాక 346 వివిధ దశల్లో ఉన్నట్లు హౌసింగ్ ఇన్‌చార్జ్ ఏఈ రమేష్ తెలిపారు. సొంత స్థలాల్లో నిర్మాణం చేసుకునేందుకు గాను 696 మంజూరు కాగ 592 గృహాలు ఇప్పటికే పూర్తయినట్లు 14 గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వై.మహాలక్ష్మీ పాల్గొన్నారు.

# కళల ద్వారా క్రమశిక్షణ అలవడుతుంది




**ఒంగోలు కల్చరల్, జనవరి 27, ప్రభాతవార్త**
కళారూపాలు కళలను నేర్చుకోవటం ద్వారా క్రమశిక్షణ అలవుడుతుందని ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ కె.స్వర్ణలత అన్నారు. సంస్కార భారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు కలసి పాడుదాం దేశభక్తి గీతాల బహుమతి ప్రదానోత్సవ సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర పోరాటంలో దేశభక్తి గీతాల ప్రాధాన్యత మరువలేనిదన్నారు. ఆంధ్రకేసరి విద్యా కేంద్రంలో జరిగిన కలసి పాడుదాం దేశభక్తి గీతాల పోటీల్లో బృందగీతాలాపన పోటీల్లో సుమారు 40 బృందాలు పాల్గొన్నాయి. వీరిలో నారాయణ ఈటెక్నో, జుపిటర్, ఢిల్లీ, నిర్మల హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ బృందాలుగా ఎంపిక చేసి ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ స్వర్ణలత బహుమతులు అందజేశారు. సభకు అధ్యక్షత వహించిన ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ సాహిత్యం ఆలోచింపజేస్తే సంగీతం ఆనందింపజేస్తుందన్నారు. సంగీత సాహిత్యాలు స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరిపోసాయని పేర్కొన్నారు. ఎకెవికె కాలేజీ ఛైర్మన్ మండువ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులను సన్మార్గంలో తీర్చిదిద్దేందుకు ఎకెవికె విద్యా సంస్థలు నిరంతరం కృషిచేస్తున్నాయని తెలిపారు. సంస్కార భారతి జిల్లా కన్వీనర్ పత్తి రంగమన్నార్ మాట్లాడుతూ కళల ద్వారా సంస్కారవంతమైన సమాజాన్ని రూపొందించేందుకు ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవానికి, స్వాతంత్ర్య దినోత్సవానికి, హిందు దేవతల విశిష్టమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశభక్తి, దైవభక్తిని పెంపొదిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కోటి సూపర్‌మాల్ అధినేత కోటి సూర్యనారాయణ పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా ఐ.మురళీకృష్ణ, పద్మా సురేష్, శారద, హరిప్రియ వ్యవహరించారు.

# ఉత్తమ ఫలితాల కొరకు కష్టపడి చదవాలి

**- చిన్ని సేవాసంస్థ ప్రతినిధి శ్రీకాంత్**




**రాచర్ల, జనవరి 27, ప్రభాతవార్త**
ఉత్తమ ఫలితాల కొరకు కష్టపడి చదవాలని చిన్ని రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు మాగులూరి శ్రీకాంత్ అన్నారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాల, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్ జి సుధాకర్ రావు, టి మేరీ కుమారి, ప్రత్యేకాధికారిణి డి మాలకొండమ్మ చేతుల మీదుగా సోమవారం ఆయన స్టడీ మెటీరియల్ బుక్స్ పంపిణీ చేశారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచాలని, ప్రభుత్వం అందించే సహకారంతోపాటు దాతల సహకారం కూడా అందుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో చదువు లేకపోతే జీవితం శూన్యమని అన్నారు. కాబట్టి ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి ఆ ఫలితాల ద్వారా ఉన్నత చదువులకు అర్హత పొందాలని అన్నారు. చదువుతూనే భవిష్యత్తును గుర్తించాలన్నారు. ఆర్ట్‌ఆఫ్ లివింగ్ యోగా టీచర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు వారి చదువు, ఆర్థికాభివృద్ధి కొరకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులకు పాఠశాలల ఉన్నతాధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# జండర్ రీసోర్స్ సెంటర్ కృష్ణయ్యకు ఉత్తమ అవార్డు



**రాచర్ల, జనవరి 27 ప్రభాతవార్త**
రాచర్ల జండర్ రీసోర్స్ సెంటర్ మండల మహిళా సమాఖ్య (వెలుగు కార్యాలయం) కార్యాలయంలో సిసిగా పనిచేస్తున్న నేలకుర్తి కృష్ణయ్య ఉత్తమ సిసిగా ఒంగోలు డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి రవికుమార్ చేతుల మీదుగా 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు పిడి కార్యాలయంలో ఆదివారం అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం కృష్ణయ్య చోళ్లవీడు క్లస్టర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. మహిళా సమాఖ్యకు పొదుపు గ్రూపు సభ్యులకు ఆయన చేసిన సేవలను గుర్తించిన అధికారులు ఆయనకు ఉత్తమ సిసిగా అవార్డు అందజేశారు. ఉత్తమ సిసిగా అవార్డులు అందుకున్న కృష్ణయ్యను రాచర్ల వెలుగు కార్యాలయ ఏపిఎం పి రమేష్ బాబు, సిసిలు శిరీషా, వెంకటయ్య, అకౌంటెంట్ రాజకుమారి, కార్యాలయ సిబ్బంది అభినందించారు. మహిళా సమాఖ్యకు పొదుపు సంఘాల సభ్యులకు మెరుగైన సేవలు అందించి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని వారు కోరారు. గిద్దలూరు జండర్ రీసోర్స్ సెంటర్ ఏపిఎం కె నరేష్, బేస్తవారిపేట కార్యాలయ సిసి చెరుకుపల్లి గంగాధర్ రావు, అర్ధవీడు విఓఏ ఆర్ రమాదేవీలు సైతం పిడి చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారని వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని సిబ్బంది తెలిపారు.

# బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన బిజేపి నాయకులు



**కంభం రూరల్, జనవరి 27, ప్రభాతవార్త**
కంభం పట్టణంలోని బాదం మనోహర్ జువెలరీ షాపుపైన ఉన్న బిజేపి కార్యాలయంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కంభం మండల బిజేపి అధ్యక్షులు బాదం కిశోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సంఘటన సన్నిధిన బిజేపి అసెంబ్లీ ఇన్చార్జి జిల్లా కన్వీనర్ డాక్టర్ జెవి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెవి నారాయణ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు కాంగ్రేస్ ప్రభుత్వంలో రాజ్యసభ సభ్యునిగా ఉన్న బిఆర్ అంబేద్కర్‌ను తప్పించి రెండు పర్యాయాలు ప్రత్యక్ష రాజకీయాల్లో కూడా ఆయనను ఓడించారని, ఆయనను కాంగ్రేస్ ప్రభుత్వం ఓటు బ్యాంకుకోసమే వాడుకున్నారే తప్పా ఆయనను ఏ రోజూ కూడా గౌరవించలేదని అన్నారు. బిఆర్ అంబేద్కర్‌ను ఎన్నో అవమానాలకు గురికావడమే కాకుండా అవమానపరిచి ఆయన మరణానికి కారణమైందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్రమోడీ అంబేద్కర్ జన్మించిన, ఆయన చదివిన, తిరిగిన ప్రాంతాలను పంచతీర్థాలుగా ప్రకటించి అభివృద్ధి చేశారన్నారు. ముందుగా భరతమాత చిత్రపటానికి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి మాజీ కోశాధికారి బాదం మనోహర్, గిద్దలూరు నియోజకవర్గ బిజెపి మాజీ కన్వీనర్ పల్లెం శ్రీనివాసులు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాసులు, రామా బాల గురవయ్య, శెట్లెం సాయిరెడ్డి, మురహరి, పులిపాటి మహేష్, సంజీవుల వెంకటేశ్వర్లు, కనుమర్లపూడి బాలసుబ్బయ్య, పాల్వాది శ్రీనివాసులు, కొంగలి శ్రీనివాసులు, ఓబిసి చెన్నకేశవులు తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఆరోగ్య పర్యవేక్షకుడిగా ఆలీ సేవలు అభినందనీయం




**సింగరాయకొండ, జనవరి 27, ప్రభాతవార్త**
ఉత్తమ ఆరోగ్య పర్యవేక్షకులు అవార్డు అందుకున్న ఆలీ సేవలు అభినందనీయమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ధీరేందర్ కొనియాడారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సా రియా చేతుల మీదుగా ఉత్తమ ఆరోగ్య పర్యవేక్షకులు అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మసూద్ ఆలీకి సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య కృష్ణ మాట్లాడుతూ జిల్లాలో రెండోసారి ఉత్తమ ఆరోగ్య పర్యవేక్షకుడు అవార్డు అందుకోవడం ఎంతో సంతోషదాయకమైన విషయమని, భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించి ఇంకా ఉన్నత అవార్డులును అందుకోవాలని ఆకాంక్షి ంచారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో ఆరోగ్య పర్యవేక్షకులు మసూద్ ఆలీని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీధర్, డాక్టర్‌లీనా రేఫల్, విజయమ్మ రాజమ్మ, సంపూర్ణమ్మ, హాస్పిటల్స్ సిబ్బంది, ఏఎన్ఎం లో పాల్గొన్నారు.

# ప్రత్యేక అభినందనలు తెలిపిన రిజిస్ట్రార్ వి.సి



**ఒంగోలు-ప్రభాతవార్త**
76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రకాశం జిల్లా కలెక్టర్ కలెక్టర్ తమీం అన్సారియా, ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ చేతుల మీదుగా ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి చెందిన ఇద్దరు ఉద్యోగులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు సీనియర్ అధ్యాపకునిగానే కాకుండా, గత కొంత కాలంగా ఆంధ్రకేసరి యూనివర్శిటీ కళాశాలకు ప్రిన్సిపాల్ గా ఉంటూ ఎందరో స్నాత కోత్తర స్థాయి విద్యార్థులను అత్యుత్తమ భావి భారత పౌరులుగా తీర్చి దిద్దిన క్రమంలో ప్రొఫెసర్ జి.రాజ మోహన్ రావుకు, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్‌గా పని చేస్తున్న డాక్టర్ మండే హర్షప్రీతందేవ్ కుమార్‌కు కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ గా ఆయన చేసిన సేవలను, అక్షరాస్యత నిర్మూలన విషయంలోనూ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్య పనుల నిర్వహణ కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలను పరిగణలోకి తీసుకున్న జిల్లా ఉన్నతాధికారులు ఆయనను ఉత్తమ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్‌గా గుర్తించడం జరిగింది. ప్రభుత్వం తరుపున అభినందనలు తెలియజేస్తూ ప్రశంసా పత్రాలను కలెక్టర్, ఎస్పీ తదితరులు అందజేశారు. ఈ ఇద్దరు ఆంధ్రకేసరి యూనివర్శిటీ ఉద్యోగులను ఏ.కే.యూ విసి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి సోమవారం హృదయ పూర్వకంగా అభినందించారు. ఇంకా బాగా పని చేసి నూతనంగా ఏర్పడిన ఆంధ్రకేసరి యూనివర్సిటీకి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు ప్రశంసా పత్రాలను పొందిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్‌లకు యూనివర్శిటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, సిడిసి డీన్ ప్రొఫెసర్ సోమశేఖర, సి.ఈ డాక్టర్ కే.వి.ఎన్ రాజు, ఏ.సి.ఈ డాక్టర్ అంచుల. భారతీ దేవి, సోషల్ వర్క్ విభాగం హెడ్ డాక్టర్ పిల్లి వెంకట రావులతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# అవార్డు గ్రహీతకు సన్మానం



**కొమరోలు, జనవరి 27, ప్రభాతవార్త**
కొమరోలు మండలం సచివాలయంలో పనిచేసునతన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ గురుప్రసాద్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ద్వారా అవార్డు పొందారు. ఈ మేరకు సోమవారం గ్రామ పంచాయితీ సెక్రటరీ డిడిఓ డి బ్రహ్మయ్య తన సచివాలయంలో పనిచేసునతన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ గురుప్రసాద్‌కు గణతంత్ర దినోత్సవ అవార్డు వచ్చిన సందర్భంగా స్థానిక కొమరోలు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కొమరోలు -2 సెక్రటరీ శ్రీనివాసులు గురుప్రసాద్‌ను శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులకు సోకే వ్యాధుల నివారణకు జాగ్రత్తలు పాటించండి

**- పశువైద్యాధికారి హరిబాబు**



**రాచర్ల, జనవరి 27, ప్రభాతవార్త**
పశువులకు సోకే వ్యాధుల నివారణకు పశుపోషకులు తగు జాగ్రత్తలు పాటించాలని రాచర్ల పశువైద్యాధికారి దేవిరెడ్డి హరిబాబు అన్నారు. పశువైద్య ఆరోగ్య శిభిరాల్లో భాగంగా సోమవారం మండలంలోని చిన్నగానిపల్లి గ్రామంలో ఆయన పశువైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించి పశువులకు వైద్యపరీక్షలు చేశారు. ఈ సందర్భంగా దొమ్మ పారుడు, ఏలికపాములు, గర్భకోశ వ్యాధులు, సంబంధించి గేదెలకు చికిత్సలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు. గొర్రెలు, మేకల్లో కూడా నట్టల నివారణ గాలికుంటు పారుడు వ్యాధులకు సంబంధించి చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు లేదా గొర్రెలు, మేకలకు సంబంధించి ఏవైనా వ్యాధులు సంభవిస్తే వాటిని సమీపంలో ఉన్న పశువైద్యశాలలో చికిత్సలు చేయించుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు సంబంధించి మందులు అందుబాటులో ఉన్నాయని వాటిని పశుపోషకులు అందుబాటులో ఉంచుకొని ఏవైనా వ్యాధులు కనిపించిన వెంటనే ఆ మందులు వాడుకోవాలన్నారు. పశువైద్యశిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు రూరల్, జనవరి 27 ,ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసీ ఆవరణంలో నూతన బస్సులను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి జెండాను ఊపి ఆర్టీసి బస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1977లో గిద్దలూరు ఏపిఎస్ ఆర్టీసీ డిపో ఏర్పడిందని అప్పట్లోనే జిల్లాలో గిద్దలూరు డిపో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ రోజు 5నూతన ఏపిఎస్ ఆర్టీసీ బస్సులు ప్రారంభించడం జరిగిందన్నారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో గిద్దలూరు ఏపిఎస్ ఆర్టీసీ బస్టాండును సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులతో యూనియన్ గత ప్రభుత్వ కేవలం ఏపిఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేశారని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వారి సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి తహశీల్దార్‌ని అభినందించిన ఐక్యవేదిక



**అద్దంకి , జనవరి 27 , ప్రభాతవార్త**
రిపబ్లిక్ డే సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తమ తహశీల్దార్‌గా పురస్కారం అందుకున్న అద్దంకి తహశీల్దార్ శ్రీ చరణ్‌ను ఏపి ఎస్సీ,ఎస్టీ,బిసి, అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక కమిటీ సభ్యులు తహశీల్దార్ కార్యాలయంలో కలిసి శాలువా, బొకేతో సన్మానించి అభినందించారు. అద్దంకిలోపనిచేసే అధికారులు ఉత్తమ పురస్కారాలు అందుకోవటం ప్రజలకు గర్వకారణమని, అదేవిధంగా ప్రజలకు మంచి సేవలు అందించాలని, భవిష్యత్తులో ఇంకా మంచి పురస్కారాలు శ్రీ చరణ్ అందుకోవాలని ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, ఎపిపిటిడి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా కాంతారావు, బిఎసిపి అద్దంకి నియోజకవర్గ కన్వీనర్ మందా జోసఫ్, ప్రధానకార్యదర్శి జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, జ్యోతి డెవిడ్, ఐక్యవేదిక సభ్యులు మదర్సా ప్రిన్సిపాల్ సయ్యద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకిలో సాగునీటి సంఘాల అధ్యక్షులు, శాఖాధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష

**అద్దంకి , జనవరి 27 , ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలో సాగునీటి సంఘాల అధ్యక్షులు, అధికారులతో విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ మనకు పదవులు ఆలంకరణకు కాదు, సిఎం చంద్రబాబు మీ మీద నమ్మకంతోనే పదవులు ఇచ్చారన్నారు. ప్రతీ ఎకరాకు సాగునీరు అందేలా సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. గడిచిన 5ఏళ్ళలో సాగునీటి వ్యవస్థను జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారన్నారు. రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్వహణను గాలికి వదిలేశారన్నారు. ప్రాజెక్టులకు గేట్లు బిగించిన ఘనత చంద్రబాబు నాయుడుది అని అన్నారు. గుండ్లకమ్మ గేట్లు విరగ్గొటి, ఇసుక దోపిడి చేసిన చరిత్ర జగన్‌మోహన్‌రెడ్డిది అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

# సుంకేసులలో ఉచిత పశువైద్యశిబిరం

**- పాడిపరిశ్రమ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం - డాక్టర్ బాలునాయక్**



**పెద్దారవీడు, జనవరి 27 ,ప్రభాతవార్త**
మండలంలోని సుంకేసుల గ్రామంలో సోమవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దారవీడు పశువైద్యాధికారి ఎం బాలునాయక్ మాట్లాడుతూ పశుపోషకులు దూడలు, గేదెలు, ఎద్దులు, సన్నజీవాల పెంపకంలో తగు జాగ్రత్తలు వహించాలని రైతులకు సూచించారు. గేదెలకు సకాలంలో టీకాలు వేయించాలని, గొర్రెలు, మేకలను బొబ్బటీకాలు వేయించాలన్నారు. పెయ్యిదూడలను పుట్టించే వీర్యం హాస్పటల్‌లలో అందుబాటులో ఉందని దాన్ని ఉపయోగించుకోవాలన్నారు. పాడి రైతులకు సీజన్ వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. అనంతరం గొర్రెలు, మేకలు, లేగదూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడ్డపోగు రమేష్, మాజీ సర్పంచ్ అనుముల ప్రసాద్, మండల టిడిపి యూత్ అధ్యక్షులు పాముల పోలురాజు, అనుముల వెంకటేశ్వర్లు, పశువైద్య సిబ్బంది, షేక్ ఇస్మాయిల్, పి కిరణ్, షేక్ అమీర్ బాష, షేక్ అల్లాభక్ష్, ఎం వీరాంజి నాయక్, ఎ తులసీ రామ్ నాయక్, కె రాజారావు, గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

# 29న దివ్యాంగుల పరికరాల నమోదు కొరకు ప్రత్యేక క్యాంపు

**గిద్దలూరు రూరల్, జనవరి 27 ,ప్రభాతవార్త**
అలింకో సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ బుధవారం గిద్దలూరు పట్టణం పిఆర్ కాలనీలోని ఏరియా వైద్యశాలలో దివ్యాంగులకు అందజేసే పరికరాల నమోదు కొరకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయబడుతుందని సంస్థ నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు, వృద్ధులకు అవసరమైన సైకిళ్ళు, అంధుల చేతికర్రలు, ఎల్బో క్రచెస్, రోల్ టైర్స్ (బ్యాటరీ సైకిల్స్ 80శాతం శారీరక దివ్యాంగత్వం కలిగిన వారికి) మొదలగు పరికరాలు అవసరం అయిన వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరం 29వ తేదీ బుధవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన దివ్యాంగులు, వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి తీసుకురావాల్సిన సర్టిఫికేట్స్ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, వికలాంగత్వాన్ని సూచించే రెండు ఫోటోలు, ఇన్‌కమ్ సర్టిఫికేట్, యుఐడి కార్డు, మరియు వారి యొక్క ఫోన్ నెంబరు తప్పనిసరిగా తీసుకొని హాజరు కావాలని (యుఐడి కార్డు లేనివారికి యుఐడి కార్డు అప్లై చేయుటకు ఏర్పాట్లు గలవు) కోరారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ఆరుమండలాల దివ్యాంగులు, వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని అలింకో సంస్థ నిర్వాహకులు కోరారు.

# పశువులకు రక్ష ఆరోగ్య శిబిరాలు

**- పశువైద్యాధికారి రాజ్యలక్ష్మి**



**కొనకనమిట్ల, జనవరి 27, ప్రభాతవార్త**
పశువులు, జీవాలను వ్యాధుల నుండి కాపాడేందుకు పశు ఆరోగ్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని గొట్లగట్టు పశువైద్యాధికారిణి వి.రాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం రేగుమానుపల్లె గ్రామంలో పశు ఆరోగ్య శిబిరంను నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని పంచాయతీలలో ఈ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, పశుపోషకులు జీవాల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నట్టల నివారణ మందులు తాపించారు. దూడలకు సూది పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంటా రమణారెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు గంటా అంజిరెడ్డి, సింగారెడ్డి, జయరామిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ వరలక్ష్మి, పశు సంవర్ధకశాఖ సహాయకులు గౌరీశ్రీరెడ్డి, మేఘావత్ శివాజీ నాయక్, కోటేశ్వరరావు, బరిగే శ్రీనివాసులు, ఓఎస్ కాసు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు గ్రహీతను సన్మానించిన పాఠశాల సిబ్బంది



**కొమరోలు, జనవరి 27, ప్రభాతవార్త**
కొమరోలు మండలం అల్లీనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సబార్డినేట్‌గా పనిచేస్తున్న అశ్వినీదేవీ జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం పాఠశాలలో ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుస్వామి, ఉపాధ్యాయ సిబ్బంది సోమవారం పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా పశువైద్య శిబిరంలో 3338 గొర్రెలు, మేకలు, గేదెలు, దూడలు, ఆవులకు చికిత్సలు



**సంతనూతలపాడు, జనవరి 26, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం ఎనికపాడు గ్రామంలో సోమవారం జరిగిన మెగా పశు వైద్య శిబిరంలో 3338 గొర్రెలు, మేకలు, గేదెలు, దూడలు, ఆవులకు నట్టల నివారణ మందును స్థాపించి చికిత్సలు వేసి ఉచితంగా పశు పోషకులకు మందులను పంపిణీ చేశారు. ఒంగోలు పశువ్యాధి నిర్ధారణ శాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్.నాగార్జున బాబు ఈ శిబిరంలో పొటేళ్లకు రక్త నమూనాలను సేకరించారు. వ్యాధి నిర్ధారణకు ఒంగోలు పశు వ్యాధి నిర్ధారణ శాలకు ఆయన రక్త నమూనాలను వాటిని పంపించారు. రక్త పరీక్షల ద్వారా మేలు రకం పొట్టేలు వివరాలు తెలుస్తాయన్నారు. అదే విధంగా సంక్రమిత వ్యాధుల నిర్ధారణ తదుపరి గొర్రెలు పెంపకపు తెలియజేయబడతాయన్నారు. ఈ పశువైద్య శిబిరంలో పశువైద్యాధికారి డాక్టర్ బి.ప్రతాపరెడ్డి, పశు వైద్య సిబ్బంది గొర్రెలు, మేకలు, పశువులకు చికిత్సలందించి మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 3100 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును తాపించారు. 120 గేదెలు, ఆవులకు, 65 దూడలకు ఈ నట్టల నివారణ మందును తాగించారు. 32 గొర్రెలకు కాళ్లకు చికిత్సలు, 21 గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకలు, పశువుల పశుపోషకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పశువైద్యాధికారి డాక్టర్ బి.ప్రతాపరెడ్డి పర్యవేక్షించారు.

# సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దావోస్ పర్యటన ద్వారా రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి

**- సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్**



**సంతనూతలపాడు, జనవరి 27, ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు బృందం దావోస్ పర్యటనల ద్వారా రాష్ట్రం అన్ని రంగాల్లో మరింతగా మెరుగైన అభివృద్ధి జరగనున్నట్లు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ వెల్లడించారు. ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల పరిపాలనలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి పలు దేశాల, రాష్ట్రాల నుండి పరిశ్రమలను, పెట్టుబడిదారులను తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఆరోపించారు. నేటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌లు ఏడు నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమలను, స్థాపింపచేసి పెట్టుబడి దారులను పెట్టేందుకు వారు ముందుకు రావడం పట్ల ముందంజగా నిలిచారన్నారు. చంద్రబాబునాయుడు విజన్ మెచ్చి దేశ విదేశాల నుండి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు దావోస్ పర్యటన విజయవంతం ద్వారా వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ తెలిపారు. మున్ముందు రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు వీరి పర్యటన ద్వారా లభించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్, టాటా చైర్మన్ చంద్రశేఖర్ వంటి పారిశ్రామిక వేత్తలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్‌ను మెచ్చుకున్నారని ఆయన తెలిపారు. నాలుగు రోజులు కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌లు దావోస్ పర్యటనలో ఎంతో మంది పారిశ్రామిక వేత్తలను కలుసుకుని వారిని రాష్ట్రానికి ఆహ్వానించడం పట్ల పూర్తిగా విజయవంత మయ్యారని, గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇందుకు పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కమీషన్ల వల్ల రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు వెనుకకు వెళ్లిపోయారని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఆపోపించారు. కేసుల నుంచి విముక్తి పొందేందుకు జగన్‌మోహన్‌రెడ్డి విశాఖ ఉక్కును విక్రయించేందుకు ప్రణాళికను సిద్ధం చేశారని ఎమ్మెల్యే విమర్శించారు. ఇప్పటికే చంద్రబాబునాయుడు పాలనలో 50 కంపెనీలు ఐదు లక్షల కోట్ల పెట్టుబడులతో 40 వేల మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ దావోస్ పర్యటనలు ద్వారా రాష్ట్రానికి త్వరలో టీసీఎస్, బీపీసీఎల్, రిలయన్స్, గ్రీన్‌కు, మిట్టల్, నిఫ్రాన్ స్టీల్, పీపుల్ టెక్ వంటి ఎన్నో పరిశ్రమలు రాష్ట్రానికి రానున్నట్లు యువతకు మరింతంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్‌కుమార్ వెల్లడించారు. రాష్ట్రంలో నేటి మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఈ సందర్భంగా మంత్రి లోకేష్‌కు అభినందనలు తెలిపారు. యువగళంలో వచ్చిన సమస్యలను అధికారంలోకి వచ్చిన తదుపరి మంత్రి లోకేష్ పరిష్కరిస్తున్నారని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంత్రి అయినా ప్రజల మధ్య లోకేష్ ఉంటూ నిరంతరం సమస్యలను పరిష్కరిస్తున్నారని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# సీపీఎం నాయకుడు నాయబ్‌కు మాతృవియోగం



**సంతనూతలపాడు, జనవరి 27, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలంలోని మైనంపాడు గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు షేక్ నాయబ్‌కు మాతృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి షేక్ కాశింబీ(85) వయోభారంతో ఆదివారం రాత్రి మరణించింది. కాశింబీ భర్త షేక్ మదార్ సాహెబ్ ఆ గ్రామ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీశాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఆమె మృతదేహాన్ని పలువురు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, బంకాసుబ్బారావు, మండల కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, మండల నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు, అబ్బూరి వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, స్థానికనాయకులు అద్దంకి భగత్ సింగ్, గుండవరపు సుబ్బారావు, షేక్ కమాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎంపీడీఓ సురేష్‌బాబుకు ఘనసత్కారం



**సంతనూతలపాడు, జనవరి 27, ప్రభాతవార్త**
జిల్లా స్థాయిలో ఉత్తమ ఎంపీడీఓగా అవార్డును అందుకున్న సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబును సోమవారం సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది బొకే అందజేసి సంత్కరించారు. సంతనూతలపాడు, మంగమూరు, పంచాయతీల కార్యదర్శి ఎస్.ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో సంతనూతలపాడు ఒకటి, రెండు, మంగమూరు సచివాలయాల సిబ్బంది జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న డి.సురేష్‌బాబును సత్కరించారు. మండల పరిషత్ ఏవో ఈదర విజయలక్ష్మీ, ఈవోఆర్డీ ఎం.రమణమ్మ, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ మండల ఏపీవో వాసంతి, సంతనూతలపాడు మండల పరిషత్ సిబ్బంది ఈ సందర్భంగా ఎంపీడీఓ సురేష్‌బాబుకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# పరివర్తకం చుట్టూ అల్లుకుపోయిన ముళ్ళచెట్లు



**అర్ధవీడు, జనవరి 27, ప్రభాతవార్త**
అర్ధవీడు మండలంలోని యాచవరం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పరివర్తకం చుట్టు ముళ్ళ కంపలు ఏపుగా పెరిగి ప్రమాదకరంగా ఉంది. ఓ మోస్తరు గాలికైన ఏపుగా పెరిగినటువంటి ముళ్ళ కంపలు పరివర్తకం దగ్గర ఉన్న తీగలకు తగిలితే పరివర్తకం పేలిపోయే పరిస్థితి నెలకొంది అటుగా నిత్యం పాఠశాలకు వెళ్లే చిన్న పిల్లలు వైద్యశాల దగ్గరకు వచ్చే రోగులు గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు నిత్యం తిరుగుతూ ఉంటారు. వరక్తకం పేలే సమయానికి అక్కడ ఎవరైనా జనాలు ఉంటే ప్రాణనష్టం వాటిల్లుతుందని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి పరివర్తకం చుట్టూ ఏపుగా పెరిగినటువంటి ముళ్ళ కంపలను పిచ్చి మొక్కలను తొలగించాల్సిందిగా యాచవరం గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

### టంగుటూరు ఎంఈఓ కార్యాలయాన్ని
## ఆకస్మికంగా తనిఖీ చేసిన గుంటూరు ఆర్‌జేడీ

**టంగుటూరు, జనవరి 27, ప్రభాతవార్త**



విద్యార్థుల సంఖ్య ఆధారంగా గ్రామ పంచాయతీలో కనీసం ఒక ఆదర్శపాఠశాల ఉండేలా ప్లాన్ తయారు చేయాలని గుంటూరు ప్రాంతీయ సంచాలకులు లింగేశ్వరరెడ్డి సూచించారు. ఆయన టంగుటూరు మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కమీషనర్ ఆదేశాల మేరకు ఇక మీదట ఉన్నత పాఠశాలలో చదువుతున్న 3,4,5 తరగతుల విద్యార్థుల్ని స్థానిక ప్రాథమిక పాఠశాలలో కలపాలని, ప్రైమరీలో 60మంది కంటే ఎక్కువ విద్యార్థులుంటే దానిని ఆదర్శ పాఠశాలగా మార్చలని, అందులో 5 క్లాసులకు 5 గురు ఉపాధ్యాయులు ఉంటారని, దాని వలన గుణాత్మక విద్యను అందించవచ్చని అన్నారు. 6,7,8 తరగతులలో 60 లోపు విద్యార్థులుంటే ఆ ప్రాథమికోన్నత పాఠశాలను ప్రైమరీ చేయాలని, 60పైన ఉండి ఆట స్థలం, సొంత భవనాలు ఉంటే ఆ ఉన్నత పాటశాల హైస్కూల్‌గా అప్‌డేట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏయే పాఠశాలల్లో ఎంత రోల్ ఉందో పరిశీలించారు. ఎక్కడైనా విద్యార్థుల బోగస్ ఎన్‌రోల్ ఉంటే ఆ ప్రధానోపాధ్యాయుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఉప విద్యాధికారి చంద్రమౌళీశ్వరరావు, డీసీఈబీ సెక్రటరీ ఎం.శ్రీనివాస్, ఎంఈఓ చెంచు పున్నయ్య, తన్నీరు బాలాజీ, హెచ్‌ఎంలు తులసి ప్రభ, సుధారాణి పాల్గొన్నారు.

## స్టేట్ అవార్డు అందుకున్న వెటర్నరీ డాక్టర్ సునీల్‌బాబు

### - అభినందించిన సిబ్బంది

**టంగుటూరు, జనవరి 27, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన టంగుటూరులోని వెటర్నరీ డాక్టర్‌గా పని చేస్తున్న డాక్టర్ సునీల్‌బాబుకి స్టేట్ అవార్డు రావడం మాకెంతో సంతోషంగా ఉందని తోటి వెటర్నరీ డాక్టర్లు అన్నారు. సందర్భంగా వెటర్నరీ డాక్టర్ పశు సంవర్ధకశాఖ డైరక్టర్ టి.దామోదరరావు చేతుల మీదుగా అవార్డును అందుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని డాక్టర్ సునీల్‌బాబు అన్నారు. ఈ అవార్డు బాధ్యతను పెంచిందని కనుక మండలంలోని జరుగుమల్లి, టంగుటూరు, చీమకుర్తిలో నా సేవలు అందిస్తానని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది డాక్టర్‌ను అభినందించారు.

## ఆలకూరపాడులో పశువైద్యశిబిరం

**టంగుటూరు, జనవరి 27, ప్రభాతవార్త**



పశుసంవర్ధకశాఖ వారోత్సవాల్లో భాగంగా టంగుటూరు మండలంలోని ఆలకురపాడు గ్రామంలో వెటర్నరీ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.విజయమాధవి మాట్లాడుతూ రీజనల్ వ్యాధుల పట్ల పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని, అవసరమైన టీకాలు వేపించాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశుపోషకులు, రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఏరియా కోఆర్డినేటర్‌గా కళ్యాణ్‌రావు

**టంగుటూరు, జనవరి 27, ప్రభాతవార్త**



కొండపి నియోజకవర్గ వెలుగు ఏరియా కోఆర్డినేటర్‌గా ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఉత్తమ ఏరియా కోఆర్డినేటర్‌గా ఏసీగా కత్తి కళ్యాణ్‌రావు. ఈ సందర్భంగా మండల వెలుగు సిబ్బంది కత్తి కళ్యాణ్‌రావును అభినందించారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం పట్ల హర్షం

**నాగులుప్పలపాడు, జనవరి 27, ప్రభాతవార్త**

కులం పేరు చెబితే చిన్న బుచ్చుకునే స్థాయి నుండి కులమే ఆత్మగౌరవం నినాదంగా సమాజంలో మాదిగ కులంతో పాటుగా అణగారిన చిన్న కులాలకు కూడా ఆత్మగౌరవాన్ని తెచ్చిన మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని అందజేయడం హర్షనీయమని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ ఫౌండేషన్ అధ్యక్షులు గద్దె త్యాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకప్పుడు కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గుగా భావించిన సమాజానికి తన కులమే తనకి ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తుందని చాటి చెప్పి మాదిగ జాతితో పాటు సబ్బండ అణగారిన కులాలకు ఆత్మగౌరవాన్ని అందించిన మంద కృష్ణ మాదిగ పోరాట స్ఫూర్తి మరువలేనిదన్నారు. ఆయన 30 సంవత్సరాలు పాటుగా ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లను వర్గీకరించాలని పోరాటం చేస్తూనే సమాజంలోని అణగారిన కులాలకు అండగా ఉంటూ సుదీర్ఘకాలంగా ఆయన చేసిన శ్రమ, త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్‌లతో పాటుగా మరెందరో మహనీయుల పోరాట స్ఫూర్తిని పుణికి పుచ్చుకొని సమాజంలో అట్టడుగు కులాలకు ఆత్మగౌరవాన్ని అందించిన మందకృష్ణ మాదిగన్న చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన పోరాట సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం మాదిగ జాతితో పాటు అణగారిన కులాలకు ఆత్మగౌరవాన్ని భారత ప్రభుత్వం గుర్తించినట్లుగానే భావిస్తున్నామన్నారు. కృష్ణన్నకి భారత ప్రభుత్వం ఇచ్చిన పద్మశ్రీ పురస్కారం మనందరికి దక్కినట్లుగానే భావించాలి అప్పుడే మనమందరం నిజమైన స్ఫూర్తి పొందిన వారమవుతామన్నారు.

## సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం

**దర్శి, జనవరి 27, ప్రభాతవార్త**



జైశ్రీరామ్ సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో సోమవారం దర్శి బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు కాకర్ల నాగసాయి దారి ఆధ్వర్యంలో హరిజన వాడలో సహపంక్తి భోజనాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడపాకుల శ్రీనివాసరావు, తిండి నారాయణరెడ్డి, చెరుకూరి అనిల్‌నాయుడు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేస్తాది ఆంజనేయులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం యొక్క విలువలను ఆంజనేయులు చర్చించడం జరిగింది.

## సీఐ రామారావుకి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

**ముండ్లమూరు, జనవరి 27, ప్రభాతవార్త**



దర్శి సీఐ వై.రామారావుకి ప్రజలకి ఆయన అందించిన సేవలకి జిల్లాలో మొట్టమొదటిగా డ్రోన్ కెమెరా ఏర్పాటు చేసినందుకు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు రాగా సోమవారం సీఐ కార్యాలయంలో సీఐ వై.రామారావుని ఘనంగా సన్మానించిన ముండ్లమూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ కొక్కెర నాగరాజు. టీడీపీ నాయకులు దేవినేని కోటిలు ఘనంగా సన్మానించారు. అభినందనలు తెలిపారు.

## దావోస్ పర్యటన విజయవంతం.. టీడీపీ ఆధ్వర్యంలో సంబరాలు

**సంతనూతలపాడు, జనవరి 27, ప్రభాతవార్త**

యువగళం పాదయాత్ర ప్రారంబమై రెండేళ్లు పూర్తి కావడం దావోస్ పర్యటన విజయవంతంపై సంతనూతలపాడులోని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం మండల టీడీపీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు , రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. 226 రోజుల పాటు 3132 కిలోమీటర్ల యువగలం పాదయాత్ర సోమవారానికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా యువనేత మంత్రి నారా లోకేష్‌కు సంతనూతలపాడు టీడీపీ మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా 4 రోజుల దావోస్ పర్యటనను పూర్తి చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మాజీ ఎంపీపీ వివరంగోవిందు, మండల టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు సాధినేని శ్రీరామ్మూర్తి, మండల టీఎస్టీయుసీ అధ్యక్షులుమందాడి వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్, టీడీపీ నేతలు బొడ్డపాటి చంద్రశేఖర్, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, పాటూరి రాంబాబు, రాము, చెరుకూరి బోస్, మందాడి సుధీర్, మద్దిరాల సుబ్బరావు, కుంచాల ఆంజనేయులు, మందాడి సతీష్, బొడ్డు నాగార్జున, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దాళి మాధవరావుకు సన్మానం

**చీమకుర్తి, జనవరి 27, ప్రభాతవార్త**



పలు సామాజిక సేవ, కళా రంగాలలో సేవా కార్యక్రమాలు చేపడుతున్న డాక్టర్ మద్దాలి మాధవరావును గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సన్మానించారు. చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కె. రాఘవేంద్ర, జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావులు ఘనంగా సత్కరిం చారు. మద్దాలి సేవలకు గుర్తింపుగా ఢిల్లీ, చెన్నై, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాలలో 7 సార్లు గౌరవ డాక్టరేట్లు పొందారు. అంతేకాకుండా చీమకుర్తి పట్టణంలో పోలీస్ స్టేషన్ వద్ద ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఘంటసాల విగ్రహం పక్కనే గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రామబ్రహ్మం, రమణ, ఉపాధి హామీ పథకం రాఘవ, అశోక్, చల్ల శ్రీనివాసరావు, గాలి సుబ్రహ్మణ్యం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు చీమకుర్తి క్రీడాకారుడు

**చీమకుర్తి, జనవరి 27, ప్రభాతవార్త**



జాతీయస్థాయి హాకీ పోటీలకు చీమకుర్తికి చెందిన సూర్య తేజ ఎంపికయ్యారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 19 వారి ఆధ్వర్యంలో కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ప్రకాశం జిల్లా తరఫున పాల్గొని రాష్ట్ర జట్టుకు అరికిటి సూర్య తేజ ఎంపికయ్యారు. జనవరి 29 నుంచి ఫిబ్రవరి 02 తారీఖు వరకు జార్ఖండ్ రాజధాని రాంచీలో జరిగే అండర్ 19 జాతీయ స్థాయి హాకీ పోటీలకు హాకీ ఆంధ్రప్రదేశ్ టీం తరఫున పాల్గొంటారని గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ ఫౌండర్, కోచ్ కురిచేటి వెంకట్ తెలియపరచినారు. ఎంపికైన క్రీడాకారుడు సూర్యతేజాని అండర్ 19 స్కూల్ గేమ్స్ సెక్రెటరీ చింపారెడ్డి, హాకీ ప్రకాశం అసోసియేషన్ సెక్రటరీ ఎ.సుందర్ రామిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ టి.రవికుమార్, గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు తదితరులు అభినందించడం జరిగింది.

## చంద్రపాడులో ఉచిత పశువైద్య శిబిరం

**చీమకుర్తి, జనవరి 27, ప్రభాతవార్త**




చీమకుర్తి మండల పరిధిలోని చంద్రపాడు గ్రామంలో పశుఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగానే 950 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ,13 దూడలకు, 30 ఆవులకు గేదెలకు నట్టల నివారణ చేయడం జరిగింది.3 చూడి పరీక్షలు 2 ఎద ఇంజెక్షన్లు, 10 ఎదకు రాని పశువులకు వైద్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పల్లామల్లి పశు వైద్యాధికారి డాక్టర్ టి. మనురూప్,చంద్రపాడు గ్రామం సచివాలయం పశు సంవర్ధక అసిస్టెంట్ ఏ.సునీల్ మరియు ఇలపావులూరు,గడిపత్రివారిపాలెం, బండ్లమూడి గ్రామాల సచివాలయం పశు సంవర్ధక అసిస్టెంట్స్, తొర్ర గుడిపాడు గ్రామీణ పశు వైద్యశాల సిబ్బంది, పల్లామల్లి పశు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అంజయ్యకు నివాళులు

**చీమకుర్తి, జనవరి 27, ప్రభాతవార్త**



చీమకుర్తి క్రిస్టియన్ పాలెం నివాసి వై ఎస్ ఆర్ సి పి కార్యకర్త కాకాని అంజయ్య ఆదరణ జ్ఞాపకార్థ స్తుతి కూడిక సందర్భంగా అయనకు నివాళులర్పించారు. వైఎస్ఆర్సిపి నాయకుడు, చీమకుర్తి కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య బావ ఆయన అంజయ్య చిత్ర పటంకి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిం చారు. చీమకుర్తి జడ్. పి. టి. సి. సభ్యులు వేమా శ్రీనివాసరావు, చీమకుర్తి వై ఎస్ ఆర్ సి పి నాయకులు, కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య,మాజీ జె.సి.ఎస్. నాగులప్పలపాడు కన్వీనర్ కుమ్మరి సుధాకర్, త్రిపురాంతకంమండలం జడ్.పి.టి.సి. సభ్యులు మకాం జాన్ పాల్, యమ్ ఆర్ పి ఎస్ నాయకులు చింతలపాలెం యలమంద బాబు, పాటిమీదపాలెం యమ్ పి టి సి కూడలి మాల కొండయ్య, పాస్టర్ పాటిబండ్ల దేవిడ్ పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత మేరీ డిటిల్లాకు సన్మానం

**ముండ్లమూరు, జనవరి 27, ప్రభాతవార్త**



ముండ్లమూరు ప్రకృతి వ్యవసాయ శాఖ విభాగంలో దర్శి డివిజన్ మాస్టర్ ట్రైనర్ మేరీ డిటిల్లాకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ముండ్లమూరు మండలం వేముల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ జే.ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ ఆర్‌వైఎస్‌ఎస్‌శాఖ ద్వారా పని చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి గుర్తింపు లేదని, ఈ ఏడాది జిల్లా అధికారులు గుర్తించడం హర్షించదగిన విషయమన్నారు. దర్శి డివిజన్‌లో పనిచేస్తున్న మాస్టర్ రటైనర్ మేరీ డేటిల్లాకు ఉత్తమ అవార్డు రావడం అభినందనీయ మన్నారు. ఆమె రాబోవు రోజులలో ఎన్నో పదవులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జీలు మేరదమెట్ల వేణుగోపాల్, మాలెంపాటి కోటయ్య, జి.మురళీకృష్ణ, ఎన్‌వి సుబ్బారావు, సుభాషిణి, డి.మూర్తయ్య, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ మేనేజర్ కిరణ్‌కి అవార్డు

**ముండ్లమూరు, జనవరి 27, ప్రభాతవార్త**



మండలంలోని వేముల గ్రామానికి చెందిన పి.కిరణ్ బాపట్ల జిల్లా ప్లాంటేషన్ మేనేజర్‌గా పని చేస్తూ ప్రజలకి సేవలు అందించినందుకు పని చేస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా పీడీ మేడం సమక్షంలో బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న బాపట్ల ప్లాంటేషన్ మేనేజర్ అలాగే సార్ చేతుల మీదుగా ప్లాం టేషన్ సంబంధించి పాంప్లెట్లు ఓపెన్ చేపించ డం జరిగింది. ఈ సందర్భంగా పలువురు అధికారులు, గ్రామస్తులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

## తహశీల్దార్‌ని సన్మానించిన కవలకుంట్ల

**దర్శి, జనవరి 27, ప్రభాతవార్త**



ఉత్తమ తహశీల్దార్‌గా ఎన్నికై రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న దర్శి మండల తహశీల్దార్ శ్రావణ్ కుమార్ ను నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పు కళాకారులు పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ, టీడీపీ నాయకులు పుప్పాల సురేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ ఇటువంటి అవార్డులు మరెన్నో పొందాలని మనస్ఫూర్తిగా కోరుతున్నారని అన్నారు. మండలంలో దళితుల సమస్య లపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ దళిత సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై నాగరాజుకి ఉత్తమ అవార్డు

**ముండ్లమూరు, జనవరి 27, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండల ఎస్సైగా పని చేస్తున్న వై.నాగరాజుకి 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. 2024లో జరిగిన జనరల్ ఎన్నికలలో ప్రశాంతంగా జరగడానికి సేవ చేసినందుకు ఈ ఉత్తమ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై వై.నాగరాజుని మండల పోలీసు సిబ్బంది, మండలంలోని ప్రజలు నాయకులు అభినందించారు.

## ప్రజా ఆకాంక్షలు నెరవేర్చి లోకేష్ అన్న యువగళానికి జేజేలు

### - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, జనవరి 27, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి విద్యావ్యవస్థలో పెను మార్పులు తీసుకువస్తూ ఉపాధి అవకాశాలు కోసం పరితపిస్తున్న ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజల ఆకాంక్షల వేదికగా సాగిన యాత్రను స్వాగతిద్దామని టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. సోమవారం దర్శిలోని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద కేక్ కట్ చేసి ప్రసంగించారు. వారితో పాటు నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ లోకేష్ రెండేళ్ల పాదయాత్ర ప్రజల గుండె చప్పుడూ ఆమె అభివర్ణించారు. స్వామివివేకానంద స్ఫూర్తితో సాగిన పాదయాత్ర రాష్ట్ర గతినే తిరగరాసిందని అన్నారు. యువగళం పాదయాత్ర రాష్ట్ర వ్యాప్తంగా 3,132 కిలోమీటర్లు లోకేష్ జైత్రయాత్రగా సాగింది అదే వైసీపీ పతన యాత్రగా మారింది. రెండేళ్ల నాడు ప్రారంభించిన పాదయాత్ర రాష్ట్రంలో జనసంద్రంగా మారి అరాచక విధ్వంస పాలనకు చరమగీతం పాడింది. జగన్ రాక్షస పాలనను పారద్రోలి ప్రజా ప్రభుత్వానికి బాటలు వేసింది ఇన్ని అడ్డంకులు, ఆటంకాలు సృష్టించిన మన లోకేష్ అన్న ధైర్యంగా అడ్డంకులను అధిగమిస్తూ ప్రజల పక్షాన పోరాడి పాదయాత్రను పూర్తి చేసి రాష్ట్ర సమస్యలను తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారం దిశగా నేడు కూటమి పాలన సాగుతుందన్నారు. ఆనాటి పాదయాత్రలో అంశాలనే ఎజెండాగా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి జెండాగానిరుద్యోగ యువతకు ఊపిరిగా విజన్ ఉన్న నేతగా విద్యాశాఖ మంత్రిగా అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువస్తూ ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలలో గుర్తింపు తీసుకువస్తూ ఐటీ పారిశ్రామిక రంగాలలో ఆంధ్ర రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించే దిశగా దావోస్ పర్యటనను ముగించుకుని విజన్ ఉన్న నేతగా లోకేష్ మరోసారి నిరూపించుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు నాగుల పాతశాల కోటేశ్వరరావు, కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు పిడతల నెమిలయ్య, బీజేపీ నాయకులు తిండి నారాయణరెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మోడి వెంకటేశ్వర్లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

*- నూతన విద్యా విధానాన్ని రద్దు చేయలి*

*- బహిరంగ సభలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు కే.ప్రసన్న కుమార్*

**దర్శి, జనవరి 27, ప్రభాతవార్త**




ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు కే.ప్రసన్న కుమార్ అన్నారు. సోమవారం సంఘ నాయకులు దర్శి పట్టణంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రకాశం జిల్లాకు ప్రకటించిన యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటీ, మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణం త్వరగా ప్రారంబించాలన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకంలో ఒకటైన తల్లికి వందనం పథకం వచ్చే ఏడాదికి వాయిదా వేశారన్నారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయాలన్నారు. 50 శాతం విద్య ప్రైవేటీకరించబడిందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడి ఎక్కువైందన్నారు. జీవో నెంబరు 77 రదుదన చేసి పీజీ చదివే విద్యార్థులందరికి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు రియింబర్స్ మెంట్ సౌకర్యం కల్పిస్తామని వాగ్ధానం చేసి కల్పించలేదున్నారు. సంక్షేమ వసతి గృహాలు సంక్షోభంలో ఉన్నాయన్నారు. మాజీ జిల్లా అధ్యక్షులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించాలన్నారు. జిల్లాకు కేటాయించిన యూనివర్సిటీ, ట్రిబుల్ ఐటీ నిర్మాణం ప్రారంబమే కాలేదన్నారు. మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణం అర్ధాంతరంగా మధ్యలోనే ఆపేశారన్నారు. జిల్లాలో ప్రభుత్వ రంగం బలహీనపడుతుందన్నారు. ఈ సంవత్సరంలో జరిగిన కార్యక్రమాల నివేదికను జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ చర్చకు పెట్టారు. ఎస్‌ఎఫ్‌ఐ మాజీ నాయకులు సోమయ్య, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య తమ సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవరాజు, సాయి, పాండురంగారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దర్శిలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల పుట్టినరోజు వేడుకలు

**దర్శి, జనవరి 27, ప్రభాతవార్త**



నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల పుట్టిన రోజు వేడుకలు సోమవారం నిర్వహించారు. దివ్యాంగుల సంఘం టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సందు వెంకటరావు సమక్షంలో నిర్వహించగా నియోజకవర్గంలోని ఐదు మండలాల దివ్యాంగ సంఘం నాయకులు పాల్గొని భారీ కేక్‌ను కట్ చేసి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘం నాయకులు సందు వెంకటరావు మాట్లాడుతూ గోనుగంట్ల కోటేశ్వరరావు అన్న తెలుగుదేశం పార్టీ పట్ల నియమ నిబంధనలతో పార్టీ సిద్ధాంతాలను అనుసరిస్తూ అధినేత చంద్రబాబు నాయుడు నేతృత్వంలో యువ నేత నారా లోకేష్ ఆశీస్సులతో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో దివ్యాంగ సంఘ నాయకులు పూసల ఓబయ్య, ఐదు మండలాల దివ్యాంగ సంఘ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సూరాపాపిరెడ్డి నగర్‌లో మౌలిక వసతులు కల్పించండి

**కనిగిరి, జనవరి 27, ప్రభాతవార్త**



కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సూరా పాపిరెడ్డి నగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ కాలనీ ప్రజలు ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పీసీ కేశవరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారుసమస్యలను కమీషనర్ డానియల్ జోసఫ్‌కు విన్నవించారు. సూరా పాపిరెడ్డి నగర్‌లో వీధిలైట్లు వెలగక ఇబ్బందులు పడుతున్నామని, సాగర్ పైపు లైన్ కాలనీ మీదుగా వెళ్తున్నప్పటికి తమకు బోరు నీరే దిక్కైందని వాపోయారు. సాగర్ జలాలను తమకు అందించేలా పైపులైన్ ఏర్పాటు చేయాలని కోరారు. 2012లో ప్రభుత్వం తమకు పట్టాలు ఇవ్వడం జరిగిందని కానీ ఇప్పటి వరకు మౌలిక వసతులు కల్పించడంలో మాత్రం దృష్టి సారించలేదని ఆవేదన వెలిబుచ్చారు. తక్షణమే కాలనీలో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. కనిగిరి చెక్ పోస్టు వద్ద చెరువు అలుగు వాగును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని వాటిని తొలగించాలని కోరారు. ఆక్రమణల వలన నివాస ప్రాంతాలు ముంపునకు గురి అవుతాయని ఆక్రమణకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఏడుకొండలు, పి.చెన్నమ్మ, సామ్యేలు, మధు, సుబ్బమ్మ, సుశీల, మేరీ, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలికల డిగ్రీ వసతి గృహం మంజూరుకు వినతిపత్రం అందజేత

**కనిగిరి, జనవరి 27, ప్రభాతవార్త**



కనిగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బాలికల డిగ్రీ వసతి గృహం ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామికి సోమవారం వినతిపత్రం అందజేశారు. కనిగిరిమున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ ప్రభుత్వ బాలికల వసతి గృహంమంజూరుకు వినతిపత్రం అందజేశారు. కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ శంకుస్థాపనకు వచ్చిన మంత్రిని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఘనంగా సన్మానించారు. మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి సానుకూలంగా స్పందించి, బాలికల వసతి గృహం కోసంతగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. బాలికా విద్యను ప్రోత్సహించడానికి బాలికలు మధ్యలో చదువును ఆపకుండా కొనసాగించడానికి వసతి గృహం అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషారాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి, జడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మున్సిపల్ కమీషనర్ డానియల్ జోసఫ్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ కేశవులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీలకు కేటాయించాలి

**కనిగిరి, జనవరి 27, ప్రభాతవార్త**

కనిగిరిలోని ఎస్సీల సమస్యలు పరిష్కరించాలని వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామిని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని సోమవారం డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ కోరారు. ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలను నివేదిక రూపంలో అందజేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీలకు కేటాయించాలని వారి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

28-1Pg5.qxd:28-1Pg5.qxd 01/01/01 7:57 AM Page 1



# సెంచరీ రాకెట్ ప్రయోగానికి అంతా సిద్ధం

## ఇస్రో నూతన ఛైర్మన్ నారాయణన్ షార్‌లో పర్యటన, నావిగేషన్ సేవల కోసం ఎన్‌విఎస్ 02 ఉపగ్రహం రోదసిలోకి






శ్రీహరికోటలో సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై గగనానికి గురిపెట్టిన జిఎస్ఎల్‌వి-ఎఫ్15 రాకెట్, ఇస్రో కొత్త ఛైర్మన్ వి.నారాయణన్, అంతరిక్షంలోకి ఇస్రో ప్రవేశపెట్టనున్న నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్ 02

**శ్రీహరికోట (తడ),జనవరి 27 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అత్యంత ప్రతిష్టాత్మక రాకెట్ ప్రయోగానికి సిద్ధమయింది. శ్రీహరికోట దీవిలో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పడిన తర్వాత ఉపగ్రహాలను మోసుకెళ్లే రాకెట్ల సంఖ్య 100కు చేరనుంది. ఈ కీలక ప్రయోగం ఈ నెల 29న ఉదయం 6.23 గంటలకు జరగనుంది. జిఎస్ఎల్‌వి-ఎఫ్15పేరుతో ఈ రాకెట్‌ను నిర్మించారు. భూ, జల, వాయు మార్గాలలో వాహన చోదకులకు ఉపయోగపడేందుకు నావిక్ రెండవ సిరీస్‌లో ఎన్‌విఎస్ 02 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. 2,250 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం అంతరిక్షం నుంచి జిపిఎస్ తరహా సేవలను మన దేశానికి అందించనుంది. కేవలం మన భూభాగంలోనే కాకుండా చుట్టుపక్కల 1500 కిలోమీటర్ల దూరం ఈ సేవలు అందుతాయి. భూమి నుంచి 170 కిలోమీటర్ల పెరిజి, 36,577 కిలోమీటర్ల అపోజిల జియో స్టేషనరి ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహం చేరి దేశానికి సేవలు అందిస్తుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.

**17వ జిఎస్ఎల్‌వి ప్రయోగం:** భారత శాస్త్రవేత్తలు ప్రారంభంలో జిఎస్ఎల్‌వి తరహా రాకెట్ల నిర్మాణానికి ఎంతో కష్టపడ్డారు. ముఖ్యంగా ఈ రాకెట్‌లోని కీలక దశ క్రయోజనిక్‌పై అమెరికా, రష్యా వంటి దేశాలు ఆంక్షలు విధించాయి. అవాంతరాలను తట్టుకొని స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్‌ను రూపొందించుకొని ఇస్రో సొంతంగా జిఎస్ఎల్‌వి రాకెట్లను ప్రయోగిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న జిఎస్ఎల్‌వి-ఎఫ్15 రాకెట్ ఈ సిరీస్‌లో 17వది. అభివృద్ధి చెందేటప్పుడు మూడు రాకెట్లు డి సిరీస్‌లో ప్రయోగించగా, 13వ నంబరును తప్పించి మరో 14 ఎఫ్ సిరీస్‌లో ప్రయోగించి ఉన్నారు. ప్రస్తుతం ఈ రాకెట్‌ను పూర్తి స్వదేశీసాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించారు. ఈవిధంగా 8వసారి మన సాంకేతిక పరిజ్ఞానాన్నిఉపయోగించారు. ప్రయోగ సమయంలో ఈ రాకెట్ ఎత్తు 50.9 మీటర్లు కాగా, 420.7 టన్నుల బరువు ఉంటుంది. మూడు దశలతో ఈ రాకెట్‌ను ఇస్రో రూపొందించింది.

**కొత్త ఛైర్మన్ ఆధ్వర్యంలో...**ఇటీవల ఇస్రోకు నూతన ఛైర్మన్‌గా నియమితులైన వి.నారాయణన్ ఆధ్వర్యంలో జిఎస్ఎల్‌వి-ఎఫ్15 ప్రయోగం జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక 100వ రాకెట్ ఆయనకు ఛైర్మన్‌గా తొలి రాకెట్ ప్రయోగం కావడం విశేషం. సోమవారం చెన్నై నుంచి శ్రీహరికోటకు చేరుకున్న వి.నారాయణన్ వివిధ అంతరిక్ష కేంద్రాల సందర్శనలు, గగన్‌యాన్ క్రూ మాడ్యూల్ పరిశీలన, భవిష్యత్ ప్రయోగాలపై సమీక్షలతో క్షణం తీరిక లేకుండా గడిపారు. అనంతరం మిషన్ రెడీనెస్ రివ్యూ, లాంచ్ ఆథరైజేషన్ బోర్డు సమావేశాల్లో పాల్గొన్నారు. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్‌కు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్,ఇతర సీనియర్ శాస్త్రవేత్తలు స్వాగతం పలికారు. మరో రెండురోజుల పాటు ఆయన ఇక్కడే ఉండి రాకెట్ ప్రయోగాన్ని మిషన్‌కంట్రోల్ సెంటర్ నుంచి వీక్షిస్తారు. శ్రీహరికోట నుంచి వందవ ప్రయోగం జరుగుతున్న కారణంగా షార్‌తోపాటు చుట్టుపక్కల గ్రామాల్లోనూ ఆసక్తి నెలకొంది. 5దశాబ్దాల భారత అంతరిక్ష పరిశోధనలో ఇది ఒక కీలక ఘట్టంగా భావిస్తున్నారు. ఇటీవల రాకెట్ల ప్రయోగాలు వేగం పుంజుకున్నాయి. ఎన్నో విభిన్న తరహా రాకెట్లను ఇస్రో రూపొందించి షార్ నుంచి ప్రయోగిస్తున్నారు. 100వ రాకెట్ కూడా విజయవంతమయితే శ్రీహరికోటకు ప్రపంచ వ్యాప్తంగా మరింత గుర్తింపు వస్తుందని నమ్ముతున్నారు. ఇప్పటివరకు జరిగిన 99 రాకెట్ ప్రయోగాల్లో ఏకంగా 89 ప్రయోగాలు విజయవంతం కావడం ఒక చరిత్ర. స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలతో పాటు వివిధ ప్రైవేటుసంస్థలు,యూనివర్శిటీల విద్యార్థులు రూపొందించిన 592 ఉపగ్రహాలను ఇప్పటికి అంతరిక్షంలోకి అలవోకగా చేర్చి ఉన్నారు. ఇందులో 9రీఎంట్రీ ఉపగ్రహాలు కూడా ఉండటం ఒకవిశేషం. వీటిలో చంద్రయాన్-1, మంగళయాన్-1,చంద్రయాన్-2లతో ఒకే రాకెట్‌తో 104ఉపగ్రహాలను ప్రయోగించడంతో శ్రీహరికోట ప్రపంచప్రఖ్యాతిపొందింది. కమర్షియల్‌గా నుడాలర్లపంటపండిస్తోంది. 37దేశాలకు చెందిన 433విదేశీ ఉపగ్రహాలను పంపించి కమర్షియల్ లాభాల ఆర్జనకు షార్ పునాదిగా నిలిచింది.

# మహాకుంభమేళాలో ఇప్పటి వరకు 14 కోట్ల మంది భక్తుల పుణ్యస్నానాలు



**ప్రయాగ్‌రాజ్, జనవరి 27:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. గంగా, యమున, సరస్వతీ నదులు కలిసే త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 14 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. కుంభమేళా ప్రారంభమైన జనవరి 13వ తేదీ నుంచి ఈ నెల 26వ తేదీ వరకూ త్రివేణి సంగమంలో 13.21 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడించింది. అందులో పది లక్షల మంది కల్పవాసీలు కూడా ఉన్నట్లు పేర్కొంది. ఇక సోమవారం ఉదయం 8 గంటల వరకూ దాదాపు 46.64 లక్షల మంది స్నానాలు ఆచరించినట్లు అధికారులు తెలిపారు. సంక్రాంతి రోజున ప్రారంభమైన మహా కుంభమేళా వచ్చే 26వ తేదీన మహాశివరాత్రితో ముగుస్తుంది. 45 రోజులపాటు సాగనున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల సంఖ్య 50 కోట్లు దాటుతుందని యుపి సర్కారు అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో కోట్లాది మందికి తగిన రీతిలో ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

**కుంభమేళాలో కేంద్రమంత్రి అమిత్‌షా పుణ్యస్నానం**

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాకు భారీగా భక్తులు క్యూ కడుతున్నారు. సాధారణ ప్రజలతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ కుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యమున, సరస్వతి నదీ సంగమం వద్ద పుణ్యస్నానం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యోగా గురు బాబారామ్‌దేవ్ కూడా పుణ్యస్నానమాచరించారు. కాగా, విదేశాల నుంచి కూడా భక్తులు అధికసంఖ్యలో పోటెత్తుతున్నారు.ఈ నెల 29న మౌని అమావాస్య కావడంతో 8 నుంచి 10 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు (అమృత స్నానం) ఆచరించే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తంగా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం వల్ల 12 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభించిందని అంచనా. తాత్కాలిక వైద్య శిబిరాలతో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడికల్స్, ఇతర వైద్య సిబ్బందికి అవకాశాలు లభించాయి.



# ముడా స్కాంలో ఇడి దూకుడు..

## సిఎం సిద్ద రామయ్య భార్యకు, మరో మంత్రికి నోటీసులు

**బెంగళూరు, జనవరి 27:**మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్కామ్‌లో కర్ణాటక సిఎం సిద్ధరామయ్య కుటుంబ సభ్యులు కూడా ఇరుక్కునేలా కనిపిస్తోంది.

ఈ కేసులో తాజాగా సిద్ధరామయ్య భార్య పార్వతి, కర్ణాటక మంత్రి బైరాతి సురేష్‌లకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ఇడి గతేడాది అక్టోబర్‌లో దర్యాప్తు ప్రారంభించింది. ముడా భూముల కేటాయింపు అక్రమాల్లో మనీ లాండరింగ్ కోణంలో ఇడి దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో సిద్ధరామయ్యతో పాటు ఆయన భార్య పార్వతి, ఆమె సోదరుడు బిఎం మల్లికార్జున స్వామి నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో ఇడి ఇదివరకే సిఎం సిద్ధరామయ్యకు నోటీసులు జారీ చేయడమే కాకుండా ఆయన సన్నిహితుల ఇళ్లలో సోదాలు కూడా నిర్వహించింది. ఈ కేసులో ఇడి గతంలో లోకాయుక్తకు లేఖ రాయడం వివాదాస్పదమైంది. ముడాకు చెందిన రూ.700 కోట్ల భూమిని అక్రమంగా డీ నోటిఫై చేశారని ఆరోపించింది. ఇందులో భారీ అవినీతి జరిగిందని ఆరోపించింది.

దీనిపై సిఎం సిద్ధరామయ్య మండిపడ్డారు. ఇడి రాజకీయ దురుద్దేశాలతో తన పరిధి దాటి వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ముడా స్కాం వ్యవహారంపై డిప్యూటీ సిఎం డికె శివకుమార్ కూడా స్పందించారు. ఒకే కేసులో లోకాయుక్త, సిబిఐ ఎలా విచారిస్తాయని ప్రశ్నించారు. దీని వెనుక కేంద్రం రాజకీయ దురుద్దేశం ఉందని ఆరోపించారు. ఏ కేసులోనూ రెండు దర్యాప్తు సంస్థలు అవినీతి అంశంపై విచారించకూడదని ఆయన తెలిపారు.

# మారాల్సింది సమాజమే.. ఏమీ చేయలేం!

## గృహహింస చట్ట సవరణ పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, జనవరి 27:** వరకట్నం, గృహహింస చట్టాల్లో సంస్కరణలు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సమాజమే మారాలని.. అందులో ఏమీ చేయలేమని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న వరకట్న, గృహహింస చట్టాలు దుర్వినియోగమవుతున్నాయని వాటిని సంస్కరించాలని పిటిషన్‌లో కోరారు. చట్టాలను సమీక్షించేందుకు ఓ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల బెంగళూరులో ఓ టెకీ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. చట్టబద్ధంగానే తన భార్య వేధింపులకు గురి చేస్తుందంటూ చట్టంలోని లొసుగులను బయటపెట్టాడు. టెకీ ఆత్మహత్య తర్వాత వరకట్నం, గృహహింస చట్టాల దుర్వినియోగంపై పెద్ద ఎత్తున చర్చ ప్రారంభమైంది. ఈ క్రమంలోనే చట్టంలో సంస్కరణ తీసుకురావాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. న్యాయవాది విశాల్ తివారీ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఉన్న చట్టాలను సమీక్షించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయనిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రలతో కూడిన ధర్మాసనం తిరస్కరించింది. సమాజమే మారాలని.. ఇందులో కోర్టులు ఏం చేయలేమని బెంచ్ స్పష్టం చేసింది. వివాహ నమోదు సమయంలో ఇచ్చిన కానుకలను సైతం నమోదుచేయాలని తివారీ డిమాండ్ చేశారు. దాంతోపాటు ఐపిసి సెక్షన్498ఏకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను అమలు చేయాలని కోరారు. చట్టాల్లో సం స్కరణలు తీసుకురావడం ద్వారా అమాయక వ్యక్తుల ప్రాణాలను కాపాడవచ్చని, చట్ట ఉద్దేశం సైతం నెరవేరుతుందని పిటిషనర్ పేర్కొన్నారు.

# అంతరిక్షంలో తాను గుర్తించిన గ్రహశకలానికి

# పేరు పెట్టే అవకాశాన్ని దక్కించుకున్న భారత విద్యార్థి




**న్యూఢిల్లీ, జనవరి 27:**ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన విద్యార్థి దక్ష్ మాలిక్ (14)కు అరుదైన ఘనతను సాధించాడు. తాను కనుగొన్న గ్రహశకలానికి తనే పేరు పెట్టే అవకాశాన్ని నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ అతడికి ఇచ్చింది. నాసాతో భాగస్వామి అయిన ఇంటర్నేషనల్ ఆస్టరాయిడ్ డిస్కవరీ ప్రాజెక్ట్ కింద దక్ష్ తన ఇద్దరు స్నేహితులకు 2023లో దక్ష్ మాలిక్ తన స్నేహితులతో కలిసి ఓ గ్రహశకలాన్ని గుర్తించాడు. ఇంటర్నేషనల్ ఆస్టరాయిడ్ డిస్కవరీ ప్రాజెక్ట్ కింద దక్ష్ తన ఇద్దరు స్నేహితులకు 2022లో గ్రహశకలాన్ని కనుగొనేందుకు అవకాశం లభించింది. వారి స్కూల్‌కు చెందిన ఆస్ట్రోనమీ క్లబ్ నాసా ఆధ్వర్యంలోని ఇంటర్నేషనల్ ఆస్ట్రోనమికల్ సెర్చ్ కొలా బరేషన్‌కు మెయిల్ పంపడంతో వారికి ఈ అవ కాశం లభించింది. దీంతో ఏడాదిన్నరపాటు అంతరిక్షాన్ని శోధించి 2023లో ఈ గ్రహశకలాన్ని కనుగొన్నారు. నాటి నుంచి దాని పేరు 2023 ఒజి 40గా కొనసాగుతోంది. ప్రస్తుతం దానికి శాశ్వత పేరును పెట్టే అవకాశాన్ని నాసా కల్పించింది. దీనిపై దక్ష్ మాలిక్ స్పందిస్తూ చిన్ననాటి నుంచి తనకు అంతరిక్షం గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి ఉండేదన్నారు. గ్రహాలు, సౌరవ్యవస్థకు సంబంధించిన నేషనల్ జియోగ్రాఫిక్ డాక్యుమెంటరీలు తరచూ చూసేవాడినని పేర్కొన్నారు. తాను ఎన్నాళ్లగానో కన్నకల ఇప్పుడు సాకారం అయిందని ఆనందం వ్యక్తం చేశాడు. దీన్ని కనుగొనడానికి పనిచేస్తున్న క్రమంలో తాను నాసాలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలా ఊహించుకునేవాడినని తెలిపాడు. ప్రస్తుతం తమ మనసులో డిస్ట్రాయర్ ఆఫ్ ది వరల్డ్, కౌంట్‌డౌన్ వంటి పేరు ఉన్నాయని తెలిపాడు.

# ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి..

**డెహ్రాడూన్, జనవరి 27:** బిజెపి పాలిత రాష్ట్రం ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి వచ్చింది. దానిలోని విధివిధానాలకు సంబంధించిన పోర్టల్‌ను ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ఆవిష్కరించారు. ఉమ్మడి పౌరస్మృతి ద్వారా పౌరులందరికీ సమానమైన హక్కులు, బాధ్యతలు దక్కేలా చూస్తామని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి వెల్లడించారు. ఈ రోజు ఉత్తరాఖండ్‌కే కాకుండా యావత్ దేశానికి చారిత్రాత్మకమైన రోజని దేశంలో యూసిసిని అమలుచేసిన తొలిరాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచిందన్నారు. ఉమ్మడి పౌరస్మృతి అమలుతో నిజమైన మహిళా సాధికారత కనిపిస్తుందని పేర్కొన్నారు. వారి హక్కులను కాలరాసే బాల్య వివాహాలు, ట్రిపుల్ తలాక్, విడాకులు, ఆస్తుల వారసత్వం, బహుభార్యత్వం వంటి దురాచారాలను పూర్తిగా రూపుమాపడానికి యుసిసి తోడ్పడుతుందని దామి తెలిపారు. ఉమ్మడి పౌరస్మృతి ఏ మతానికి, వర్గానికి వ్యతిరేకం కాదనే విషయాన్ని స్పష్టం చేయాలనుకుంటున్నట్లు వివరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 కింద పేర్కొన్న పలుషెడ్యూల్డ్ తెగలను దీనినుంచి దూరంగా ఉంచామని, తద్వారా ఆ తెగలు వారి హక్కులను పరిరక్షించుకోవచ్చని అన్నారు. యూసిసిలోని కీలక అంశాలు: వివాహం, విడాకులు, ఆస్తుల వారసత్వం, ఆస్తి వీలునామాల రూపకల్పన వంటి అంశాల్లో లింగసమానత్వాన్ని సాధించేలా ఉంటుంది. మతాలతో సంబంధం లేకుండా ఉత్తరాఖండ్‌లో లింగ సమానత్వాన్ని సాధించేందుకు దోహదం చేయనుంది. సహ జీవన సంబంధాలను క్రమబద్ధీకరించే నిబంధనను యూసిసిలో పొందుపరిచారు. సహజీవనం చేస్తున్నవారు ఇకపై రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందే. ఇందుకోసం ప్రభుత్వం తరఫున ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసారు. సైనికులు, వాయుసేనలో పనిచేస్తున్న వారు, యుద్ధంలో నిమగ్నమై ఉన్నవారు, నౌకాదళంలో ఉన్నవారికోసం ప్రివిలేజ్డ్ విల్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. వారు అత్యవసర పరిస్థితుల్లో ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని వీలునామాను వేగంగా, సులభంగా తయారు చేయించవచ్చు. అన్ని మతాలకు చెందిన స్త్రీ, పురుషులకు కనీస వివాహ వయస్సు ఒకేలా ఉంటుంది. అన్ని మతాల్లో బహుభార్యత్వాన్ని నిషేధించారు. హలాల్ విధానంపై నిషేధం విధించారు.






# 15 గ్యారెంటీలతో ఆప్ మేనిఫెస్టో

## డ్రైవర్ల కుమార్తెల పెళ్లికి రూ.లక్ష, ఉచిత ప్రయాణం

## నిరుద్యోగులు లేని రాజధానిగా ఢిల్లీ

## 60యేళ్లు నిండిన వారికి ఉచిత వైద్యం

**న్యూఢిల్లీ, జనవరి 27:** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి) ఎన్నికలకు సంబంధించి మేనిఫెస్టోను ప్రకటించింది. విద్యార్థులు, మహిళల ప్రయోజనాలే లక్ష్యంగా ఆప్ హామీల వర్షం కురిపించింది. పార్టీ జాతీయ కన్వీనర్ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దీనిని విడుదల చేశారు. ఉద్యోగాల కల్పన, మహిళా సమ్మాన్ యోజన, సంజీవని పథకం సహా తదితర హామీలు ఇందులో ఉన్నాయి. వృద్ధులకు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాలను కల్పిస్తామని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. వీటితోపాటు పలు సంక్షేమ పథకాలను కొనసాగిస్తామన్నారు. మొత్తం 15 గ్యారెంటీలతో మేనిఫెస్టోను విడుదల చేశారు. ఐదేళ్లలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని అన్నారు.

**ఇవీ ఆప్ గ్యారెంటీలు..** 1.నిరుద్యోగులకు లేని రాజధానిగా ఢిల్లీని మార్చడమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు ఉద్యోగాల కల్పన. 2.మహిళా సమ్మాన్ యోజన పథకం కింద అర్హులైనమహిళలకు నెలకు రూ. 2,100. 3. సంజీవని పథకం కింద.. 60 యేళ్లు నిండిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ ఉచిత వైద్యం, నీటి సరఫరా బిల్లులు మాఫీ. 4. 24 గంటల నీటి సరఫరా, యూరప్‌లో మాదిరిగా రోడ్ల నిర్మాణం, యమునా నది శుభ్రం చేయడం. 5. డా. అంబేద్కర్ స్కాలర్‌షిప్ స్కీమ్, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు ఢిల్లీ మెట్రో ప్రయాణంలో 50 శాతం రాయితీ. 6. పూజారులు, గ్రంథీలు ఒక్కొక్కరికి రూ. 18 వేలు, కౌలుదారులకు ఉచిత కరెంటుతోపాటు ఉచిత నీటి సౌకర్యం, మురుగు నీటి వ్యవస్థను పరిష్కరించడం, రేషన్‌కార్డులు మంజూరు చేయడం. 7. ఆటో, టాక్సీ, ఇ-రిక్షా డ్రైవర్ల కుమార్తెల వివాహాలకు రూ. లక్ష అందజేత, వారి పిల్లలకు ఉచిత కోచింగ్, జీవిత బీమా. 8. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్‌డబ్ల్యుఎ) లకు ప్రైవేటు గార్డులను ఆప్ అందించనుంది.

## వక్ఫ్ సవరణ బిల్లుకు పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఆమోదం

# 29న ఓటింగ్.. 31న లోకసభకు తుది నివేదిక



**న్యూఢిల్లీ, జనవరి 27:** వక్ఫ్ సవరణ బిల్లు పరిశీలన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది. విపక్ష ఎంపిలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14సవరణలను కమిటీ ఆమోదించినట్లు ప్యానెల్ ఛైర్మన్ జగదాంబిక పాల్ వెల్లడించారు. ఈ సవరణలు చట్టాన్ని మరింత శక్తివంతంగా మారుస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కమిటీలో ఎన్డీయే సభ్యులు సూచించిన మార్పులకు ఆమోదం లభించగా విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యాయి. వీటిపై ప్రతిపక్ష ఎంపిలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో కమిటీ పనిచేయలేదని విపక్ష సభ్యులు ఆరోపించారు. మొత్తంగా జెపిసి సూచించిన 14 ప్రతిపాదనల ఆమోదానికి సంబంధించి జనవరి 29న ఓటింగ్ జరగనుంది. 31న తుది నివేదిక లోక్‌సభకు అందజేయనున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం.

# అక్రమ వలసదారులు వేగంగా బయటకు

## గురుద్వారాల్లో చేపడుతున్న తనిఖీలు



**వాషింగ్టన్, జనవరి 27:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు.ఈ క్రమంలో ఆయన అనుసరిస్తోన్న విధానాలపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. అక్రమ వలసదారుల్ని గుర్తించే క్రమంలో గురుద్వారాలను వదలడంలేదు. హెమ్‌ల్యాండ్ సెక్యూరిటీకి చెందిన అధికారులు న్యూయార్క్, న్యూజెర్సీల్లోని ఈ ప్రార్థనా మందిరాల్లోనూ తనిఖీలు చేయడంపై సిక్కు సంస్థలు మండిపడుతున్నాయి. గురుద్వారాల పవిత్రతకు ఈ చర్య ముప్పుగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేర్పాటువాదులు, అధికారిక పత్రాలు లేని వలసదారులు వీటిని ఉపయోగించుకోవచ్చంటూ అమెరికా స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ట్రంప్ యంత్రాంగం ఇప్పటివరకు వందలమంది అక్రమ వలసదారులను అరెస్టు చేసింది. వీరంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా, లైంగిక నేరాలు వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారే. ఇక, అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. సైనిక విమానాల్లో వందల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బయటకు పంపించేశాం. ఎన్నికల్లో ట్రంప్ తాను ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నారు అని ఇదివరకు వైట్ హౌస్ వెల్లడించింది. మరోవైపు, అక్రమవల సలకు తాము వ్యతిరేకమని, ఎందుకంటే అది పలు రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని ఇప్పటికే భారత్ స్పష్టం చేసింది. అయితే వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికా, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసు కువచ్చే వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది. సంబంధిత డాక్యుమెంట్లను తమతో పంచుకుంటే వాటిని పరిశీలించి స్వదేశానికి తీసుకువస్తామని పేర్కొంది.



# బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా

# కుటుంబంపై యూనస్ సర్కార్ చర్యలు..

**ఢాకా, జనవరి 27:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టేందుకు అక్కడి ప్రభుత్వం వెనుకాడటంలేదు. ఇప్పటికే పలు కేసుల్లో ఆమె కుటుంబసభ్యుల పేర్లను చేర్చిన యూనస్ సర్కార్ తాజాగా ఆమె కుమార్తె సైమా వాజెద్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ పదవి నుంచి తప్పించేలా పావులు కదుపుతోంది. ప్రస్తుతం సైమా డబ్ల్యుహెచ్‌వో ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈమె ఢిల్లీ కేంద్రంగా పని చేస్తున్నారు. వృత్తి రీత్యా సైకాలజిస్ట్ అయిన సైమా నాడీ సంబంధ రుగ్మతలపై పనిచేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ ఆమెను ప్రాంతీయ డైరెక్టర్‌గా ఎంపిక చేసింది. దీంతో 2024 జనవరిలో ఆమె బాధ్యతలు చేపట్టారు. బంగ్లాదేశ్ ప్రభుత్వానికి చెందిన యాంటీ కరెప్షన్ కమిషన్ సంస్థ తన దర్యాప్తులో సైమాపై పలు ఆరోపణలు చేసింది. ఇకచర్యలు తీసుకోవడానికి వీలుగా ఆ సంస్థ పావులు కదుపుతోంది. ఆమెను డబ్ల్యుహెచ్‌వో పదవి నుంచి తప్పించేందుకు ఎసిసి ఇప్పటికే పలు చర్యలు తీసుకొంది. ఇందులో భాగంగా ఎసిసి దేశంలోని వైద్య, విదేశాంగశాఖలకు లేఖలు పంపేందుకు అంతా సిద్ధం చేశాం అని ఓ అధికారి పేర్కొన్నారు. మరోవైపు షేక్ హసీనాను అరెస్టు చేయడానికి కూడా బంగ్లాదేశ్ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. అవసరమయితే అంతర్జాతీయ మద్దతు కూడగడతామని వెల్లడించింది. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ ఇప్పటికే అరెస్టు వారెంట్లు జారీ చేసింది. ఇక ఆమెను అప్పగించాలని బంగ్లాదేశ్ న్యూఢిల్లీకి పలు మార్లు లేఖలు రాసింది. హసీనా ప్రభుత్వం అనంతరం అధికారం చేపట్టిన మహ్మద్ యూనస్ హయాంలో భారత్‌తో సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అంతేకాదు పాక్‌తో ఢాకా అంటకాగుతోందన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది.



సీఎం చంద్రబాబును కలుసుకుని కృతజ్ఞతలు తెలుపుతున్న ఆర్యవైశ్యసంఘాలు

## అధికారికంగా వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినం

### సీఎం చంద్రబాబుకు ఆర్యవైశ్య సంఘాల కృతజ్ఞతలు

**విజయవాడ., జనవరి 27, ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ రోజును ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ విదియ తిథి నాడు రాష్ట్ర కార్యక్రమం గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 181 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.ఆర్యవైశ్యులు ఎంతో పవిత్రంగా భావించే అమ్మవారి ఆత్మార్పదినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని వైశ్యసంఘాలు కోరుతున్నాయి.ఈ క్రమంలో ప్రభుత్వం ఈ దినాన్ని అధికారికంగా నిర్వహణకు ఉత్తర్వులు ఇవ్వడంపై ఆర్యవైశ్య సంఘాలు సీఎం చంద్ర బాబుకు ధన్యవాదాలు తెలిపాయి. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి(పారేపల్లి) రాకేష్ ఆధ్వర్యంలో సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన ఆర్యవైశ్య సంఘాల ప్రతి నిధులు కలుసుకున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై సీఎంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ రోజును అధికారికంగా నిర్వహించాలని ఎన్నికల ప్రచార సమయంలో చంద్రబాబును ఆర్యవైశ్య సంఘాలు కోరగా మేనిఫెస్టోలో ఈ మేరకు హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చుతూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు ఇచ్చింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు ఇరు కుల రామకృష్ణ,ఆరవీటి నిర్మల, సేగు షణ్ము ఖం, ఎంవీబీ,గురు బ్రహ్మం తదితరులు ఉన్నారు.




సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు

## పాఠశాలలపై పర్యవేక్షణకు క్లస్టర్ విధానం

### విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటే సమీప పాఠశాలల్లో విలీనం

### రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు

**తిరుపతి కలెక్టరేట్, జనవరి 27 ప్రభాతవార్త:** పాఠశాలలపై పర్యవేక్షణ పెంచేందుకు క్లస్టర్ విధానాన్ని తీసుకుని వచ్చినట్లు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి. విజయరామరాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక మహతి ఆడిటోరియంలో పాఠశాల విద్య బలోపేతం, నూతన విద్యావిధానంపై రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు తిరుపతి, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, సుమిత్ కుమార్, తిరుపతి, చిత్తూరు జిల్లాల విద్యాశాఖాధికారులు కె.వి ఎన్ కుమార్, వరలక్ష్మి, ఎంఈవోలు, క్లస్టర్ హెచ్ఎంలతో కలిసి ప్రాంతీయ సదసఘ్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ డైరెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యలో తీసుకొస్తున్న మార్పులు, జీవో 117 రద్దు, నూతనంగా తీసుకొచ్చిన క్లస్టర్ విధానంతో కలిగే ప్రయోజనాలు తదితర వాటి గురించి వివరించారు. స్కూల్ క్లస్టర్ విధానంలో ఆ క్లసర్ పరిధిలోని స్కూళ్ళపై మండల స్థాయి అధికారి పర్యవేక్షణ చేస్తున్నారని, దీని వలన సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. అందుకే క్లస్టర్ విధానాన్ని తీసుకొచ్చామని, దీని వలన ఆయా క్లస్టర్ పరిధిలోని స్కూళ్ళపై ఆ క్లస్టర్ హెచ్ఎం ప్రతి రోజు పర్యవేక్షణ చేయడంతో ప్రయోజనం ఉంటుందన్నారు. అయితే ఇక్కడ ఎంఈవోలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు ఉంటాయని, ఎవరూ ఆందోళన చెందకూడదని, ఎంఈవోల పవర్స్ వారికే ఉంటాయని చెప్పారు. ఇకపై మండల విద్యాధికారుల బదిలీలకు కౌన్సిలింగ్ ఉండదని, తహశీల్దార్లు, ఎంపీడీవోల బదిలీల మాదిరిగానే ఉంటాయన్నారు. స్కూళ్ళ ఎన్‌రోల్‌మెంట్‌ల్లో తప్పులు ఉంటున్నాయని, వాస్తవమైన వివరాలు మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి పంచాయతీని ఓ మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే పాఠశాలల బలోపేతానికి నిరంతర కృషి జరుగుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్య బలోపేతాన్ని లక్ష్యంగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర, మీనా, తిరుపతి, శ్రీ కాళహస్తి ఆర్డీవోలు రామ్మోహన్, భాను ప్రకాష్‌రెడ్డి, కడప ఆర్‌జేడీ శ్యాముల్, డెప్యూటీ డీఈవోలు, ఎంఈవోలు, క్లస్టర్లు, హెచ్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ప్రపంచశ్రేణి ఇంధన పరివర్తన కేంద్రం

### బ్యూరో ఆఫ్ ఎనర్జీ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మధ్య ఎంఒయు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** దేశంలో తొలిసారిగా ఇంధన పరివర్తనపై ప్రపంచ స్థాయి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. వాతావరణ మార్పులను సమర్థవంతంగా ఎదుర్కోవడమే లక్ష్యంగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ, ఇంధన పరిశోధన సంస్థతో కలిసి దీన్ని చేపట్టింది. దీనికి సంబంధించి ఈ రెంటి మధ్య హైదరాబాద్‌లో సోమవారం హైదరాబాద్‌లో అవగాహనా ఒప్పందం కుదిరింది. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. దీని ప్రకారం ఉద్గారాల తగ్గింపు మార్గాలు, కీలకమైన రంగాల్లో గ్రీన్ హౌస్ ఉద్గారాల ప్రాథమిక అంచనా సహా ఇంధన పరివర్తన మార్గాలపై పరిశోధలు, విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ సామర్థ్యాలు పెంచడం, వీలైనంత నష్టాలను తగ్గించడం, రియల్ టైం ఇంధన పర్యవేక్షణ కోసం ఏఐ, ఐవోటీ వంటి విధానాలను అభివృద్ధి చేయడం, ఉపాధి అవకాశాలు, పర్యావరణ ప్రయోజనాలు సహా ఇంధన పరివర్తన వల్ల కలిగే సామాజిక, ఆర్థిక ప్రభావాలను మదింపు చేయడం, పరిశ్రోధనా అధ్యయనాల ద్వారా పరిపూర్ణ ఆర్తిక విధానాలను ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఖట్టర్ మాట్లాడుతూ ఈ కేంద్రం ఏర్పాటు నిర్ణయం సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో దేశ చిత్తశుద్ధిని తెలియచేస్తుందన్నారు.

స్వచ్ఛ ఇంధనానికి మారే విషయంలో అత్యాధునిక పరిశోధనలు, సహకారం, నవీన ఆవిష్కరణలకు ఈ కేంద్రం ఉత్ప్రేరకంలా పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కేంద్ర విద్యుత్ శాఖ అదనపు కార్యదర్శి నాగులపల్లి శ్రీకాంత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించకుంటే సిఎం, మంత్రుల నివాసాలను ముట్టడిస్తాం

### తెలంగాణ సర్పంచుల సంఘం జెఎసి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఫిబ్రవరి 5న ముఖ్యమంత్రి, మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని తెలంగాణ సర్పంచుల సంఘం జెఎసి అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సకాలంలో బిల్లులు పలువురు సర్పంచ్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, అయినా ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. ఒక్క స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారానే రూ.650కోట్లు రావాల్సి ఉందని, ఆర్థిక శాఖలో ఓఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తి కమిషన్లు ఇచ్చిన కాంట్రాక్టర్లకే బిల్లులు చెల్లిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఏసీబీతో పాటు ప్రభుత్వం విచారణ జరిపించాలన్నారు.

ఫిబ్రవరి 5న జరిగే ముఖ్యమంత్రి, మంత్రుల ఇండ్ల ముట్టడి కార్యక్రమానికి రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన అన్ని గ్రామాల సర్పంచ్లు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షులు గుంటి మధు సూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు రాంపాక నాగయ్య, నర్సింహానా యక్, సహాయ కార్యదర్శి మేడబోయిన గణేశ్ ముదిరాజ్, పూర్ణచందర్‌గౌడ్, జూలకంటి మమత బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక అవకాశాలను వినియోగించుకోవాలి

### పర్యాటక అభివృద్ధికి కొన్ని నిబంధనలు సడలించాలి : శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు



సోమవారం విశాఖలో పర్యాటక బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి దుర్గేష్. చిత్రంలో శాసనసభ స్పీకర్ అయ్యనపాత్రుడు తదితరులు

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోలేక పోతున్నామని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. సోమవారం నగరంలో జరిగిన రీజనల్ ఇన్వెస్టర్ సమితిలో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు పర్యాటకానికి అనువుగా ఉన్నాయని, ఆయా ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. లంబసింగి భద్రాచలం మధ్య దట్టమైన అటవీ ప్రాంతం ఉందని ఈ ప్రాంతానికి అనుకూలంగా పర్యాటక ప్రాజెక్టును రూపొందించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కాగా గిరిజన ప్రాంతాలలో పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటుకు కేవలం గిరిజన ప్రజలకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారని, వివిధ కారణాలవల్ల వారు ప్రాజెక్టు చేయలేకపోతున్నారని, దీనికి సంబంధించి ఉన్న చట్టాన్ని సవరిస్తే గిరిజన ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని స్పీకర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు దరఖాస్తులు చేసుకుంటే వాటిని అధికారులు సంవత్సరం వరకు పరిష్కరించడం లేదని, ఇకపై అలా కాకుండా నెల రోజుల్లో ఆ ప్రాజెక్టుకు అనుమతి వస్తుందో, రాదో తేల్చి చెప్పాలని అధికారులను ఆదేశించారు. అలాగే విశాఖ బీచ్ లో బీచ్ కబడ్డీ బీచ్ వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రానికి పర్యాటకులను ఆకర్షించేందుకు కొన్ని నిబంధనలను సడలించాలని సూచించారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా విశాఖలో ప్రాంతీయ పర్యాటక సదస్సు ఏర్పాటు చేశామని చెప్పారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించామని, టూరిజం రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయం అని మంత్రి దుర్గేష్ చెప్పారు. విశాఖపట్నం, తిరుపతి, అమరావతి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో 825 రూమ్‌లు ఏర్పాటుకు ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారని తద్వారా టూరిజం రంగంలో 2,567 ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఈ సదస్సులో రూ.1,217 కోట్ల విలువైన 8 పర్యాటక ప్రాజెక్టుల ఎంవోయూలపై సంతకం చేశామని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే విశాఖ కేంద్రంగా క్రూయిజ్ హబ్ ఏర్పాటు చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు ఐదేళ్లలో రాష్ట్రంలో 50,000 రూమ్‌లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అందులో భాగంగా నేడు కుదుర్చుకున్న విలువైన 6 ఎంవోయూలను తొలిమెట్టుగా భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఇటీవలే నూతన పర్యాటక పాలసీ 2025-29 తీసుకువచ్చామని మంత్రి దుర్గేష్ తెలియజేశారు దరఖాస్తులు సమర్పించిన నెలరోజుల్లోనే సాధ్యాసాధ్యాలను పూర్తిగా పరిశీలించి ఎస్ ఆర్ నో చెప్పేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**పీ4 విధానంలో పర్యాటకాభివృద్ధి**

గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలు, అనాలోచిత నిర్ణయాల వల్ల పర్యాటక రంగ అభివృద్ధికి నోచుకోలేదని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటక రంగానికి ఆదాయం వచ్చే హోటళ్లను కూలగొట్టి స్వంత అవసరాల కోసం రాజప్రసాదాల్లాంటి ప్యాలెస్‌లు నిర్మించడం దారుణం అన్నారు. పర్యాటక అభివృద్ధిలో మంత్రి కందుల దుర్గేష్ చురుకైన పాత్ర పోషిస్తున్నారని పర్యాటక సెక్రటరీ అజయ్ జైన్ అన్నారు. పర్యాటక శాఖ, కార్పొరేషన్ కు మంత్రి దుర్గేష్ అద్భుతమైన సహకారం అంది స్తున్నారని ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ చెప్పారు ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అరకు చలి ఫెస్టివల్ బ్రోచర్ విడుదల చేశారు.

కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారా యణ మూర్తి, విజయనగరం జిల్లా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరీంద్రప్రసాద్, అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, జీసీసీ ఎండీ, హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరాస్వామి, గిరిజన కో - ఆపరేటివ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కల్పన కుమారి, ఏపీ ట్రావెల్ అండ్ టూర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు విజయ్ మోహన్, ఏపీటీడీసీ బోర్డు మెంబర్స్, టూరిజం ఈడీ పద్మావతి, ఏపీటీడీసీ, ఏపీ టూరిజం అథారిటీ అధికారులు, ఇన్వెస్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

## మన్నవరానికి పూర్వ వైభవం: ఎంఎల్ఏ బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువకులు, ఉద్యోగవకాశాల కోసం నిరీక్షిస్తున్న యువతీ యువకులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సోమవారం తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాటును పరిశీలించిన ఆయన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఏడాది మహాశివరాత్రికి రూ.5 కోట్లు ఖర్చు చేసినట్లు రికార్డులు చెబుతున్నాయని ఇందులో సగానికి పైగా అప్పటి పాలకులు పప్పు బెల్లాల్లా పంచుకున్నారని తమ అనుచరులకు కట్టబెట్టారని సుధీర్‌రెడ్డి ఆరోపించారు.

**మన్నవరం పరిశ్రమలకు పూర్వ వైభవం:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని యువతీ యువకులకు ప్రత్యేక్షంగా పరోక్షంగా సుమారు పది వేల మందికి ఉపాధి కల్పించుటకు ఆరువేల కోట్లతో ఎన్‌టిపిసి కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా ఇక్కడ విద్యుత్ ఉత్పత్తి కారకాల తయారికి భారీ పరిశ్రమను తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 2009లో సాధించారన్నారు.కానీ ఆచరణలో అది అమలు జర గలేదు. ఈ పరిశ్రమకు ప్రభుత్వం ఎకరా రూపాయి లెక్కన సుమారు 800 ఎకరాలను కేటాయించి రిజిస్ట్రేషన్ చేసారన్నారు. అయితే ఎన్‌టిపిసి,కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టిన భెల్ ప్రాజెక్టు అటకెక్కింది. గతంలో (2014-19) తాము పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి కోసం వత్తిడి తెచ్చామన్నారు.ఈ ప్రాజెక్టుకు రాజకీయ గ్రహణంతో ముందుకుసాగలేదన్నారు.ఈ పరిశ్రమకు సంబంధించి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, యువ నాయకుడు నారాలోకేష్ దృష్టికి తెచ్చామని ఒరెండేళ్ళ క్రితం నారాలోకేష్ యువగళం పాదయాత్రలో శ్రీకాళహస్తికి వచ్చినపుడు కూడా ఆయన దృష్టికి తెచ్చామన్నారు. ఈ పరిశ్రమ ముందుకు సాగలేదు కాబట్టి 40 ఎకరాలు వారికి కేటాయించి మిగిలిన భూములను స్వాధీనానికి కలెక్టర్‌కూడా పరిశీలించారన్నారు. ఇక్కడ భూములను స్వాధీనం చేసుకొని పరిశ్రమలకు కేటాయించనున్నట్లు వివరించారు.ఇప్పటికే ఒరెండు భారీ పరిశ్రమలు ఇక్కడకు రావటానికి సుముఖంగా ఉన్నారన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన మౌళిక సదుపాయాలను ప్రభుత్వం సింగిల్ విండో విధానం ద్వారా అనుమతిస్తామన్నారు.ఇక్కడ పరిశ్రమలు వస్తే ఇటు శ్రీకాళహస్తి, అటు వెంకటగిరి నియోజకవర్గ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని సుధీర్‌రెడ్డి వివరించారు. శాసనసభ్యులు సమన్వయంతో పని చేస్తామన్నారు. మన్న వరానికి పూర్వ వైభవంతో పాటు ఈ మండలంలో అపాచి పరిశ్రమ పునాదులకే పరిమితమై ఉందని ఆ పారిశ్రామిక వెత్తలతో చర్చిస్తామని సుధీర్‌రెడ్డి వివరించారు. ప్రజలు తమపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తామని సుదీర్‌రెడ్డి వివరించారు.



## యుజిసి మార్గదర్శకాలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

### వాటిని వ్యతిరేకిస్తున్నాం: తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కొత్తగా ప్రతిపాదించిన వీసీ నియామకాలతో పాటు.. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ఉన్నత విద్యామండలి వ్యతిరేకించింది. సమాఖ్య స్ఫూర్తికి భిన్నంగా యూజీసీ వ్యవహరిస్తోందని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్టారెడ్డి తెలిపారు. సోమవారం మాసాబ్‌ట్యాంక్ లోని కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌తో కలిసి కలిసిన మీడియాతో మాట్లాడారు.ప్రభుత్వ యూనివర్సిటీ లకు రూపాయి ఇవ్వరు కానీ రెగ్యులేషన్స్ పేరుతో పెత్తనం చెలాయించడమేంటనీ బాలకిష్టారెడ్డి యూజీసీని ప్రశ్నించారు. ఫ్యాకల్టీ, వైస్‌చాన్స్‌లర్ల నియామకంపై యూజీసీ విడుదల చేసిన డ్రాఫ్ట్ మార్గదర్శకాలతో వర్సిటీల స్వతంత్రత దెబ్బతిం టుందన్నారు. కొత్త మార్గదర్శకాలతో వీసీల నియాకమకం కేంద్రం చేతుల్లోకి వెళుతుందన్నారు. ఈ మార్గదర్శకాలతో జరిగే నష్టంపై ఓ నివేదికను తయారుచేసేందుకు కమిటీ వేశామని, ఈ నివేదిక రాగానే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేస్తామన్నారు. యూజీసీ మార్గదర్శకాలను కేరళ, తమిళనాడు సహా పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని.. త్వరలోనే తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున యూజీసీకి లేఖరాస్తారని తెలిపారు. యూజీసీ తీరుపై, మార్గదర్శకాలపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ లేఖలు రాయాలని రాష్ట్రంలోని యూనివర్సిటీలకు చెబుతామన్నారు. యూజీసీ ప్రతిపాదించిన ముసాయిదా అమల్లోకి వస్తే వర్సిటీల్లో వీసీల నియామకాల్లో రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండదని, కేంద్రం ఎవరినైనా నియమించొచ్చని తెలిపారు. గ్రాడ్యుయేషన్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)లో అర్హత సాధించిన సబ్జెక్టుతో ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాధించే అవకాశం సరైంది కాదన్నారు. తద్వారా విద్యార్థులకు సరైన బోధన అందదన్నారు.డిగ్రీలో సిలబస్ మార్పు కోసం ఇప్పటికే రెండు మూడుసార్లు సమావేశాలను నిర్వహించామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సిలబస్‌ను పూర్తి చేసి యూనివర్సిటీలకి పంపిస్తామన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా.. ఉపాధి అవకాశాలు ఉండేలాగా సిలబస్‌ను రూపొందిస్తున్నట్టు ప్రొఫెసర్ బాలికిష్టా రెడ్డి తెలిపారు.

## అల్ప్రాజోలం తయారీదారుడి రూ.30 కోట్ల ఆస్తుల జప్తు

### వివరాలు వెల్లడించిన టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** కల్తీ కల్లు తయారీలో వాడే అల్ప్రా జోలంను తయారుచేస్తూ దానిని తనకు పరిచయమున్న కల్లు కాంపౌండ్లకు విక్రయిస్తున్న గుడికాడి లింగంగౌడ్ (38)కు సంబంధించి రూ. 30 కోట్ల ఆస్తులను తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) జప్తు చేసింది. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా సోమవారం మీడియాకు వెల్లడించారు. సైబరాబాద్‌లోని కొండాపూర్‌కు చెందిన లింగం గౌడ్‌ను గత ఏడాది మార్చి నె లలో అల్ప్రాజోలం విక్రయిస్తున్న కేసులో మాదాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. అప్పట్లో అతని వద్ద భారీగా అల్ప్రాజోలం పట్టుబడింది. కాగా ఉస్మానియా యూని వర్సిటీ నుంచి ఆర్గనిక్ కెమిస్ట్రీలో పిహెచ్‌డి పట్టా అందుకున్న లింగం గౌడ్ సమాజానికి మేలు చేయాల్సింది పోయి ద్రోహం తలపెట్టాడు.

విజయవాడలో ఏకంగా అల్రా ప్రజోలం ఫ్యాక్టరీని 2021లో ఏర్పాటు చేసి తెలుగు రాష్ట్రాల్లో తనకు తెలిసిన కల్లు కాంపౌండ్ల నిర్వాహకులకు కల్తీ కల్లు తయారీ కోసం అమ్మేవాడు. కాగా అల్ప్రాజోలం విక్రయించే క్రమంలో ఇతను తన కంపెనీ భాగస్వామి కిరణ్ కుమార్‌తో పేట్ బషీరాబాద్ పోలీసులకు దొరికిపోయాడు.

అంతకు ముందే లింగం గౌడ్ పలుమార్లు అరెస్టయి వుండడంతో అతని ఆస్తుల జప్తుకు చెన్నైలోని కేంద్ర నార్కోటిక్ విభాగానికి టి.నాబ్ లేఖ రాయగా అక్కడి నుంచి అనుమతి లభించింది.

దీంతో టి.నాబ్ లింగం గౌడ్‌కు సంబంధించి శంకరంపేట్‌లోని 5.950 ఎకరాల పట్టా భూమి, సూరారంలోని 142 చదరపు గజాల విస్తీర్ణం గల 7.20 లక్షల రూపాయల ఇల్లు, కొండాపూ ర్‌లోని 28.76 లక్షల రూపాయల ప్లాట్ శంకరంపేట్‌లో గల వ్యవసాయ పొలం 0.0300 ఎకరాల పొలాన్ని దీంతో పాటు రామాయం పేట, చేగుంటలో గల రెండు ఓపెన్ ప్లాట్లు రామాయం పేటలోని వ్యవసార పొలం, మహారాష్ట్రలోని ఔరంగా బాద్‌లోని 1.20 ఎకరాల వ్యవసాయ పొలం, బ్యాంకులలో గల కొంత నగదును జప్తు చేశారు. వీటి విలువ 30 కోట్ల రూపాయలుగా తేలింది.

## హైదరాబాద్‌లో అగ్రి, హార్టికల్చర్ మేళా

### 30వ తేదీ నుండి ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** అగ్రికల్చర్, హార్టీకల్చర్ ఉత్పత్తులతో 17 వ గ్రాండ్ నర్సరీ మేళా పేరుతో ఆల్ ఇండియా హార్టీకల్చర్ మేళాను నిర్వహిస్తున్నట్లు మేళా ఇన్‌ఛార్జి ఖలీద్ అహ్మద్ తెలిపారు. దీనికి సంబంధించి హైదరాబాద్‌లోని మంత్రులు నివాసంలో గ్రాండ్ నర్సరీ మేళా బ్రోచర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హార్టీకల్చర్ డైరెక్టర్ యాస్మీన్ బాషా ఆవిష్కరించారు. నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 3 తేదీ వరకు 5 రోజుల పాటు ప్రదర్శన ఉంటుందన్నారు. టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ సిస్టమ్ వంటి కొత్త పద్ధతులను షోలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మేళాను ప్రదర్శిస్తామన్నారు.

## రైతుల ఖాతాల్లో రూ.569 కోట్లు జమ

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైతుల ఖాతాలలో రూ.569 కోట్లు జమ చేసినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఈ మొత్తాన్ని రాష్ట్రంలోని 4,41,911 మంది రైతులకు సంబంధించి 9,48,333 ఎకరాల భూమికి సోమవారం జమ చేసినట్లు ఒక ప్రకటనలో చెప్పారు. సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రూ.6 వేల చొప్పున అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా పథకాన్ని ఇస్తున్నామన్నారు. ఒక్కో జిల్లాలో ప్రతి మండలానికి ఒక్కో గ్రామం చొప్పున మొదట విడుదల చేసినట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో రూ.14.49 కోట్లు, కొత్తగూడంలో రూ.39.07 కోట్లు, హన్మకొండలో రూ.14.30 కోట్లు, జగిత్యాలలో రూ.39.07 కోట్లు, జనగామలో 15.91 కోట్లు, భూపాలపల్లిలో రూ.8.67 కోట్లు, గద్వాలలో రూ.12.47 కోట్లు, కామారెడ్డిలో రూ.8.35 కోట్లు, కరీంనగర్‌లో రూ.15.96 కోట్లు, ఖమ్మంలో రూ.28.42 కోట్లు, ఆసిఫాబాద్‌లో రూ.8.62 కోట్లు, మహబూబాబాద్‌లో రూ.18.14కోట్లు, మహబూబ్‌నగర్‌లో రూ.17.27 కోట్లు, మంచిర్యాలలో రూ.8.72 కోట్లు, మెదక్‌లో రూ.14.06 కోట్లు, మేడ్చల్‌లో రూ.14 కోట్లు, ములుగులో రూ.8.26 కోట్లు, నాగర్ కర్నూల్‌లో రూ.23.05 కోట్లు, నల్లగొండలో రూ.46.93 కోట్లు, నారాయణపేటలో రూ.13.87 కోట్లు, నిర్మల్‌లో రూ.10.56 కోట్లు, నిజామాబాద్‌లో రూ.46.93 కోట్లు, పెద్దపల్లిలో రూ.10.14 కోట్లు, సిరిసిల్లలో రూ.12.26 కోట్లు, రంగారెడ్డిలో రూ.20.32 కోట్లు, సంగారెడ్డిలో రూ.24.15 కోట్లు, సిద్దిపేటలో రూ.36.76 కోట్లు, సూర్యాపేటలో రూ.37.84 కోట్లు, వికారాబాద్‌లో రూ.11.18 కోట్లు, వనపర్తిలో రూ.12.25 కోట్లు, వరంగల్‌లో రూ.12.86కోట్లు,భువనగిరి జిల్లాలో రూ.26.95 కోట్ల విడుదల చేయడం జరిగిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా పంట పెట్టుబడి సహాయాన్ని పెంచి రైతు భరోసా పథకాన్ని కూడా మొదలు పెట్టడం జరిగిందని, రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసాని అందచేస్తామని చెప్పారు.

## సైబర్ నేరాల నివారణకు ఫిబ్రవరి 18, 19వ తేదీల్లో ఉన్నతస్థాయి సదస్సు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** దేశంలో నానాటికి పెరిగిపోతున్న సైబర్ నేరాలను పటిష్టంగా నివారించేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వచ్చే నెల 18, 19వ తేదీలలో హైఐసిసిలో ఉన్నతస్థాయిలో సదస్సు నిర్వహిస్తోంది.

ఇందుకు సంబంధించిన కర్టన్‌రైజర్ కార్యక్రమం కమాండ్ కంట్రోల్‌లోని సైబర్ సెక్యూరిటీ బ్యూరో కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించారు.

ఈ విభాగం డిజి శిఖా గోయల్ నేతృత్వంలో ఈ కార్యక్రమంజరిగింది.

## ఎల్ఐసిలో రిపబ్లిక్ డే వేడుకలు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రిపబ్లిక్ డేను పురస్కరించుకుని హైదరాబాద్ ఎల్ఐసి జోనల్ కార్యాలయలో జెడ్ఎం పునీత్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎల్ఐసిలో సాంకేతిక పురోగతి పాలసీదారులకు ఉత్తమ సేవలను అందించడంలో సహాయ పడుతోందన్నారు. కస్టమర్ సాధ్య మైనంత తక్కువ సమయంలో సేవ లను పొందేం దుకు వీలు కల్పిం చే అనేక సౌకర్యాలు వచ్చా యని చెప్పారు. మారుతున్న సామాజిక, ఆర్థిక దృ ష్టాంతంలో, జాతీ య ప్రయోజనాల ఎజెండా ఎక్కువగా వర్కింగ్ గ్రూపుల క్రియాశీల భాగస్వామ్యం ద్వారా నిర్ణయించబడుతుందని తెలిపారు. ఏజెంట్లు మరియు ఉద్యోగులు నిజాయితీ మరియు అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు, ఇది దేశాన్ని బలోపేతం చేయడా నికి మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.సతీష్, భరద్వాజ్, జోసెఫ్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

28-1P𝔻g7exHMNWJQET.qxd:28-1P𝔻g7exHMNWJQET.qxd 01/01/01 8:59 AM Page 1



## నాగోబా జాతరకు సకల ఏర్పాట్లు

### గిరిజనులు పూజావిధానం గొప్పది

### మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ఆదిమ గిరిజనుల ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నాగోబా జాతర ఉత్సవాలకు ప్రారంభ సూచకంగా నిర్వహించే మహాపూజను పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. నాగోబా జాతరను పురస్కరించుకుని గిరిజనులు అత్యంత నిష్ఠతో ఆచరించే పూజా విధానం గొప్పదని మంత్రి అన్నారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 4 వరకు 8 రోజుల పాటు ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ లో నిర్వహించే ఆదిశేషుని నాగోబా జాతర దేశంలోనే రెండో అతిపెద్ద గిరిజన జాతర కావడం తెలంగాణకు ప్రత్యేకతను తెచ్చిపెట్టిందని మంత్రి సురేఖ అన్నారు. దేశంలోని వేర్వేరు రాష్ట్రాల నుంచి జాతరకు తరలి వచ్చే గిరిజన భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. నాగోబా దయతో రాష్ట్రం పాడిపంటలతో వర్ధిల్లాలని, సదా శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

## గద్దర్‌ను గతంలో కెసిఆర్ అవమానించారు

## ఇప్పుడు బండి సంజయ్ కూడా..

### బిఆర్ఎస్, బిజెపి భావాజాలం ఒక్కటే: ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్



సోమవారం సిఎల్‌పి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** గద్దర్‌ను ప్రగతి భవన్ దగ్గర ఎండలో కూర్చోబెట్టి కెసిఆర్ అవమానించారు, ఇప్పుడు బండి సంజయ్ అదే ధోరణితో మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం సిఎల్‌పి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి భావజాలం ఒక్కటే, ఆ రెండు పార్టీలు అంతర్గత ఒప్పందంతో పనిచేస్తు న్నాయని ఆయన ఆరోపించారు. గద్దర్‌ను కేంద్రమంత్రి బండి సంజయ్ అవమానించారు. గద్దర్ తెలంగాణ వాది. తన ఆట, పాటతో తెలం గాణ ఉద్యమంలో ఎంతోమందిని చైతన్యపర్చారు. గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వొద్దని అనడం సరైనది కాదని ఆయన అన్నారు. ఈటల రాజేందర్ కూడా వామపక్ష భావజాలం నుంచి వచ్చిన నాయకుడే, ఆయన బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవికి అనర్హుడా? అని ప్రశ్నించారు. వామపక్ష భావజాలం ఉన్న నాయకులను బిజెపిలో చేర్చుకొని ఎంపిలు, ఎమ్మెల్యేలు చేయ లేదా? అని నిలదీశారు. రాష్ట్రవ్యాప్తంగా 600 గ్రామాల్లో నాలుగు సంక్షేమ పథకాల అమలు విజయవంతంగా ప్రారం భమైందని ఆయన ప్రకటించారు. పదేళ్ల కళ్ల కాయలు కాచేలా జనం రేషన్‌కార్డుల కోసం ఎదురుచూశారని, వారి కళ్లలో రేషన్‌కార్డులు వస్తున్నా యని ఆనందభాష్పాలు తిరుగుతున్నాయని అన్నా రు. అసహనంలో బిఆర్ ఎస్ నాయకులు మతిలేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

## అసెంబ్లీలో రిజర్వేషన్లపై చట్టం చేశాకే ఎన్నికలకు వెళ్లాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేసి, సుప్రీంకోర్టు అనుమతితో ఎన్నికలకు పోవాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. అందుకు వెంటనే అసెంబ్లీ సమావేశాలు నిర్వ హించాలన్నారు. సోమవారం నగరంలో మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో బిసి సంక్షేమ సంఘం ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధన కోసం జరిగే ఉద్యమానికి అన్ని పార్టీలు కలిసికట్టుగా రావాలని పిలుపు నిచ్చారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమం వచ్చినప్పడే బీసీల బతుకులు మారుతాయని వెల్లడించారు.

## బిజెపి పాట పాడితే, జైకొడితే పద్మ అవార్డులా?!

### ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** బిజెపి పాట పాడిన వారికి, బిజెపికి జై కొడితేనే పద్మ అవార్డులు ఇస్తారా?అని కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మీరు క్యాబినెట్ మినిస్టర్ వా..కార్పొరేటర్ వా? అని నిలదీశారు. బిజెపి భావజాలం ఉన్నవారికి పద్మ అవార్డులు ఇస్తామనడం తగదని అన్నారు. రాష్ట్రపతిని, ప్రధాన మంత్రి పదవులను చిన్నతనం చేసినట్టుగా ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా ఒక భావజాలం కోసం పనిచేసిన వారే అని ఆయన అన్నారు. గద్దర్ కూడా గతంలో వెనుకబడిన వర్గాల కోసం ఉద్యమం చేసినవారేఅని సూత్రీకరించారు. పరేడ్ గ్రౌండ్లో మోడీ మీటింగ్ కూడా గద్దర్ వచ్చింది మీరు మర్చిపోయారా అని ఆయన అన్నారు. బండి సంజయ్ మీ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి అని చెప్పారు. నిష్పక్ష పాతంగా ఇవ్వాల్సిన అవార్డులు మీ వ్యాఖ్యల వల్ల మీ ప్రభుత్వాన్ని కించపరిచేలా ఉన్నాయని అన్నారు.

## వేసవిలో డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా

### పర్యవేక్షణకు నోడల్ అధికారుల నియామకం

### ఎస్పీడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రానున్న వేసవి కాలంలో పెరిగే డిమాండుకు తగినట్లుగా కరెంటును సరఫరా చేసేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలో (ఎస్పీడీసీఎల్) చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వేసవి కాల కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పనులు సకాలంలో పూర్తి చేయడంతో పాటు, సమ్మర్ లో వివిధ జిల్లాల పరిధిలో జరిగే విద్యుత్ సరఫరా తీరుతెన్నులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నట్లు ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ ఆదేశాలు జారీ చేశారు. ఇందుకుగాను ఈ పర్యవేక్షణ నిమిత్తం పలువురు అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమిస్తున్నట్లు తెలిపారు. సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ డా. యెన్ నరసింహులును నాగర్ కర్నూల్ జిల్లాకు, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ నంద కుమార్ సంగారెడ్డికి, డైరెక్టర్ కమర్షియల్ కే సాయి బాబా సిద్దిపేట్‌కు, చీఫ్ ఇంజినీర్లు పి బిక్షపతి నల్గొండ, పి ఆనంద్ వికారాబాద్, కే భాస్కర్ గద్వాల్‌కు, రంగనాథ్ రాయ్ వనపర్తికి, ప్రభాకర్ నారాయణ్‌పేట్, చక్రపాణి హైదరాబాద్ జిల్లాకు, నరసింహా స్వామి మహబూబ్‌నగర్‌కు, పాండ్య రంగారెడ్డికి, బాల స్వామి మెదక్‌కు, కామేష్ మల్కాజిగిరికి, ఎస్ఈలు ప్రతిమా షోమ్ భువనగిరికి, బి రవి సూర్యాపేట్ జిల్లాలకు నోడెల్ అధికారులుగా నియమించినట్లు వివరించారు. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో, గ్రేటర్ హైదరాబాద్ నగరానికే పరిమితమైన టోల్ ఫ్రీ నెంబర్ 1912 ను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించడం జరిగిందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం గాని, ఏదైనా విద్యుత్ అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు సంప్రదించాలని సూచించారు. కాగా, గతంలో ఎన్నడూ లేనంతగా ఈ నెలలో రాష్ట్ర విద్యుత్ డిమాండ్ దాదాపు 14850 మెగావాట్లకు, దక్షిణ డిస్కం లో 9500 మెగావాట్లకు చేరిందని తెఇపారు. ఈ ఒరవడిని చూస్తుంటే యాసంగి సీజన్ పీక్ స్థాయికి చేరే నాటికి రికార్డు స్థాయిలో పెరిగే అవకాశం వుందని పేర్కొన్నారు. యాసంగి సీజన్ మరియు వేసవి డిమాండ్‌లు గతంతో పోల్చుకుంటే మరింతగా పెరిగే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నామని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ అధికారులు సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని సిఎండి ఫరూఖీ సూచించారు.

# జపాన్‌లోని ప్రిఫెక్చర్‌తో ద్వైపాక్షిక సంబంధాలకు సిద్ధం

### మంత్రి శ్రీధర్‌బాబు



సోమవారం సచివాలయంలో జపాన్‌లోని అయిచి ప్రిఫెక్చర్ ప్రతినిధులతో భేటీ అవుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** జపాన్‌లోని అయిచి రాష్ట్రం (ప్రిఫెక్చర్)తో ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలకు తెలంగాణ ఆహ్వానం పలుకుతోందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సోమవారం జపాన్‌లోని అయిచి ప్రిఫెక్చర్ ప్రతినిధులతో మంత్రి సచివాలయంలో భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాలు వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలని శ్రీధర్‌బాబు సూచించారు. అయిచీ రాష్ట్రం టయోటా కార్ల పరిశ్రమతో పాటు, ఏరోస్పేస్, ఆటోమొబైల్, రోబోటిక్స్, యంత్ర పరికరాల తయారీలో అగ్రగామిగా ఉంది. ఇటీవలే ఆ రాష్ట్రం స్టేషన్ ఏఐ పేరుతో జపాన్‌లోనే అతిపెద్ద అంకుర సంస్థల ఇన్‌క్యుబేషన్ కేంద్రాన్ని ప్రారంభించింది. తెలంగాణా రాష్ట్రంలోని టి హబ్ కూడా అంకుర సంస్థల ప్రోత్సాహంలో దేశంలో ప్రముఖంగా నిలుస్తోందని శ్రీధర్‌బాబు తెలిపారు. అయిచి అసెంబ్లీ సభ్యుడు, ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన హిరోహిటో కొండో 2026లో తమ రాష్ట్రంలో జరిగే 20వ ఏషియా క్రీడలకు మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించారు. అక్కడి గిబ్లి యానిమేషన్ పార్క్ ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆహ్వానిస్తోందని కొండో మంత్రి దృష్టికి తెచ్చారు. ద్వైపాక్షిక సంబంధాలతో ఇరు ప్రాంతాలు ప్రయోజనం పొందేలా సహకారం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. సమావేశంలో ఇండోబాక్స్ ఇండియా ఎండి దైసుకే టాంజీ, షిన్యా సుకాడా, నాచారంలోని సపల ఆర్గానిక్స్ సిఇఒ పైడి ఎల్లారెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డా. వి. నర్సింహాచార్యులు, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టిజిఐఐసి ఎండి డా. విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసిని రక్షించాలి.. విలీనంపై స్పష్టత ఇవ్వాలి

### టిజిఎస్ఆర్‌టిసి ఇడికి సమ్మె నోటీసు ఇచ్చిన ఉద్యోగ సంఘాల జెసి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్టీసీ పరిరక్షణతోపాటు ప్రభుత్వ హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ జేఏసీ సోమవారం టీజీఎస్ఆర్టీసీ ఈడీకి సమ్మె నోటీస్ ఇచ్చింది. ఆర్టీసీ పరిరక్షణ కోసం సమ్మె నోటీస్ ఇవ్వాల్సి వచ్చిందని జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండీ మౌలానా, కో కన్వీనర్ కత్తుల యాదయ్య, కో కన్వీనర్ సుద్దాల సురేష్, కోకన్వీనర్ బి యాదగిరి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న .. ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన ప్రధాన హామీలైన ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, ట్రేడ్ యూనియన్లపై ఆంక్షల ఎత్తివేత, 2021 నుంచి వేతన సవరణతోపాటు.. అతి ముఖ్యమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి.. ఇప్పుడేమో అంగట్లో సరుకుల్లాగ రోజుకొక డిపో చొప్పున ప్రవేటు ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో కార్పొరేట్ సంస్థలైన జేబీఎం, ఒలెక్ట్రాలకు ధారాదత్తం చేస్తుందని విమర్శించారు. ఎలక్ట్రిక్ బస్సులకి ఈ ప్రభుత్వం ఒక్క పైసా పెట్టుబడి పెట్టలేదని.. ఆర్టీసీ సంస్థ కొనలేదని అలాంటప్పుడు ఈ బస్సులను హంగులు ఆర్భాటలతో ప్రారంభించే హక్కు ప్రభుత్వానికి, ప్రభుత్వ మంత్రులకి ఎక్కడిదని జేఏసీ నాయకులు ప్రశ్నించారు. ఈ ప్రవేటు బస్సులను ప్రభుత్వ బస్సులుగా ప్రజలను, తెలంగాణ సమాజాన్ని నమ్మించాడానికి చేస్తున్న చర్యగా జేఏసీ భావిస్తోందని విమర్శించారు. ఈ బస్సుల వలన ఆర్టీసీ సంస్థలో వేలాది మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒక బస్సుకు 5 మంది చొప్పున బడుగు, బలహీన వర్గాల వారు.. ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయి పూర్తిగా ప్రవేటు వ్యక్తుల చేతిలోకి సంస్థ నెట్టి వేయబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత యూపిఏ ప్రభుత్వం జేఎన్ఎన్‌యూఆర్ఎం బస్సులను ఆర్టీసీకి కొనిచ్చిన మాదిరిగానే .. ఈ ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీకి కొనిచ్చారని విమర్శించిన నేతలు.. ప్రజా రవాణాను కాపాడుకోవల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో దశలవారిగా ఉద్యమ కార్యచరణలు చేపట్టి ప్రభుత్వానికి, ఆర్టీసీ యాజమాన్యానికి మెమోరాండంలను సమర్పించినప్పటికి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకపోవడంతో.. తప్పనిసరి పరిస్థితుల్లో సంస్థని రక్షించుకోవడానికి కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకై మెజారిటీ ఉద్యోగుల అభిప్రాయం మేరకు విధిలేని పరిస్థితిలో సమ్మెబాట పట్టాల్సి వచ్చిందన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లా నిర్లక్ష్యం

### తడిబట్టలతో హరీశ్‌రావు వస్తానంటే కురుమూర్తి గుడికి రావడానికి నేను సిద్ధం

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



సోమవారం సిఎల్‌పిలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** పాలమూరు జిల్లాను బిఆర్ఎస్ పాలకులు పూర్తిగా నిర్లక్ష్యంగా చేశారని, కెసిఆర్ కుటుంబమే జిల్లా అభివృద్ధికి అడ్డుపడిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. సిఎల్‌పిలో దేవరకద్ర ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ హరీశ్‌రావు పాలమూరు జిల్లాపైన పచ్చిఅబద్ధాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తి చేస్తానని కేసీఆర్ గతంలో చెప్పా రని గుర్తించారు. కాళేశ్వరంపైన ప్రత్యేకశ్రద్ధ చూపించి పూర్తి చేసిన కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డిని గాలికి వది లేశాడని విమర్శించారు. పాలమూరును పచ్చగా చేస్తే జిల్లాలోని 12 సీట్లలో బీఆర్ఎస్ ఎందుకు ఓడిపోయింది? అని నిలదీశారు. కాంగ్రెస్ హయాంలో మొదలు పెట్టిన కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టలను ఉద్దేశ పూర్వకంగానే పూర్తి చేయలేదని దుయ్య బట్టారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 28 వేల కోట్లు ఖర్చు పెట్టామని చెపుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 28 ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని అన్నారు. పాలమూరు రంగారెడ్డిని మా ప్రభుత్వం పూర్తి చేస్తుందని హామి ఇచ్చారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ఐదుసార్లు సమీక్ష చేశారని గుర్తుచేసుకున్నారు. 2017లో కొయిల్ సాగర్‌కు హరీశ్‌రావు వచ్చి 50 వేల ఎకరాలకు అదనంగా నీళ్లు ఇస్తామని చెప్పారని, ఇప్పటి వరకు ఒక్క ఎకరానికి కూడా అదనంగా నీళ్లు ఇవ్వలేదని అన్నారు. ఒక్క ఎకరానికి నీరు ఇచ్చా మని దమ్ముంటే హరీశ్‌రావు తడిబట్టలతో కురు మూర్తి టెంపుల్‌కు రావాలని సవాల్ చేశారు. రేపే తాను, తమ ఎమ్మెల్యేలు కురుమూర్తికి వచ్చి ప్రమాణం చేస్తామని అన్నారు. పాలమూరు జిల్లాకు తీరని అన్యాయం చేసింది హరీశ్‌రావే చేశారు. కేసీఆర్ కు పాలమూరు జిల్లా ప్రజలు రాజకీయ బిక్ష పెడితే మోసం చేశాడని దుయ్యబట్టారు. కేటీఆర్‌కు ఎర్రగడ్డ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించాలని ఆరోగ్య శాఖ మంత్రిని కోరుతున్నామని అన్నారు.

**నా వ్యాఖ్యలు పింక్ మీడియా వక్రీకరించింది : ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి**

సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికపై తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. 10 యేళ్ల బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇష్టానుసారంగా దోచిపెట్టారని దుయ్యబట్టారు. ముఖ్యకార్యకర్తలు, గ్రామ పెద్దలు కలిసి అర్హుల జాబితా తయారుచేయాలని తాను మాట్లాడానని, ఆ వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని, నా వ్యాఖ్యలను పింక్ మీడియా వక్రీకరించిందన్నారు.

## కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### తమిళనాడు రాష్ట్ర కోఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తమిళనాడు రాష్ట్ర కో ఇంఛార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంబంధాలు, ఫెడరల్ స్ఫూర్తి అనే విషయాలపై కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని, అయితే సబ్ కా శ్వాస్. సబ్ కా వికాస్ నినాదంతో ఆత్మనిర్భర్ భారత్ వైపు అడుగులు వేస్తూ వికసిత్ భారత్ టార్గెట్‌గా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గత పదిన్నర సంవత్సరాలుగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చర్యలు, రైతుల సంక్షేమం, యువత, మహిళల సంక్షేమం కోసం ప్రాధాన్యతనిస్తూ మోడీ ప్రభుత్వం పాలన అందిస్తున్నదని, గతంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ని అనేక రకాలుగా అవమానించి, రాజ్యాంగాన్ని అవమానపరిచిందన్నారు. అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించిందన్నారు. సంవిధాన్ బచావో యాత్ర పేరుతో రాజకీయ క్రీడకు తెరలేపి, సమాజంలో అనేక బేధాభిప్రాయాలు సృష్టించేలా ఓటుబ్యాంకు రాజకీయాలకు శ్రీకారం చుట్టిందన్నారు. పిఎంఎవై కింద దేశ వ్యాప్తంగా దాదాపు 4 కోట్లకు పైగా ఇండ్లను నిర్మించి ఇచ్చి గృహనిర్మాణానికి ప్రాధాన్యమిచ్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానిదే అన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీయే వ్యవహరిస్తున్నదని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ సంబంధాల నిర్వహణపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాల్సిన అవసరం లేదున్నారు. కర్నాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వంలో వాల్మీకి స్కామ్‌లో రూ.90 కోట్ల అవినీతి జరిగిందన్నారు.

## ఉపాధి హామీ కూలీల ఖాతాల్లోకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు

### ప్రభుత్వానికి మంత్రి సీతక్క ధన్యవాదాలు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ఉపాధి హామీ కూలీల ఖాతాల్లోకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల అయ్యారు. చరిత్రలో ప్రప్రథమంగా, దేశానికే ఆదర్శంగా ఏ ఆస్తి లేని కూలీలకు భరోసాగా తెలంగాణ సర్కార్ ఈ నిధులను విడుదల చేసింది. రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దన్నగా ప్రభుత్వం ఉందన్నారు. సోమవారం నేడు 18,180 కూలీలకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రి సీతక్క దన్యవాదాలు తెలిపారు. జ్యాతరమ్మ జాతర కూలీ జనం జాతార అంటూ ఉపాధి కూలీల సంబురాలు చేసుకుంటున్నారని మంత్రి సీతక్క అన్నారు.

## గృహనిర్మాణం కోసం ఎన్ని నిధులు వచ్చాయో మంత్రి సంజయ్ రామునిపై ఒట్టేసి చెప్పాలి

### పిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పేరుకోసం పాకు లాడటం లేదు, పేద ప్రజలందరికి నివాసాలు నిర్మించాలని ఆరాటం టిపిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బండి సంజయ్ రాములవారి మీద ఒట్టు వేస్తావా? రాజ్యాంగం మీద ఒట్టు వేస్తావా? చెప్పు గృహనిర్మాణం కోసం ఎన్ని నిధులు తెచ్చావో అని ఆయన ప్రశ్నించారు. బండి సంజయ్ దురుద్దేశంతో చేస్తున్న అనుచిత వాఖ్యలు, అబద్ధాలు ప్రజలను మోసం చేసేవి లాగా ఉన్నాయని ఆయన అన్నారు.కేంద్రం నుంచి నిధులు వస్తే, రాష్ట్రం పేర్లు పెట్టడం లేదని మాట్లాడుతున్నారు. కేంద్రం నుంచి తెలంగాణలో పిఎం అవాస్ యోజన (గ్రామీణ) కింద ఇండ్లకు ఎన్ని నిధులు తెచ్చావో భద్రాచలం రాముడి గుడికి తడి బట్టలతో వచ్చి చెప్పు అని సవాల్ విసిరారు. పదేళ్లలో తెలంగాణ పల్లెల్లో నిర్మించిన ఒక్క డబుల్ బెడ్ రూమ్ లోని ఒక ఇటుక కు కూడా కేంద్రం నిధులు ఇవ్వలేదని ఆయన అన్నారు. హనుమండ్ల గుడి లేని ఊరు లేదు. ఇందిరమ్మ ఇళ్లు లేని వాడ లేదు అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బీసీలకు 5 లక్షలు,ఎస్సీ,ఎస్టీ లకు 6 లక్షలు ఇస్తే అందులో మీ వాటా గ్రామాలలో 72వేలు పట్టణాలలో లక్షన్నర ఇస్తున్నారని తెలిపారు. అందులో కేంద్రం నిధులు ఇస్తే వచ్చేది 10 నుంచి 15శాతం మాత్రమే.కేంద్రం నుంచి ఆ నిధులు వస్తే మరింత మందికి ఇండ్లు ఇవ్వవచ్చనే ఆలోచన మా ప్రభుత్వానిది.పేదలందరికీ ఇండ్లు నిర్మించండి మీ పేరే పెట్టుకోండి. పేరు కోసం రాష్ట్ర ప్రభుత్వం పాకులాడటం లేదు. ప్రజా ప్రభుత్వానికి పేదలకు ఇండ్లు కట్టించడమే ధ్యేయంగా మేం నిర్మించామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రజలకు సంక్షేమాలు అందించడమే ధ్యేయంగా కేంద్ర మంత్రులను సీఎం కలుస్తున్నారని ఆయన వివరించారు. తెలంగాణ లో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. రాష్ట్ర విభజన తర్వాత 54లక్షల66వేల రేషన్ కార్డులకు మాత్రమే అని ఆయన వివరించారు. 35 లక్షల రేషన్ కార్డులకు రాష్ట్ర ఖజానా నుంచి ప్రతీ మనిషికి 6 కిలోల బియ్యం రాష్ట్రం ఇస్తుంటే ఐదు కిలోల బియ్యం కూడా ఎగ్గొట్టాలని చూశారని ఆయన ఆరోపించారు.

## రేపటి మంత్రుల ముఖాముఖీకి కోమటిరెడ్డి హాజరు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** గాంధీభవన్‌లో జరిగే మంత్రులతో ముఖాముఖి కార్యక్రమానికి ఈ నెల 29న ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరుకానున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ముఖాముఖి ఉంటుందని మంత్రి పిఆర్ఒ శ్రీపాద వెంకటరమణ తెలిపారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం మంత్రిని కలుసుకోవడానికి ఈ వేదికను ఉపయోగించుకోవాలని వివరించారు. ప్రజల నుంచి విన్నపాలు స్వీకరించి వాటి పరిష్కారానికి ఆయా మంత్రులకు, డిపార్టుమెంట్లకు పంపించనున్నారు.

## తెలంగాణ కోసం జీవితం త్యాగం చేసిన వ్యక్తి గద్దర్

### ప్రధాని మోడీనే ఆయన గొప్పతనాన్ని ప్రశంసించారు: ఇందిరాశోభన్

**హైదారాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ప్రజాయుద్ధనౌక గద్దర్‌ను అవమానకరంగా మాట్లాడిన కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇందిరా శోభన్ డిమాండ్ చేశారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రి సంజయ్ మాటలు గల్లీ లీడర్ కంటే హీనంగా ఉన్నాయని ఆమె తప్పుబట్టారు. గద్దర్ అంటే తెలంగాణ అని, తెలంగాణ వాదాన్ని, ఉద్యమాన్ని తన ఆట, పాటలతో ఉర్రూతలు ఊగించిన వ్యక్తి అన్నారు. తన జీవితమంతా పేద, బడుగు, బలహీన వర్గాల కోసం, తెలంగాణ కోసం త్యాగం చేశారన్నారు. ప్రధాని మోడీ కూడా తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ సంస్కృతి, కళలు గద్దర్ పాటలు, కవితల్లో ప్రతిబింబిస్తాయని గద్దర్ మరణించినప్పుడు పంపిన సంతాప లేఖలో పేర్కొన్నారని అన్నారు. ప్రధానే గద్దర్ సేవలు గురించి కొనియాడితే.. తెలంగాణలో పుట్టి, తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన వ్యక్తి తెలంగాణ కోసం తన జీవితాన్నే సర్వస్వం అర్పించిన గద్దర్ గురించి సంజయ్ మాట్లాడడం దుర్మార్గమని ఆమె అన్నారు.

## గద్దర్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలు తగదు

### తెలంగాణ ప్రజలను కించపరిచినట్లే..

### పిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ప్రజా వాగ్గేయకారుడు గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మాట్లడుతూ గద్దర్ పై బండి సంజయ్ వ్యాఖ్యలు తగదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, పద్మశ్రీ, పద్మ భూషణ్ లల్లో తెలంగాణ రాష్ట్ర పై వివక్ష నే అని ఆయన అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కి తెలంగాణ రాష్ట చారిత్ర పైన అవగాహన లేదని అన్నారు. గోరెటి వెంకన్న, గద్దర్, అందెశ్రీ, తెలంగాణ రాష్ట్ర చరిత్ర కు మూల స్తంభాలు అని ఆయన అన్నారు. కాషాయం కండువా కప్పుకున్న వాళ్లకే పద్మశ్రీ అవార్డులు ఇచ్చారని అన్నారు. కేంద్ర మంత్రి గా ఉండే అర్హత లేదు బండి సంజయ్‌కి లేదని ఆయన అన్నారు. పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులో రాష్ట ప్రభుత్వ సిఫారసులను అమలు చేయకపోవడం సిగ్గు చేటు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పై వివక్ష చూపిస్తున్నారు అనడానికి నిదర్శనమని చెప్పారు.

## ప్రజల దృష్టి మళ్లించేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతల వివాదాస్పద వ్యాఖ్యలు

### సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

**హైదరబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** ప్రజలు అభివృద్ధి సంక్షేమంపై ఎక్కడ కేంద్రంలోని బిజెపి పాలకులను నిలదీస్తారో అని బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించేందుకు విన్యాసాలు చేస్తున్నారని సీడ్ డెవలప్‌మెంట్‌న కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, గిరిజన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్ ఆరోపించారు. గాంధీభవన్‌లో సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ గద్దర్ విషయం లో నక్సలేట్ భావజాలం ఉన్న వ్యక్తి అన్న బండి సంజయ్ బీజేపీ పార్టీ లో లెఫ్టిస్ట్ అని చెప్పుకునే ఈటల ఎలా చేర్చుకున్నారని ప్రశ్నించారు. ఆయనకు రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవి ఎలా ఇవ్వబోతున్నారని దుయ్యబట్టారు.తెలంగాణ లో గద్దర్ పాత్ర ప్రత్యేకం అణగారిన వర్గాల వారిని చైతన్యపరిచిన వ్యక్తి బండి సంజయ్ తన మాటలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. కేంద్రమంత్రి పదవిని బండి సంజయ్ అర్హుడు కాదు అని బెల్లయ్యనాయక్ అన్నారు. కాంగ్రెస్ తెచ్చిన రాజ్యాంగం వల్లనే మోడీ కానీ, అమిత్‌షా, బండి సంజయ్ కి పదవులు వచ్చాయని, అలాంటి వాళ్లు అంబేద్కర్‌ను, వాజపేయ్ దుర్గ మాతగా అభివర్ణించిన ఇందిరాగాంధీపై సంకుచితంగా మాట్లాడుతున్నారని అన్నారు.

## మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్ (మహిళ) పోస్టుల సంఖ్యను పెంచాలి

### రెండో ఎఎన్ఎంల ధర్నాలో సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఫిమేల్) పరీక్ష నోటిఫికేషన్‌కు సంబంధించిన పోస్టుల సంఖ్యను పెంచాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోస్టులను పెంచడంతోపాటు పరీక్షకు అర్హతలేని వారికి రూ. 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్‌తోపాటు, 100 గ్రాస్ శాలరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండవ ఏఎన్ఎంలు సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కోఠిలోని కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయగా.. ధర్నాలో చాడ వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జక్కుల పద్మ, బోయిని శ్యామల, ఉపాధ్యక్షులు పి .జయమ్మ, శీలం నాగ శేషమ్మ, సుమతి, గోపక్క, రాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ .. రెండు దశాబ్దాలుగా వారితో పని చేయించుకున్న ప్రభుత్వాలు చివరకు రిటైర్మెంట్ సమయంలో ఖాళీ చేతులతో ఇంటికి పంపించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. నూతన ఆర్థిక విధానాలతో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వంటి పేర్లతో ఉద్యోగాలను సృష్టి అరకొర జీతాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఉద్యోగాన్ని వదులుకోలేక .. మరోవైపు చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించుకోలేక కాంట్రాక్ట్, ఔట్ సోరింగ్ ఉద్యోగులు ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## పదవీవిరమణ పొందిన వాళ్లకు చస్తామంటేనే బెనిఫిట్స్ ఇస్తారా?

### ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ ఆగ్రహం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 27, ప్రభాతవార్త:** పదవీవిరమణ పొందిన వాళ్లకు చస్తామంటేనే బెనిఫిట్స్ ఇస్తారా? వారికి చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకపోవడం దారుణమని, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. సోమవారం బాగ్‌లింగంపల్లిలో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రాజేంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. అంతకుముందు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎంవి. నరసింగరావు కార్యకలాపాల నివేదిక సమర్పించగా, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బి.నర్సయ్య ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టారు. ఇటీవల రిటైర్ అయిన వాళ్లకు పదవీవిరమణ సమయంలో రావలసిన డబ్బులు చెల్లించక పోవడం అత్యంత దారుణమయిన విషయమని, ఇబ్బందులు తీరక పెన్షనర్లు చావుకు సిద్ధపడుతున్నారని సమావేశం ఆవేదన వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులపై నగదురహిత, నాణ్యమైన వైద్యం అన్ని కార్పొరేట్ హాస్పిటళ్లలో అందించాలని, మార్చి 2024 నుండి రిటైర్ అయిన పెన్షనరీ ప్రయోజనాలను విడుదల చేయాలని సమావేశం డిమాండ్ చేసింది.




# ఒకే ఓవర్లో అత్యధిక రన్స్

## టీమిండియాలో పరుగుల హీరోలు.. ఈ జాబితాలో అగ్రస్థానంలో శ్రేయస్

**ఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా బౌలర్లలో భారత బ్యాట్స్‌మెన్స్ భయం కనిపిస్తోంది. వన్డే క్రికెట్‌లో టీమిండియా బ్యాట్స్‌మెన్స్ ఎప్పుడూ ఎన్నో రికార్డులు సృష్టిస్తూనే ఉంటారు. వన్డేల్లో పరుగుల కురిపించే ఎందరో బ్యాటర్లు ఉన్నారు. అయితే, వన్డే ఫార్మాట్‌లో ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్స్‌గా పలువురు రికార్డులకెక్కారు. ఈ జాబితాలో స్టార్ ప్లేయర్లు కూడా ఉన్నాయి. టీమిండియా బ్యాట్స్‌మెన్‌లో ఒకే ఓవరల్‌లో అత్యధిక పరుగులు చేసిన వారిలో శ్రేయస్ అయ్యర్, సచిన్ టెండూల్కర్, జహీర్ ఖాన్, వీరేంద్ర సెహ్వాగ్ ఉన్నారు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఒక ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్ ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నాడు. 2019లో విశాఖపట్నం వన్డేలో వెస్టిండీస్‌పై జరిగిన మ్యాచ్‌లో శ్రేయాస్ అయ్యర్ ఈ ఘనత సాధించాడు. రోస్టన్ చేజ్ వేసిన ఒక ఓవర్లో శ్రేయాస్ అయ్యర్ 31 పరుగులు చేశాడు. అందులో అతను 4 సిక్సర్లు, ఒక ఫోర్ కొట్టాడు. ఈ మ్యాచ్‌లో శ్రేయాస్ అయ్యర్ 32 బంతుల్లో 53 పరుగులు చేశాడు. అలాగే అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఒక ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసినవారిలో సచిన్ టెండూల్కర్ రెండో స్థానంలో ఉన్నాడు. సచిన్ 1999లో న్యూజిలాండ్‌తో హైదరాబాద్ వన్డేలో క్రిస్ డ్రమ్ వేసిన ఒకే ఓవర్‌లో ఫోర్లు, సిక్స్‌లు కొట్టి 28 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో సచిన్ 150 బంతుల్లో 186 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఇక వన్డే క్రికెట్‌లో ఒక ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన టీమిండియా ప్లేయర్లలో జహీర్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నాడు. 2000లో జోధ్‌పూర్ జరిగిన వన్డే మ్యాచ్‌లో జింబాబ్వేపై జహీర్ ఖాన్ ఈ ఘనత సాధించాడు. హెన్రీ ఒలంగా వేసిన ఒక ఓవర్‌లో జహీర్ ఖాన్ 4 సిక్సర్లు బాది మొత్తం 27 పరుగులు చేశాడు. జహీర్ ఖాన్ ప్రపంచంలోని గొప్ప బౌలర్లలో ఒకడిగా పేరుగాంచాడు. కాగా వీరేంద్ర సెహ్వాగ్ ప్రపంచంలోని గొప్ప బ్యాట్స్‌మెన్‌గా పేరుగాంచాడు. అతను ప్రపంచంలోని ప్రతి మైదానంలో పరుగులు సాధించాడు. అతను చాలా దూకుడుగా బ్యాటింగ్ చేసేవాడు. ఒక ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన వారిలో వీరేంద్ర సెహ్వాగ్ నాలుగో స్థానంలో ఉన్నాడు. అతను శ్రీలంకపై ఒక ఓవర్‌లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 26 పరుగులు చేశాడు. అతను 2005 సంవత్సరంలో కొలంబో మైదానంలో ఈ చరిష్మా చేశాడు.




# ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ స్టార్ సినర్

**ఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ 2025 టైటిల్‌ను యానిక్ సినర్ సాధించాడు. దీంతో వరుసగా రెండోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకోవడంలో సఫలమయ్యాడు. ఈ టోర్నమెంట్‌లో ప్రపంచ ర్యాంక్ యానిక్ సినర్, జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్ మధ్య పురుషుల



ఫైనల్ మ్యాచ్ జరిగింది. యానిక్ సినర్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించి టైటిల్‌ను కూడా కాపాడుకున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో గత రెండు వారాలుగా ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే, ఇది అతని ఆటపై ఎలాంటి ప్రభావం చూపలేదు. ఈ మ్యాచ్‌లో యానిక్ సినర్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌కు ఘోర పరాజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్‌లో యానిక్ సిన్నర్ 63, 76 (4), 63తో వరుస సెట్లలో విజయం సాధించాడు. ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఈ మ్యాచ్ 2 గంటల 42 నిమిషాల పాటు సాగింది. గత 13 నెలల్లో యానిక్ సిన్నర్ తన మూడవ గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. దీనికి ముందు, అతను యూఎస్ ఓపెన్ 2024, చివరి ఆస్ట్రేలియన్ ఓపెన్ 2024లో కూడా గెలిచాడు. మరోవైపు ప్రపంచ నంబర్2 అలెగ్జాండర్ జ్వెరెవ్ మరోసారి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను అందుకోలేకపోయాడు. అలెగ్జాండర్ జ్వెరెవ్ 2015 నుంచి గ్రాండ్ స్లామ్ ఆడుతున్నాడు. ఈ కాలంలో అతను 3 సార్లు ఫైనల్స్‌కు చేరుకోవడంలో విజయం సాధించాడు. అయితే, ప్రతిసారీ ఓటమిని చవిచూడాల్సి వస్తోంది. ఈసారి ఫైనల్ చేరేందుకు జ్వెరెవ్ పెద్దగా ఇబ్బంది పడాల్సిన పనిలేదు. సెమీఫైనల్స్‌లో, అతను నోవాక్ జొకోవిచ్ సవాలును ఎదుర్కొన్నాడు.




# ఐసిసి వన్డేలో.. స్మృతి, బుమ్రాకు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు

**ఢిల్లీ:** భారత మహిళా బ్యాటర్ స్మృతి మందానాకు ఐసీసీ వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్-2024అవార్డు దక్కింది. అలాగే ఐసీసీ మెన్స్ టెస్టు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్-2024గా జస్ప్రీత్ బుమ్రా ఎంపికయ్యాడు. అంతర్జాతీయ క్రికెట్ మండలి సోమవారం వీటి వివరాలను ప్రకటన చేసింది. మహిళ వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో స్మృతి కొత్త స్టాండర్డ్‌ను నెలకొల్పింది. ఓ క్యాలెండర్ సంవత్సరంలో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా నిలిచింది. గత ఏడాది వన్డే క్రికెట్‌లో స్మృతి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. 2024లో ఆమె రన్‌మెషీన్‌లా స్కోర్ చేసింది. కేవలం 13 వన్డేల్లో 747 రన్స్ చేసిందామె. దీంతో మహిళల వన్డేల్లో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ మందానా.. లీడింగ్ రన్ స్కోరర్‌గా నిలిచింది. లౌరా వోల్వార్డ్ 697, టమ్మీ బీమోంట్ 554, హేలే మాథ్యూస్ 469 రన్స్‌తో ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు. మందానా 57.86 సగటుతో బ్యాటింగ్ చేసింది. ఆమె స్ట్రయిక్ రేట్ 95.15గా ఉంది. దూకుడు ఆటతీరుతో ఇండియన్ టాప్ ఆర్డర్ బ్యాటర్లలో ఆమె ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నది. గత ఏడాది స్మృతి నాలుగు వన్డే సెంచరీలు నమోదు చేసింది. మహిళల క్రికెట్‌లో ఇదో కొత్త రికార్డు. 2004లో వన్డేల్లో వందకుపైగా బౌండరీలను బాదింది. వీటిల్లో 95 ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉన్నాయి. భారత జట్టు విజయాల్లో బ్యాటర్ స్మృతి కీలక పాత్ర పోషించింది. జూన్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో ఇండియా 3 0 తేడాతో గెలవడంలో స్మృతి కీలకంగా నిలిచింది. అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో తుది వన్డేల్లో సెంచరీతో చెలరేగింది. డిసెంబర్‌లో ఆస్ట్రేలియాతో పెర్త్‌లో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసి తన సత్తా చాటిందామె. ఇక పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను ఐసీసీ మెన్స్ టెస్టు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు వరించింది. స్వదేశీతో పాటు విదేశీ పిచ్‌లపై 20204లో బుమ్రా సత్తా చాటాడు. తన స్పీడ్ బౌలింగ్‌తో భారత్‌కు కీలక విజయాలను అందించాడు. 2024లో అతను 13 టెస్టు మ్యాచ్‌లు ఆడి 71 వికెట్లను తీసుకున్నాడు. వెన్ను గాయం నుంచి కోలుకుని మళ్లీ టెస్టులు ఆడిన బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 31 ఏళ్ల బుమ్రా గత ఏడాది 14.92 సగటుతో వికెట్లు తీసుకున్నాడు. ఐసీసీ తన ప్రెస్ రిలీజ్‌లో బుమ్రా బౌలింగ్ రికార్డులను విశేషంగా మెచ్చుకున్నది. ఇంగ్లండ్, బంగ్లాదేశ్‌తో జరిగిన స్వదేశీ సిరీస్‌లో భారత జట్టు విజయంలో బుమ్రా కీలక పాత్ర పోషించాడు. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌ల్లోనూ అతను అత్యధికంగా వికెట్లను తీశాడు.

# పాక్ గడ్డపై విండీస్ తొలి విక్టరీ

**ఢిల్లీ:** ముల్తాన్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్ట్‌లో వెస్టిండీస్ 120 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తద్వారా రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 1-1తో సమం చేసుకుంది. ఈ విజయం విండీస్ క్రికెట్ చరిత్రలో చారిత్రక విజయం. 21వ శతాబ్దం లో పాక్ గడ్డపైఆ జట్టుకు ఇది తొలి టెస్ట్ విజయం. విండీస్ చివరిసారి 1990లో పాకిస్తాన్ గడ్డపై టెస్ట్ విజయం సాధించింది. మళ్లీ 35 ఏళ్ల తర్వాత విండీసస్ వారి సొంత గడ్డపై పాక్‌ను మట్టి కరిపించింది. వెస్టిండీస్ 255 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్తాన్ 133 పరుగులకే ఆలౌటై ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. స్పిన్నర్లు గోమెల్ వారికన్ (5/27), కెవిన్ సింక్లెయిర్ (3/61), గుడకేశ్ మోటీ (2/35) పాకిస్తాన్ పతనాన్ని శాసించారు. పాక్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్ చేసిన 31 పరుగులే అత్యధికం కాగా, మొహమ్మద్ రిజ్వాన్ (25), కమ్రాన్ గులామ్ (19), సౌద్ షకీల్ (13), సల్మాన్ అఘా (15) రెండంకెల స్కోర్లు చేశారు. మూడో రోజు ఆట ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే మ్యాచ్ ముగిసింది. రెండోరోజు ఆట ముగిసే సమయానికి పాక్ స్కోర్ 4 వికెట్ల నష్టానికి 76 పరుగులుగా ఉండింది. మూడోరోజు ఆట తొలి సెషన్లోనే పాక్ మిగిలిన 6 వికెట్లు కోల్పోయింది. విండీస్ స్పిన్నర్లు



పాక్ బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేశారు. అంతకుముందు విండీస్ రెండో ఇన్నింగ్స్లో 244 పరుగులకు ఆలౌటైంది. బ్రాత్‌వైట్ (52) అర్ధ సెంచరీతో రాణించాడు. అమీర్ జాంగూ (30) ఓ మోస్తరు స్కోర్ చేయగా, చివరి వరుస బ్యాటర్లు టెవిన్ ఇమ్లాచ్ (35), కెవిన్ సింక్లెయిర్ (28), గుడకేశ్ మోటీ (18), గోమెల్ వారికన్ (18) రెండంకెల స్కోర్లు చేశారు. పాక్ బౌలర్లలో సాజిద్ ఖాన్, నౌమన్ అలీ తలో 4 వికెట్లు, కషిఫ్ అలీ, అబ్రార్ అహ్మద్ చెరో వికెట్ దక్కించుకున్నారు. తొలి రోజు ఆటలోనే ఇరు జట్లు తమ తమ తొలి ఇన్నింగ్‌ను ముగించాయి. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 163 పరుగులకే ఆలౌట్ కాగా, పాకిస్తాన్ 154 పరుగులకే కుప్పకూలింది.



# ఒడిశా వారియర్స్ ఛాంపియన్

## రన్నరప్‌గా సూర్మా హాకీ క్లబ్

**ఢిల్లీ:** మహిళా క్రీడాకారిణుల కోసం తొలిసారి నిర్వహించిన మహిళల హాకీ ఇండియా లీగ్ (డబ్ల్యూ హెచ్‌ఐఎల్) టోర్నమెంట్లో ఒడిశా వారియర్స్ జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. రాంచీలో జరిగిన ఫైనల్లో నేహా గోయల్ సారథ్యంలోని ఒడిశా వారియర్స్ 21 గోల్స్ తేడాతో జేఎస్‌డబ్ల్యూ సూర్మా హాకీ క్లబ్ జట్టును ఓడించింది. రుతుజా దాదా సోపిసాల్ (20వ, 56వ నిమిషాల్లో) రెండుగోల్స్‌చేసి ఒడిశా వారియర్స్ విజయంలో కీలకపాత్ర పోషించింది. సలీమా టెటె కెప్టెన్సీలో ఆడిన సూర్మా క్లబ్ జట్టుకు పెన్నీ స్క్విబ్ ఏకైక గోల్ అందించింది. విజేతగా నిలిచిన ఒడిశా వారియర్స్ జట్టుకు రూ.1 కోటి 50 లక్షల ప్రైజ్ మనీ లభించింది. రన్నరప్ సూర్మా క్లబ్ జట్టు కు రూ.1 కోటి ప్రైజ్‌మనీదక్కింది. మూడోస్థానంలో నిలిచిన ప్రాచి రార్‌బెంగాల్ టైగర్స్ జట్టు రూ.50 లక్షల ప్రైజ్ మనీ లభించింది. కాగా బెస్ట్ గోల్‌కీపర్ ఆఫ్ ద టోర్నీఅవార్డు సవితాపూనియా (సూర్మా హాకీక్లబ్), అప్‌కమింగ్ ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ పురస్కారం సోనమ్ (సూర్మా హాకీక్లబ్), ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డు జ్యోతి (సూర్మా హాకీ క్లబ్) గెల్చుకున్నారు. 5 గోల్స్‌చొప్పున సాధించినయిబ్బీ జాన్సెన్(ఒడిశావారియర్స్), చార్లోటి ఎంగ్లెబెర్ట్ (సూర్మా హాకీక్లబ్) టోర్నీ టాప్ స్కోరర్స్‌గా నిలిచారు.

# ఐపిఒకు డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్

**ముంబై, జనవరి 27:** ఐకేర్ సర్వీస్ ప్రొవైడర్ కంపెనీ డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)ను ప్రకటించింది. టెమాసెక్ హోల్డింగ్స్ అండ్ టిపిజి సపోర్ట్‌తో ఈ కంపెనీ ఐపిఒ 29 జనవరి 2025న ఓపెన్ కానుంది అలాగే 31 జనవరి 2025న ముగుస్తుంది. ఇందుకోసం ఒక్కో షేరు ధర రూ.382 నుంచి రూ.402గా నిర్ణయించారు. యాంకర్ బుక్ భాగాన్ని జనవరి 28న ప్లాన్ చేసినట్లు తెలిపాయి. ఈ ఐపిఒ మొత్తం సైజ్ దాదాపు రూ.3,027 కోట్లు, ఇందులో రూ.300 కోట్ల కొత్త ఇష్యూ ఇంకా రూ.2,727.26 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ ఉన్నాయి. ఒఎఫ్‌ఎస్ కింద ప్రమోటర్లు ఇంకా వాటాదారులు ఆర్వాన్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, క్లేమోర్ ఇన్వెస్ట్‌మెంట్స్ (మారిషస్) ప్రైవేట్ లిమిటెడ్ అండ్ హైపెరియన్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ షేర్లను విక్రయిస్తాయి. కొత్త ఇష్యూ ద్వారా సమీకరించిన రూ.195 కోట్లను లోన్ తిరిగి చెల్లించేందుకు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం అండ్ ఇతర కంపెనీలను కొనుగోలు చేసేందుకు ఉపయోగించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్ 2023




-24 ఆర్థిక సంవత్సరంలో నిర్వహణ ఆదాయాన్ని రూ.1,332.15 కోట్లు ఇంకా నెట్ ప్రాఫిట్ రూ. 95.05 కోట్లుగా నివేదించింది. ఐకేర్ రంగంలో కంపెనీ బలమైన ఉనికిని కొనసాగిస్తున్నట్లు ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఐపిఒ కింద వేలం వేయడానికి కంపెనీ అర్హతగల ఉద్యోగులకు కూడా అవకాశం ఇచ్చింది. యాంకర్ (పెద్ద) పెట్టుబడిదారుల వేలం ప్రక్రియ జనవరి 28న ప్రారంభమవుతుంది, అంటే ప్రధాన ఇష్యూకి ఒక రోజు ముందు. కోటక్ మహీంద్రా కేపిటల్, జెఫరీస్, మోర్గాన్ స్టాన్లీ అండ్ మోతీలాల్ ఓస్వాల్ డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్ ఇష్యూకి మర్చంట్ బ్యాంకర్లుగా ఉన్నారు.

# తగ్గిన పొదుపు..స్టాక్ మార్కెట్ కుదుపు: ఈక్విటీ సంక్షోభం

**ముంబై, జనవరి 27:** సునామీలా ముంచే స్తోంది ఆర్థిక సంక్షోభం. ట్రంప్ అడుగుపెట్టిన వేళావిశేషం.. భల్లూకపు కౌగిట్లో నలిగిపోతోంది మన మార్కెట్. రియల్‌ఎస్టేట్ ఈగలు తోలుకుంటోంది. బడ్జెట్ తర్వాత చూద్దామన్నట్లు కస్టమర్లు కూడా వెయిటింగ్. ఇక బంగారం రేటు భగ్గుమంటుంటే.. పెట్టుబడులు పెట్టేవారు లేక బులియన్ మార్కెట్ కూడా కళతప్పుతోంది. ఇక డాలర్‌తో పోలిస్తే రికార్డు స్థాయిలో క్షీణిస్తోంది మన రూపాయి. ఇన్ని ప్రతికూలతలుంటే అప్పుచేసయినా పప్పు కూడు తినాలనే మన సమాజంలో ఇక సేవింగ్స్‌కి ఛాన్స్ ఎక్కడుంది? ఇన్వెస్టర్లను ఎడాపెడా వాయించేస్తోంది స్టాక్‌మార్కెట్. ఆ మధ్య వరుస సెషన్లలో రోజూ లక్షల కోట్ల నష్టాలు. 52వారాల్లో దాదాపు 86వేల గరిష్టస్థాయిని అందుకున్న సెన్సెక్స్ కొత్త సంవత్సరంలో 76వేల దరిదాపుల్లోకి వచ్చేసింది. అంటే ఆర్నెల్లలోనే 10వేల పాయింట్లు ధమాల్. ట్రంప్ గద్దెనెక్కిన మర్నాడు ఏడునెలల కనిష్ఠానికి పడిపోయింది సెన్సెక్స్. ఏడున్నర లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద మటాష్. అమెరికా సుంకాల భయానికి తోడు నెగెటివ్ ట్రెండ్‌తో స్టాక్‌మార్కెట్‌లో ఎటుచూసినా హాహాకారాలు. మాయాజూదంలా మారిపోయింది మన స్టాక్‌మార్కెట్. చీమ చిటుక్కుమన్నా మార్కెట్‌లో భూకంప మొచ్చినట్లు ఊగిపోతోంది. ఆ మధ్య కొత్త వైరస్ వార్తలొచ్చాయో లేదో కొన్నిరోజులు



పడుతూనే ఉంది. కేవలం ఇండియా లోనేనా, మిగతా దేశాల్లో కూడా అలాగే ఉందా అంటే అమెరికా తప్ప అందరి పరిస్థితీ తుమ్మితే ఊడే ముక్కులాగే ఉంది. కొన్ని దేశాలను మాంద్యం భయం వెంటాడుతోంది. మిడిల్ ఈస్ట్‌లో జియోపాలిటిక్స్ ప్రమాదకరంగా మారాయి. ఈ భయాలన్నీ ప్రస్తుతం ఆసియా మార్కెట్లను దెబ్బతీస్తు న్నాయి. ఈ మధ్య జపాన్ నిక్కీ 225 ఇండెక్స్ ఏకంగా 13 శాతం క్రాష్ అయి ఏడ్నెల్ల కనిష్ఠానికి పడిపోయింది. తైవాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, హాంకాంగ్, షాంఘై అన్ని స్టాక్ మార్కెట్లకు ఇలాంటి అనుభవాలున్నాయి. మన మార్కెట్ రికవరీ అవుతుందా? మళ్లీ లాభాల బాట పడుతుందా అంటే కొందరు ఎస్ అంటున్నా, ఇన్వెస్టర్లకు ధైర్యం సరిపోవడం లేదు. జనవరిలో భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడిదారులు 44వేల396 కోట్లను ఉపసంహరించుకు న్నారు. త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌లో కుదుపులకు కారణమయ్యాయి. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు భారత ఈక్విటీల నుంచి పెట్టుబడులు వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. ఇప్పటికే 58 వేల కోట్ల దాకా ఉపసంహరిం చుకున్నారు. డాలర్ విలువ బలపడటం, బాండ్ ఈల్డ్స్ పెరుగు తుండటంతో అమెరికా మార్కెట్ వైపు చూస్తు న్నారు విదేశీ ఇన్వెస్టర్లు. పసిడి మార్కెట్ అన్నా పచ్చగా ఉందా అంటే.. గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్స్ తగ్గిపోతున్నాయి. పెరుగుట పెరుగుట కొరకే అన్నట్లు దూసుకుపోతోంది బంగారం రేటు. చూస్తుంటే తులం బంగారం రేటు లక్ష య్యేలా ఉంది. ఇప్పట్లో పసిడి సామాన్యులకు అందు బాటు వచ్చే పరిస్థితులు కనిపించటం లేదు. ట్రంప్ గెలవ గానే తగ్గుముఖం పట్టిన బంగారం, ఆయన ప్రమాణ స్వీకారం తర్వాత కూడా భారీ ర్యాలీ కొనసాగిస్తోంది. ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలతో డాలర్ బలపడటంతో, బంగారం ధరలు తగ్గొచ్చనే అంచనాలు కూడా ఉన్నాయి. పెట్టుబడికన్నా అలంకరణకే పసిడిని వినియోగిస్తాం మనం. దీంతో రేటు తగ్గినప్పుడు చూసుకుందామనో, ఉన్న బడ్జెట్‌తో వచ్చినంతే కొందామనే ధోరణి కూడా గోల్డ్‌మార్కెట్‌ని ప్రభావితం చేస్తోంది. పోనీ రియల్ ఎస్టేట్ అయినా రొమ్మువిరుచుకుని నిలబడిందా అంటే అదీ సోసోనే.

# వాణిజ్యం

## ఇ-ఆధార్, ఎం-ఆధార్ ఉపయోగాలు!


**ముంబై, జనవరి 27:** భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ భారతదేశంలోని ప్రతి పౌరునికి ఆధార్ కార్డులను జారీ చేస్తోంది. భారతదేశంలోని ప్రతి పౌరునికి ఆధార్ అత్యంత ముఖ్యమైన గుర్తింపు కార్డుగా పరిగణించబడుతుంది. ఆధార్ లేకుండా చాలా పనులు చేయలేని పరిస్థితి. అటువంటి ముఖ్యమైన పత్రాలలో ఆధార్ ఒకటి కాబట్టి, దాని గురించి కొన్ని ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకోవడం అవసరం. ఆ విధంగా ఇ ఆధార్, ఎం ఆధార్ అంటే ఏమిటో, వాటిని దేనికి ఉపయోగిస్తున్నారో వివరంగా చూద్దాం. ఇ-ఆధార్ అనేది మనం ఉపయోగించే ఆధార్ కార్డు ఎలక్ట్రానిక్ కాపీ తప్ప మరొకటి కాదు. మనం ఆధార్ కార్డులను మన చేతుల్లో పట్టుకున్నప్పుడు, అదే ఆధార్‌ను ఎలక్ట్రానిక్ కాపీగా ఉపయోగించడం ఈ ఇ-ఆధార్ కార్డ్. ఈ ఇ-ఆధార్ కార్డులను




యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ నుండి సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అందుకే మీరు యుఐడిఎఐ వెబ్‌సైట్ నుండి ఆధార్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే మీకు పిడిఎఫ్ ఫార్మాట్‌లో ఆధార్ కార్డ్ లభిస్తుంది. మీరు అన్‌లాక్ చేయడానికి ప్రయత్నించిన ప్రతిసారీ పాస్‌వర్డ్‌ను నమోదు చేయడం ద్వారా మాత్రమే ఇది అన్‌లాక్ చేయబడుతుంది. ఈ విధంగా, మీరు మీ ఆధార్‌కార్డును మరొకరు ఉపయోగించకుండా నిరోధించవచ్చు. ఈ ఇ-ఆధార్‌లో ఆధార్ కార్డ్‌లో ఉన్నట్లుగా మొత్తం సమాచారం ఉండదు. ముఖ్యంగా ఆధార్‌లోని 12 అంకెలలో 4అంకెలు మాత్రమే కనిపిస్తాయి. ఆధార్‌ను స్కాన్ చేయడం ద్వారానే ఇతర వివరాలు వెల్లడవుతాయి. ఎం ఆధార్ అనేది స్మార్ట్‌ఫోన్‌లలో అందుబాటులో ఉన్న యాప్. ఈ యాప్ వినియోగదారులకు ఆధార్ కార్డుకు సంబంధించిన అనేక ముఖ్యమైన సేవలను అందిస్తుంది. వినియోగదారులు దీన్ని ఎప్పుడైనా ఉపయోగించవచ్చు. ఈ ఆధార్ యాప్‌ని ఉపయోగించి వినియోగదారులు తమ బయోమెట్రిక్ వివరాలను లాగ్ చేయవచ్చు.

# బడ్జెట్‌పైనే డ్రైఫ్రూట్ వ్యాపారుల నజర్!

**న్యూఢిల్లీ, జనవరి 27:** భారతదేశంలో కరోనా తర్వాత ప్రజల్లో ఆరోగ్య అభిలాష పెరగడంతో డ్రైఫ్రూట్స్ వినియోగం బాగా పెరిగింది. అయితే డ్రైఫ్రూట్స్ ఎక్కువ భాగం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటూ ఉంటారు. అయితే ఇటీవల దేశంలోని డ్రై ఫ్రూట్స్ వ్యాపా రుల సంస్థ అయిన నట్స్ అండ్ డ్రై ఫ్రూట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఎఫ్‌సీ) ఇటీవల వాల్‌నట్‌లపై కిలో ప్రాతిపదికన దిగుమతి సుంకాన్ని హేతుబద్ధం చేయాలని, జీఎస్టీను 5 శాతానికి తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరింది. దాని ప్రీబడ్జెట్ ప్రతిపాదనలలో సెక్టార్ కోసం ప్రొడక్షన్‌లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరింది. భారత దేశానికి సంబంధించిన డ్రై ఫ్రూట్ మార్కెట్ 18 శాతం వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్) వద్ద పెరుగుతోంది. 2029నాటికి యూఎస్‌డీ 12 బిలియన్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. దేశంలో




మొత్తం వాల్‌నట్ ఉత్పత్తిలో 90 శాతానికి పైగా కశ్మీర్‌లోనే జరుగుతోంది. ఈ దృష్ట్యా ప్రస్తుతం 100 శాతం దిగుమతి సుంకం ఉన్నప్పటికీ స్థానిక రైతులను రక్షించాల్సిన అవసరం ఉందని ఎన్‌డీఎఫ్సీ అధ్యక్షుడు గుంజన్ వి జైన్ తెలిపారు. ఫిబ్రవరి 1114 వరకు ముంబైలో జరగనున్న మేవా ఇండియా ట్రేడ్ షోకు సంబంధించిన రెండో ఎడిషన్‌ను ప్రకటించిన జైన్ ఆధారిత పన్నుకు బదులుగా వాల్‌నట్‌లపై కిలోకిలో దిగుమతి సుంకాన్ని కోరాలని నిర్ణయించా మని వివరించారు. వాల్‌నట్‌పై దిగుమతి సుంకాన్ని కిలోకు రూ.150గా నిర్ణయించాలని కౌన్సిల్ సూచించింది. బాదం పప్పుపై కిలోకు రూ.35 రేటుతో చేయాలని కోరింది. ప్రస్తుతం, భారతదేశం దేశీయ డిమాండ్‌ను తీర్చడానికి చిలీ, యూఎస్ఏ నుంచి వాల్‌నట్ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉంది. వాల్‌నట్‌లు, ఇతర డ్రై ఫ్రూట్స్‌లో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ఉత్పత్తి ప్రాంతాలను విస్తరించేందుకు సబ్సిడీలను పెంచాలని కూడా కౌన్సిల్ అభ్యర్థించింది. ఎన్‌డీఎఫ్‌సీ నట్స్‌పై 18 శాతం నుంచి 5 శాతానికి వస్తు సేవల పన్ను (జీఎస్టీ) తగ్గించాలని డిమాండ్ చేసింది. ముఖ్యంగా ప్రజల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీ తగ్గింపును ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ కౌన్సిల్ చిన్న, మధ్య తరహా ఆపరేటర్లను లక్ష్యంగా చేసుకుని ఉత్పత్తి అనుసంధాన పథకాన్ని అమలు చేయాలని ప్రతిపాదిస్తుంది.

# వజ్రాల మార్కెట్‌కు ఊతం..

**న్యూఢిల్లీ, జనవరి 27:** భారత దేశంలో వజ్రాల మార్కెట్‌లో తగ్గుతున్న ఎగుమతులు, ఉద్యోగ నష్టాలను ఎదుర్కొంటున్న ఈ రంగాన్ని పునరుజ్జీవింపజేసేందుకు ఏప్రిల్‌లో ఈ పథకం అమల్లోకి రానుంది. ఈ పథకం ఎగుమతిదారులకు పలు ప్రోత్సాహకాలను అందిస్తుంది. డీఐఏ స్కీమ్ 1/4 క్యారెట్ (25 సెంట్లు) కంటే తక్కువ ఉండే సహజ కట్, పాలిష్ చేసిన వజ్రాలను సుంకం రహితంగా దిగుమతి చేసుకోవచ్చు. ఎగుమతిదారులు కనీసం 10 శాతం యాడ్ ఆన్ అవసరాన్ని తీర్చగలరని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలుపుతుంది. వార్షిక ఎగుమతి ఆదాయం 15 మిలియన్ల డాలర్లకు మించి ఉన్న టూ స్టార్ ఎగుమతి సంస్థలు, అంతకంటే ఎక్కువ ఉన్న సంస్థలు మాత్రమే ఈ ప్రయోజనాలను పొందవచ్చు. స్థానిక ప్రాసెసింగ్ తప్పనిసరి అయిన బోట్స్‌వానా, నమీబియా, అంగోలా వంటి వజ్రాలు అధికంగా ఉన్న దేశాల్లో కనిపించే గ్లోబల్ బెనిఫిసియేషన్ పద్ధతుల్లో భారత్‌ను నిలిచేలా చేస్తుందని చెబుతున్నారు. వజ్రాల వ్యాపారంలో అగ్రగామిగా ఉన్న భారతదేశం ప్రపంచంలోని 90% వజ్రాలను ప్రాసెస్ చేస్తుంది. అయినప్పటికీ ఈ మైనింగ్ దేశాల నుండి పెరుగుతున్న పోటీ, పెరుగుతున్న వ్యయాలు, ప్రపంచ ఆర్థిక అనిశ్చితితో పాటు, ఈ రంగాన్ని ఇబ్బంది పెట్టడం ప్రారంభించింది. డీఐఏ స్కీమ్ ఈ సవాళ్లను భారతీయ డైమంటెయిర్‌లకు ఒక లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్‌ను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కంపెనీలు విదేశాలకు తమ కార్యకలాపాలను మార్చకుండా ఉండేలా ఈ స్కీమ్ ఉపయోగపడుతుందని వివస్తున్నారు. ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించడం, కటింగ్, పాలిషింగ్ టెక్నిక్‌లలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశపు వజ్రాల పరిశ్రమను మారుస్తుందని చెబుతున్నారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ ఎగుమతిదారులకు మద్దతు ఇవ్వడమేకాకుండా ప్రపంచ అగ్రగామిగా భారతదేశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.



ముఖ్యంగా ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రోత్సాహంతోపాటు ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తుందని వివరిస్తున్నారు. భారత దేశం ఎక్కువగా యూఎస్, హాంకాంగ్, యూఏఈతో సహా అనేక దేశాలకు వజ్రాలు, వజ్రాభరణాలను ఎగుమతి చేస్తుంది. భారత దేశ వజ్రాలు, వజ్రాభరణాల ఎగుమతులు 2024 ఆర్థిక సంవత్సరంలో మూడేళ్లకనిష్టస్థాయికి తగ్గాయి. అమెరికా, చైనా వంటి కీలక మార్కెట్ల నుంచి డిమాండ్ తగ్గడమే ఇందుకుకారణమని నిపుణులు చెబుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps